మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
24-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 173
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, సోమవారం, తిథి : షష్ఠి తె.01.43 వరకు, నక్షత్రం: హస్త, సా :10.12 వరకు, వర్జ్యం: ఉ.06.49-08.32 వరకు, దుర్ముహూర్తం: సా.12.48-01.39 వరకు, రాహుకాలం: ఉ.07.33-09.09 వరకు

విరిగిపడిన కొండచరియలు

27 మంది మృతి..

ఆ 52 మంది ఏమయ్యారో?

కొండచరియలు విరిగిపడిన ఘటనలో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

ఘటనా స్థలంలో మృతదేహాలు, జంతువులు కుళ్లిపోవడంతో అంతటా దుర్వాసన వ్యాపిస్తోంది

నిన్న చేపట్టిన ఆపరేషన్‌లో మృతదేహాలు బయటపడలేదు

మంత్రి ఉదయ్ సమంత్ వెల్లడి

2

వీఆర్ఏ వ్యవస్థ రద్దు..

కొత్త పేర్లతో.. కొత్త ఉద్యోగాలు

ఆ నాలుగు శాఖల్లో వీఆర్ఏల సర్దుబాటు..!

61 ఏండ్లు దాటితే వారసులకు ఉద్యోగం..!!

నేడు ఉత్తర్వులు విడుదల చేయాలని సీఎస్‌కు సీఎం కేసీఆర్ ఆదేశం

హైదరాబాద్, జూలై 23 (మనం న్యూస్):

వీఆర్ఏ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో పని చేస్తున్న వీఆర్ఏలను రెవెన్యూ శాఖలో సూపర్ న్యూమరరీ పోస్టుల్లో క్రమబద్ధీకరించనున్నట్టు సీఎం తెలిపారు. మంత్రుల సబ్ కమిటీ సిఫారసుల మేరకు.., నిబంధనలకు అనుగుణంగా వీఆర్ఏల అర్హతలను బట్టి.. మున్సిపాలిటీ, మిషన్ భగీరథ, ఇరిగేషన్ వంటి శాఖల్లో సర్దుబాటు చేస్తూ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడించారు. దీనికి సంబంధించి జులై 24వ తేదీ ఉత్తర్వులను విడుదల చేయాలని సీఎస్ శాంతి కుమారిని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. 61 ఏండ్లు దాటిన వీఆర్ఏల ఉద్యోగాన్ని వారి వారసులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో వీఆర్ఏల ..మిగతా 2లో

పొత్తుల కోసం వెంపర్లాడం

బీఆర్ఎస్‌తో చర్చలు జరగలేదు

తెలంగాణలో 5 సీట్లపై ప్రత్యేక దృష్టి

మునుగోడులో సీపీఐ వల్లే బీఆర్ఎస్ గెలిచింది: చాడ

హుస్నాబాద్, జూలై 23 (మనం న్యూస్): బీఆర్ఎస్ పార్టీతో పొత్తులపై ముఖాముఖి చర్చలు జరగలేదని, పొత్తులకోసం వెంపర్లాడబోమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఏ పార్టీతో పొత్తు ఉన్నా.. లేకున్నా వచ్చే ఎన్నికల్లో సీపీఐ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆయ న తెలిపారు. ఆదివారం ఆయన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ మునుగోడులో సీపీఐ వల్లే బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచారన్నారు. సీఎం కేసీఆర్ ఆనాడు తమను పిలిచి పొత్తుపెట్టుకున్నారని, వ చ్చే ఎన్నికల్లోనూ ఆయన పిలిస్తేనే పొత్తులపై చర్చిస్తామని చెప్పారు. బీఆర్ఎస్తో తమ స్నేహబంధం ముగియలేదన్నారు. రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం కలిసే పయనిస్తాయని తేల్చిచెప్పారు. తెలంగాణలో 15 సీట్లలో సీపీఐ బలంగా ఉందని, 5 సీట్లపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. కొత్తగూడెం, వైరా, పెద్దపల్లి, మునుగోడు, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో తప్పకుండా పోటీ చేస్తామని వెల్లడించారు.

ఆర్టీసీ డిపోల ఎదుట రౌండ్ టేబుల్ సమావేశాలు

ఆర్టీసీ కార్మికులకు ఇచ్చి న హామీలను నేరవేర్చాలని ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు డిపోల ఎదుట తమ పార్టీ ఆఎధ్వర్యంలో సేవ్ ఆర్టీసీ నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు ..మిగతా 2లో

ఘోర ప్రమాదం..

చెరువులో బస్సు పడి 17 మంది మృతి

2



25న మళ్లీ చంద్రయాన్-3

కక్ష్య దూరం పెంపు

2

మైనారిటీలకు రూ.లక్ష ఆర్థికసాయం..

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

2

హైకోర్టు సీజేగా జస్టిస్ ఆలోక్ అరాధే ప్రమాణస్వీకారం

2

యమున మహోగ్రం

ఢిల్లీకి వరద ముప్పు

ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు

హత్నికుండ్ బ్యారేజ్ నుంచి నదిలోకి నీటిని విడుదల

లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం

ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధం

ఢిల్లీ మంత్రి అతిషీ వెల్లడి

2

ఎంతకాలం.. ఆగాలో..!

రైతుబంధు కోసం పడిగాపులు

ఐదు ఎకరాల పైన ఉన్నవారికి అందేది ఎప్పుడో

వానకాలం సీజన్ మొదలైన అందని ప్రభుత్వ పెట్టుబడి సహాయం

సర్కార్ తీరుపట్ల అన్నదాతల్లో పెరుగుతున్న అసహనం

జిల్లాలో మొత్తం రైతులు 2.89.256 మంది

ఇప్పటివరకు 2.50.700 రైతుల ఖాతాలలో జమా

ఇంకా అందాల్సిన అన్నదాతల సంఖ్య 38.485

పెండింగ్‌లోనే రూ. 95.54 కోట్ల నిధులు

వివరాలు.. 6లో

రైతులకు పంట పెట్టుబడి సహాయం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు కోసం అన్నదాతలు ఎదురుచూడక తప్పడంలేదు.. ఇప్పటికి వరకు 5 ఎకరాల లోపు ఉన్న అన్నదాతలకే సర్కార్ రైతుబంధు సాయం అందింది.. ఐదు ఎకరాల కన్నా ఎక్కువ ఉన్న రైతులకు ఇప్పటివరకు వారి ఖాతాలలో డబ్బు జమా కాలేదు.. దీంతో వీరంతా పంట పెట్టుబడి సాయం కొరకు నిరీక్షిస్తున్నారు..

అనాథ పిల్లలకు సహాయం చేయండి

ప్రతి రోజు గెలవాలనుకునే ఆ పిల్లల కలలను సాకారం చేసే దిశగా ముందడుగు వేయాలి

ఏ పని చేసినా పది మందికి ఉపయోగపడే విధంగా ఉండాలి

నేడు కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రకటన

2

దమ్ముంటే సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వండి..

సీఎం కేసీఆర్‌కు షర్మిల సవాల్

తొమ్మిదేళ్లలో అవినీతిని ఏరులై పారించి, ఇచ్చిన హామీలన్నీ ఎగ్గొట్టారు : షర్మిల

2

తొమ్మిదేళ్లుగా ప్రజలు మోసపోయారు

విద్యావ్యవస్థను కేసీఆర్ సర్కారు నిర్వీర్యం చేసింది

బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ఆరోపణ

2

గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కీలక భేటీ

నిద్రలేమికి ఆస్పత్రి ఏర్పాటు

'ది బ్రీత్ క్లినిక్' ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

ప్రతి ఒక్కరికి నిద్ర అనేది ముఖ్యం

చాలినంత నిద్రలేకపోవడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి

మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, జూలై 23 (మనం న్యూస్): నిద్రలేమి సమస్యలతో పాటు నిద్రలో వచ్చే అనేక ఇబ్బందులకు ఎక్కడికి వెళ్లాలో చాలామందికి తెలియదని అలాంటి వారికోసం ప్రత్యేకంగా ఆధునిక సాంకేతికతతో ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్రావు అన్నారు. ఆదివారం ఫిలిం నగర్ రోడ్ నెం 82లో ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కు మార్ కోడలు, స్లీప్ థెరపిటిక్స్ డాక్టర్ హర్షిణికి చెందిన 'ది బ్రీత్ క్లినిక్'ను ఆయన మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి నిద్ర అనేది ముఖ్యమని, చాలినంత నిద్రలేకపోవడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయని, వాటన్నింటినీ పరిష్కరించేందుకు ..మిగతా 2లో

అధిష్టానంపై పొన్నం అసంతృప్తి..!

ఎన్నికల కమిటీలో కనిపించని పొన్నం పేరు..

గాంధీభవన్‌లో పొన్నం ప్రభాకర్ అనుచరుల ఆందోళన

హైదరాబాద్, జూలై 23 (మనం న్యూస్): తెలంగాణ రాజకీయల్లో ఇప్పుడే పొలిటికల్ హీట్ కనిపిస్తోంది. అందులోనూ హస్తం పార్టీలో అయితే.. ఎన్నికలు ఓ ఆరు నెలల ముందే వచ్చినంత హడావిడి కనిపిస్తోంది. రాష్ట్రంలో ఈసారి ఎలాగైనా అధికారం చేపట్టాలని కాంగ్రెస్ లక్ష్యంతో ఉంది. అందుకు సంబంధించి కాంగ్రెస్.. మొన్ననే ఎన్నికల కమిటీ కూడా వేసింది. అయితే అందులో కీలక నేతలంతా ఉండగా.. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పేరు లేదు. దీంతో అధిష్ఠానంపై ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఏఐసీసీ ప్రకటించిన ఎన్నికల కమిటీలో పొన్నం ప్రభాకర్ పేరు ..మిగతా 2లో

మంచిమాట

భరించడం తెలియకపోతే బంధాలను నిలుపుకోలేము. తెగించడం తెలియక పోతే బాధల నుండి బయట పడలేము.

శుభోదయం

యమున మహోగ్రం..

న్యూఢిల్లీ, జూలై 23: దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది ప్రవాహం ఆదివారం మరోసారి ప్రమాదకరస్థాయి (205.33 మీటర్లు)ని దాటింది. దీంతో మరోసారి ఢిల్లీలో పలు ప్రాంతాల్లో వరదలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హత్నికుండ్ బ్యారేజ్ నుంచి నదిలోకి నీటిని విడుదల చేశారు. దీంతో యమునా నదిలో నీటిమట్టం ప్రమాదకరస్థాయికి చేరుకుంది. ఢిల్లీలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక, పునరావాస కార్యక్రమాలపై ఇది ప్రభావం చూపించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. 'హత్నికుండ్ బ్యారేజ్ నుంచి రెండు లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని ఢిల్లీ మంత్రి అతిషీ వెల్లడించారు. గత వారం వర్షాల కారణంగా యమునా నది నీటి మట్టం అత్యధికంగా 208.05 మీటర్లకు చేరింది. గత కొద్దిరోజులుగా నీటి మట్టం 205.02 మీటర్లుగా ఉంది. తాజాగా హత్నికుండ్ బ్యారేజ్ నుంచి నీటిని విడుదల చేయడంతో ఆదివారం ఉదయం 206.07 మీటర్లకు చేరుకుంది. మరోవైపు జులై 25 వరకు ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కేంద్ర వాతావరణ అంచనా వేసింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హరియాణా సహా యమునా ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలు తలెత్తాయి. వరదల కారణంగా 27,000 మందికి పైగా ప్రజలు తమ ఇళ్లను ఖాళీ చేసినట్లు అధికారులు తెలిపారు.

విరిగిపడిన కొండచరియలు

ముంబయి, జూలై 23: మహారాష్ట్రలో కొండచరియలు విరిగిపడిన విషాద ఘటనలో సహాయక చర్యల్ని నిలిపివేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఘటనలో నిన్నటి వరకు 27మంది మృతిచెందగా.. ఆదివారం చేపట్టిన ఆపరేషన్‌లో మృతదేహాలు బయటపడలేదని మంత్రి ఉదయ్ సమంత్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లా అధికారులు, సహాయక సిబ్బంది, గ్రామస్థులతో సంప్రదింపుల అనంతరం సహాయక చర్యలు నిలిపివేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఇప్పటివరకు 27 మృతదేహాలను గుర్తించగా.. 57 మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదన్నారు. ఘటనా స్థలంలో మృతదేహాలు, జంతువులు కుళ్లిపోవడంతో అంతటా దుర్వాసన వ్యాపిస్తోందని అధికారులు చెబుతున్నారు. రాయ్‌ఘఢ్ జిల్లాలో కొండ ప్రాంతమైన ఇర్షల్‌వాడీలో బుధవారం రాత్రి కొండచరియలు విరిగిపడటంతో పెను విషాదం నెలకొంది. ఈ ఘటనలో భారీగా ప్రాణనష్టం సంభవించగా.. ఇంకా 57మంది ఏమయ్యారో కూడా ఇప్పటివరకు తెలియలేదు. గల్లంతైన వారి కోసం నాలుగో రోజులగా ఎన్డీఆర్ఎఫ్, ఇతర సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. కొండచరియలు విరిగి పడిన విషాద ఘటనంలో శనివారం వరకు మృతుల సంఖ్య 27గా ఉండగా.. గల్లంతైన వారి సంఖ్య 81గా ఉందని ఎన్డీఆర్ఎఫ్ అధికారులు తెలిపారు. శనివారం రాత్రి సరిగా వెలుతురు లేకపోవడం, వాతావరణ ప్రతికూలతల నేపథ్యంలో సహాయక చర్యల్ని నిలిపివేసిన అధికారులు.. ఆదివారం ఉదయం మళ్లీ గాలింపును ముమ్మరం చేశారు. అయితే, ఇప్పటివరకు ఎవరినీ గుర్తించలేదని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడిన కారణంగా కూలిన ఇళ్ల శిథిలాల కింద ఎవరైనా చిక్కుకొని ఉంటే.. వారు బతికే అవకాశాలు తక్కువేనని ఇప్పటికే అధికారులు అంచనా వేస్తున్నారు. ముంబయికి 80కి.మీల దూరంలో ఖాలాపుర్ తహసీల్ పరిధిలోని గిరిజన గ్రామమైన ఇర్షల్‌వాడీలో బుధవారం కొండచరియలు విరిగిపడిన విషయం తెలిసిందే. ఆ సమయంలో 17 మంది మృతిచెందగా.. 48 ఇళ్లు పూర్తిగా లేదా పాక్షికంగా ధ్వంసమయ్యాయి. మృతుల్లో నలుగురు చిన్నారులతో పాటు 12మంది మహిళలు, 10మంది పురుషులు ఉన్నట్టు తెలిపారు. మరో వ్యక్తి మృతదేహాన్ని గుర్తించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. ఇర్షల్‌వాడీ గ్రామస్థులను శివసేన (యూబీటీ) చీఫ్, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే శనివారం పరామర్శించారు. మహారాష్ట్రలో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. కేవలం ఇర్షల్‌వాడీ ప్రాంత ప్రజలనే కాకుండా అటువంటి అన్ని ప్రాంతాల్లోని ప్రజలను సమీప గ్రామాలు లేదా ప్రాంతాల్లో పునరావాసం కల్పించాలని కోరారు.

ఘోర ప్రమాదం..

ఢాకా, జూలై 23: బంగ్లాదేశ్‌లో శనివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మైనర్లు, ఐదుగురు మహిళలు సహా 17 మంది ప్రాణాలు కోల్పోయారు. 35 మందికిపైగా గాయపడ్డారు. ఝలకతి సదర్ ఉపజిల్లా పరిధిలోని ఛత్రకాండ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రాణాలతో బయటపడిన ప్రయాణికులు తెలిపారు. పరిమితికి మించి ప్రయాణికులను బస్సులో ఎక్కించుకోవడం కూడా ప్రమాదానికి జరగడానికి కారణమని తెలుస్తోంది. భండారియా ఉపజిల్లా నుంచి ఫిరోజ్‌పూర్‌కు వెళ్తున్న బస్సు స్థానిక యూనియన్ పరిషత్ కార్యాలయం సమీపంలో ఆటో రిక్షాకు సైడ్ ఇస్తుండగా అదుపుతప్పి చెరువులో పడిపోయిందని పోలీసులు పేర్కొన్నారు. క్షతగాత్రులను ఝలకతి జిల్లా ఆస్పత్రికి తరలించారు. బస్సులో 60-70 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

25న మళ్లీ చంద్రయాన్-3 కక్ష్య దూరం పెంపు

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా), జూలై 23: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సతీష్ ధవన్ స్పేస్సెంటర్ షార్ నుంచి ఈనెల 14న ప్రయోగించిన చంద్రయాన్-3 మిషన్కు ఈనెల 25న అయిదోసారి కక్ష్య దూరాన్ని పెంచనున్నారు. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం శాస్త్రవేత్తలు 25న మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్యలో ఈ ఆపరేషన్ చేపట్టనున్నారు. భూమికి సంబంధించిన కక్ష్యలో ఆఖరిసారిగా చేపట్టే ఆపరేషన్తో చంద్రయాన్-3 భూమి నుంచి విశ్వంలో చంద్రుడ్ని చేరుకునే దిశగా ప్రయాణిస్తుంది. ఆగస్ట్ 1 నాటికి చంద్రయాన్-3 లూనార్ ఆర్బిట్ (చంద్ర కక్ష్య)కు చేరుకుంటుంది. అక్కడ నుంచి 17 రోజుల పాటు చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తూ ఆగస్ట్ 23న చంద్రునికి 30 కిలోమీటర్ల ఎత్తులో ప్రపొల్షన్ మాడ్యూల్ ల్యాండర్ను విడిచి పెడుతుంది. అదే రోజు సాయంత్రం ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువం ప్రాంతంలో చంద్రుడి ఉపరితలంపై దిగుతుంది.

వీఆర్ఏ వ్యవస్థ రద్దు..

(మొదటిపేజీ తరువాయి)

క్రమబద్ధీకరణ, సర్దుబాటు, స్థిరీకరణ తదితర అంశాలపై సచివాలయంలో సీఎం కేసీఆర్ జులై 23వ తేదీ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కాలానుగుణంగా కనుమరుగవుతున్న వృత్తుల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తున్నామని సీఎం వివరించారు. ప్రతి గ్రామంలో నీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంతో పాటు గ్రామ రెవెన్యూ తదితర అవసరాల కోసం ఏర్పాటైన గ్రామ సహాయకుల వ్యవస్థ నేటి వీఆర్ఏలుగా రూపాంతరం చెందిందని సీఎం తెలిపారు. తరతరాలుగా సామాజిక సేవ చేస్తున్న వీఆర్ఏల త్యాగపూరిత సేవ గొప్పదని కేసీఆర్ కొనియాడారు. అయితే మారిన పరిస్థితుల్లో వీఆర్ఏల వృత్తికి ప్రాధాన్యత తగ్గిన నేపథ్యంలో.., వారికి రెవెన్యూ శాఖలో సూపర్ న్యూమరరీ పోస్టులను కల్పించి.. పర్మినెంట్ చేసి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. వీఆర్ఏల సర్దుబాటు, క్రమ బద్ధీకరణ ప్రక్రియలో భాగంగా ఎక్కువ మందిని నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథలకే మళ్లించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రం లో మొత్తం 23,046 వీఆర్ఏ పోస్టులుండగా ప్రస్తుతం 21,433 మంది విధుల్లో ఉన్నారు. క్రమబద్ధీకరణ అనంతరం పేస్కేల్ కింద ఎంత మొత్తం చెల్లించాలనేది ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయిస్తుంది. వీఆర్ఏలలో పీజీ, డిగ్రీ తదితర ఉన్నత విద్య పూర్తి చేసిన వారు దాదాపు 5వేల మంది ఉన్నారు. నీటిపారుదల శాఖలో సహాయకుల కింద 1,034 మందిని, లష్కర్ల కింద 4,374 మందిని, 3వేల మందిని మిషన్ భగీరథలో నియమించాలని భావిస్తున్నట్లు సమాచారం. మిగిలిన వారిలో కొందరిని పురపాలక, పంచాయతీరాజ్ శాఖల్లోకి తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

వీఆర్ఏల క్రమబద్ధీకరణ సర్దుబాటు విధానం..

రాష్ట్రవ్యాప్తంగా 20,555 మంది వీఆర్ఏ లు పనిచేస్తున్నారు. వీరిలో నిరక్షరాస్యులు, ఏడవ తరగతి పాసైనవారు, పదవ తరగతి పాసైనవారు, ఇంటర్మీడియేట్ వరకు మాత్రమే చదివి పాసైనవారు, డిగ్రీ ఆపై ఉన్నత చదువులు చదివినవారు ఉన్నారు. వీరి విద్యార్హతను బట్టి ప్రభుత్వం ఉద్యోగ కేటగిరీలను నిర్ధారిస్తుంది. నిబంధనలకు అనుగుణంగా ఆయా శాఖల్లో వారి భర్తీ చేయనున్నారు. ఉన్నత చదువులు చదివి ప్రమోషన్లకు అర్హులైన వారికి అందుకనుగుణమైన పోస్టుల్లో భర్తీ చేయనున్నారు. 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం కల్పించనుంది. అదేవిధంగా... 2 జూన్ 2014 అనంతరం 61 ఏండ్ల లోపు ఉండి ఏ కారణం చేతనైనా వీఆర్ ఏ విధులు నిర్వహిస్తూ మరణించిన వీఆర్ఏ వారసులకు కూడా ప్రభుత్వ ఉద్యోగం కల్పించనుంది. కాగా... చనిపోయిన వీఆర్ఏల వారసుల వివరాలు, వారి విద్యార్హతలు త్వరలో సేకరించాలని అధికారులను వీఆర్ఏ జేఏసీ నేతలకు సీఎం కేసీఆర్ తెలిపారు. వీరికి కూడా నిబంధనలకు అనుసరించి అర్హతల మేరకు, ఆయా శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో సర్దుబాటు చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర రెడ్డి, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, ఏ జీవన్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, ముఖ్యమంత్రి సలహాదారు సోమేష్ కుమార్, సీఎస్ శాంతి కుమారి, సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ నర్సింగ రావు, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణా రావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంఏయూడీ అరవింద్ కుమార్, సీఎం సెక్రటరీ స్మితా సభర్వాల్, దాసోజు శ్రవణ్, వీఆర్ఏ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీలకు రూ.లక్ష ఆర్థికసాయం..

హైదరాబాద్, జూలై 23 (మనం న్యూస్): రాష్ట్రంలో బీసీలకు అందిస్తున్న తరహాలోనే మైనారిటీలకూ రూ.లక్ష ఆర్థిక సాయాన్ని పూర్తి సబ్సిడీతో అందివ్వాలని తెలంగాణ సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు దీనికి సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. కులమతాలకు అతీతంగా పేదరికాన్ని పారదోలాలనే దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే అన్ని వర్గాల పేదలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని చెప్పారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. భిన్న సంస్కృతులను, విభిన్న మతాల ఆచార సంప్రదాయాలను సమానంగా ఆదరిస్తూ రాష్ట్రంలో గంగా జమునా తెహజీబ్‌ను కాపాడే ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందన్నారు. విద్య, ఉపాధి సహా వివిధ రంగాల్లో ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తూ మైనారిటీల్లోని పేదరికాన్ని, వెనుకబాటును తొలగించేందుకు కృషి కొనసాగుతోందని సీఎం చెప్పారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమర్థమైన కార్యాచరణ సత్ఫలితాలను అందిస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు.

అధిష్టానంపై పొన్నం అసంతృప్తి..!

(మొదటిపేజీ తరువాయి)

లేదు. దీంతో.. పొన్నం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. పార్టీలో తన గొంతున గట్టిగా వినిపిస్తూ బలమైన నేతగా పేరు తెచ్చుకున్న పొన్నంకు.. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఇచ్చిన ప్రాధాన్యత కూడా తనకు ఇవ్వడం లేదని రగిలిపోతున్నారు. ఏఐసీసీ ప్రకటించిన ఎన్నికల కమిటీలోనైనా.. తనకు ప్రాధాన్యం లభిస్తుందని ఆశించినా అక్కడ కూడా మొండిచెయ్యే చూపించటంతో.. పొన్నం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు అధిష్ఠానాన్ని కలిసి తాడో పేడో తేల్చుకొనేందుకు ఆదివారం పొన్నం వర్గీయులు గాంధీ భవన్‌కి వెళ్లారు. పార్టీ పదవుల్లో పొన్నం ప్రభాకర్ కు అవకాశం ఇవ్వకపోవడం పట్ల వారు నిరసన వ్యక్తం చేశారు. పార్టీలో పొన్నంకు ప్రాధాన్యత లభించడం లేదని, ఏ కమిటీలోనూ ఆయనకు చోటు దక్కలేదని ప్రభాకర్ అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ఒకటి..రెండు రోజుల్లో పొన్నం ప్రభాకర్ వ్యవహారం సెటిల్ చేస్తామని ఆందోళన చేసిన నేతలకు ఠాక్రే చెప్పారు. మరోవైపు .. గాంధీ భవన్లో కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం కొనసాగుతుంది. ఈ భేటీకి మాణిక్రావ్ ఠాక్రే, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క్, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వీ.హనుమంతరావుతో పాటు వ్యూహకర్త సునీల్ కనుగోలు హాజరయ్యారు. త్వరలో జరగనున్న ప్రియాంక గాంధీ సభ, బీసీ డిక్లరేషన్, పార్టీ కమిటీలపై నేతలు చర్చిస్తున్నారు.

నిద్రలేమికి ఆస్పత్రి ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

ఇలాంటి ఆస్పత్రులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ హర్షిణి ఎర్రబెల్లి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా 50 కోట్ల మందికి పైగా జనాభా నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. అలాంటి వారికోసం తాము మూడు ప్రత్యేక ల్యాబ్లను ఏర్పాటు చేశామని, తెలుగు రాష్ట్రాల్లోనే నిద్రకు సంబంధించి ఇది తొలి క్లినిక్ అని అన్నారు.

గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కీలక భేటీ

హైదరాబాద్, జూలై 23 (మనం న్యూస్): తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో పార్టీ గెలుపు కోసం నేతలు వ్యూహ రచనలో బిజీబిజీగా గడుపుతున్నారు. కర్ణాటకలో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ మంచి ఊపు మీదున్న సంగతి తెలిసిందే. అదే జోరు, జోష్ను తెలంగాణలో చూపించి ఈ సారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని హస్తం నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం గాంధీభవన్‌లో పీఏసీ సమావేశమైంది. మాణిక్ రావు ఠాక్రే అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జానా రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ ప్రియాంక సభ, బస్సు యాత్ర, ఎన్నికల సభలు, సామాజిక వర్గాల వారీగా డిక్లరేషన్లు, మేనిఫెస్టో, తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం.

గద్వాల జిల్లా అమ్మగారి బంగ్లాలో బందీ అయ్యింది

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూలై 23 (మనం న్యూస్): పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన 30మంది సర్పంచ్లు, 12 మంది ఎంపీటీలతోపాటు పలువురు నాయకులకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. గద్వాల జిల్లా అమ్మగారి బంగ్లాలో బందీ అయ్యిందని ఆరోపించారు. గద్వాల ప్రజలను బంగ్లా ముందు బానిసలుగా మార్చారని మండిపడ్డారు. 'గద్వాల జిల్లా కాంగ్రెస్ కంచుకోట. పాలమూరులో అన్ని ఎమ్మెల్యే స్థానాల్లో కాంగ్రెస్ను గెలిపిద్దాం. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేస్తాం. కేసీఆర్‌కు తన పాలనపై నమ్మకం ఉంటే.. సిట్టింగులందరికీ సీట్లివ్వాలి. కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో పోటీ చేయాలి'' అని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

హైకోర్టు సీజేగా జస్టిస్ ఆలోక్ అరాధే ప్రమాణస్వీకారం

హైదరాబాద్, జూలై 23 (మనం న్యూస్): తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ ఆలోక్ అరాధే ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై ఆయనతో ప్రమాణం చేయించారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ ఆలోక్ అరాధే 1964 ఏప్రిల్ 13న రాయ్పుర్లో జన్మించారు. 1988 జులై 12న న్యాయవాదిగా చేరారు. 2009 డిసెంబరు 29న మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జమ్మూకశ్మీర్ న్యాయమూర్తిగా 2016 సెప్టెంబరు 16న బదిలీ అయిన జస్టిస్ ఆలోక్ అరాధే.. ఆ రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీకి, లీగల్ సర్వీసెస్ అథారిటీకి ఛైర్మన్గా చేశారు. జస్టిస్ ఆలోక్ అరాధే 2018లో మూడు నెలల పాటు జమ్మూకశ్మీర్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించారు. కర్ణాటక హైకోర్టు జడ్జిగా 2018 నవంబరు 17 నుంచి కొనసాగుతున్న జస్టిస్ ఆలోక్... కొంతకాలం కర్ణాటక తాత్కాలిక సీజేగా చేశారు. కొలీజియం సిఫార్సు మేరకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి, మహమూద్ అలీ, ఎంపీ కే.కేశవరావు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ ఉజ్జల్ భూయాన్, పదోన్నతిపై సుప్రీంకోర్టుకు వెళ్లడంతో ఆయన స్థానంలో జస్టిస్ అరాధేను నియమించారు. తెలంగాణ హైకోర్టు ఏర్పాటు తర్వాత జస్టిస్ అరాధే ఆరో సీజే. సీఎం కేసీఆర్ నూతన సీజేకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పొత్తుల కోసం వెంపర్లాడం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించనున్నట్లు చాడ వెంకట్రెడ్డి తెలిపారు. ఈ సమావేశాలకు అన్ని పార్టీలు, ప్రజా సంఘాలను ఆహ్వానిస్తామన్నారు. మునుగోడు ఉప ఎన్నిక సమయంలో ఆర్టీసీ కార్మికులకు వేతనాలు పెంచుతామని మంత్రులు హరీశ్రావు, కేటీఆర్ హామీ ఇచ్చారని, కానీ ఇంత వరకు ఇచ్చిన హామీని నేరవేర్చలేదని చాడ విమర్శించారు. వచ్చే నెల 7న ప్రజాసమస్యలపై కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. బీసీ, దళితబంధు లబ్దిదారుల ఎంపిక బాధ్యత ఎమ్మెల్యేలకు ఇవ్వడం సరికాదన్నారు. గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, మణిపూర్ సంఘటనపై ఈనెల 25న దేశవ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చాడ తెలిపారు.

టీఆర్టీ నోటిఫికేషన్ ఇవ్వకుంటే ప్రగతిభవన్‌ను ముట్టడిద్దాం: ఎంపీ

హైదరాబాద్, జూలై 23 (మనం న్యూస్): ఓట్ల కోసం పథకాల పేరుతో ప్రజలను మోసం చేసే సీఎం కేసీఆర్‌కు నిరుద్యోగుల బాధలు పట్టవా? అని కాంగ్రెస్ నేత, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. ఎంపీ కోమటిరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో టీచర్స్ రిక్రూట్మెంట్ టెస్టు (టీఆర్టీ) అభ్యర్థులు కలిశారు. ఏళ్లు గడుస్తున్నా టీఆర్టీ నోటిఫికేషన్ ఇవ్వడం లేదని ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడారు. టీఆర్టీ కోసం నిరసన కార్యక్రమాలు చేద్దామని.. అయినా ప్రభుత్వం దిగిరాకపోతే ప్రగతిభవన్‌ను ముట్టడిద్దామని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఈ విషయమై సీఎం కేసీఆర్‌కు లేఖ రాశానని తెలిపారు. టీఆర్టీ కోసం అభ్యర్థులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని.. ప్రభుత్వ బడుల్లో వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. కానీ, ప్రభుత్వం మాత్రం వీటిని భర్తీ చేయడం లేదని మండిపడ్డారు. టీఆర్టీ అంశాన్ని పీఏసీ సమావేశంలోనూ చర్చిస్తామని హామీ ఇచ్చారు. టీఆర్టీ నోటిఫికేషన్ కోసం ఇందిరాపార్క్ వద్ద 48 గంటల దీక్ష చేసి నిరుద్యోగులకు అండగా ఉంటామని వివరించారు. 4 నెలల్లో ఈ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వకుంటే.. వచ్చే కాంగ్రెస్ పాలనలో నెల రోజుల్లోనే నోటిఫికేషన్ వచ్చేలా చూస్తానని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. తాను హామీ ఇచ్చినట్లు నోటిఫికేషన్ ఇవ్వకపోతే.. తెలంగాణ కోసం చేసినట్టు నిరుద్యోగుల కోసం రాజీనామా చేస్తానని వెల్లడించారు.

దమ్ముంటే సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వండి..

హైదరాబాద్, జూలై 23 (మనం న్యూస్): దమ్ముంటే సిట్టింగ్‌లకు మళ్లీ సీట్లు ఇచ్చి ఎన్నికల బరిలో నిలపాలని సీఎం కేసీఆర్‌కు వైటిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. 'ఉద్యమ సెంటిమెంట్‌తో మొదటిసారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కారు. రెండోసారి తెలంగాణ ఆత్మగౌరవం పేరుతో కుర్చీని కాపాడుకున్నారు. తొమ్మిదేళ్లలో అవినీతిని ఏరులై పారించి, ఇచ్చిన హామీలన్నీ ఎగ్గొట్టారు. కుటుంబానికి పదవులు కట్టబెట్టి, ఉద్యమ ద్రోహులను నెత్తిన పెట్టుకున్నారు. ఇన్నాళ్లు దొరగారు దర్జాగా గడీల్లో ఉంటే.. ఎమ్మెల్యేలు బందిపోట్ల లెక్క ప్రజల మీదపడి దోచుకున్నారు. కబ్జాలు, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. ప్రశ్నించిన వాళ్లను చితకబాదారు. ఎన్నికలొచ్చే సరికి సొంత పార్టీ ఎమ్మెల్యేలపై జనం గుర్రుగా ఉన్నారని తెలుసుకుని సీఎం కేసీఆర్ ఉలిక్కిపడుతున్నారు. సిట్టింగులకే సీట్లు అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే... సర్వేల పేరుతో హడావిడి చేస్తున్నారు. ఎమ్మెల్యేలను మారిస్తే తప్ప తాను గట్టెక్కలేనని తెలుసుకున్నారు. సీఎం కేసీఆర్‌కు వైటీపీ సవాల్ విసురుతోంది. మీది అవినీతిరహిత పాలనే అయితే.. హామీలు నెరవేర్చి ఎన్నికల మేనిఫెస్టోకు న్యాయం చేసిన వారే అయితే.. మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు ఇచ్చి ఎన్నికల బరిలో నిలవండి.. మళ్లీ గెలిచి మీ పాలనకు ఇది రెఫరెండం అని నిరూపించండి'' అని షర్మిల ట్వీట్ చేశారు.

అనాథ పిల్లలకు సహాయం చేయండి

హైదరాబాద్, జూలై 23 (మనం న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్.. ప్రతి సందర్భంలో వినూత్నంగా ఆలోచిస్తారు. సమాజానికి ఏదో ఒక మంచి పని చేయాలని పరితపిస్తారు. ఏ పని చేసినా పది మందికి ఉపయోగపడే విధంగా ఉండాలని తాపత్రయ పడుతుంటారు. అలా ఎంతో ఉదార స్వభావంతో ఆలోచించే క

బీజేపీ మతోన్మాద పార్టీ

- మణిపూర్ ఘటన బాధాకరం
- నరేంద్ర మోడీ క్షమాపణ చెప్పి చర్యలు తీసుకోవాలి
- ప్రతిపక్షాల పై ఈడీ, ఐటీ, సిబిఐ దాడులు
- బలమున్న స్థానాల్లో సిపిఐ పోటీ
- ఆగస్టు 7 న చలో కలెక్టరేట్
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్, జూలై 23, (మనం న్యూస్): మణిపూర్‌లో జరిగిన సంఘటనలకు బీజేపీ పార్టీయే కారణమని, బీజేపీ మతోన్మాద పార్టీ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి విమర్శించారు. పట్టణ కేంద్రంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో మీడియా సమావేశాన్ని సిపిఐ నాయకులు ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల రాజకీ యం వాతావరణం ఏర్పడిందన్నారు. మతోన్మద పార్టీ బీజేపీ అని సిపిఐ గతంలోనే చెప్పడం జరిగిందన్నారు. బీజేపీ అధికారంలో ఉంటే రాజ్యాంగం ఉండదు అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక వ్యవస్థ, మతాలకు, కులాలకు అతీతమైన వ్యవస్థ ఉండదని 2015 లోనే చెప్పామని ఆయన గుర్తు చేసారు. నరేంద్రమోడీ ప్రభుత్వం తమిళ నాడులో గవర్నర్ మంత్రిని తొలగించి ఉద్వాసన చేసారని ఆయన మండిపడ్డారు. మణిపూర్, మిజోరంలో చాలా చోట్ల పెద్ద పార్టీ కాంగ్రెస్ గెలిచినప్పటికి బీజేపీ పార్టీలని చీల్చి వీళ్ళే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం దుర్మార్గం అన్నారు. ప్రతిపక్షాల పైన ఐటీ,ఈడీ, సిబిఐ దాడులను బీజేపీ ఉసిగొలుపుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు బీజేపీకీ హఠావో..దేశ్‌కి బచావో అనే నినాదంతో ఇండియా అనే నినాదంతో ఒక్కటవ్వడం జరిగిందన్నారు. 26 పార్టీలు బెంగుళూరులో సమావేశం అయ్యాయని ఆయన తెలిపారు. నరేంద్రమోడీకి భవిష్యత్తు లేదని అనుకొని బీజేపీ కూడా ఎన్‌డీఏ పేరుతో వాళ్లు సమావేశమయ్యారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో భారస, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్ న్యూట్రల్‌గా ఉన్నాయని ఆయన తెలిపారు. సిపిఐ జాతీయ పార్టీ పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం అవుతున్నామని ఆయన స్పష్టం చేసారు. దేశ వ్యాప్తంగా ఆగస్టు 30 లోపు ఎన్ని పార్లమెంట్ స్థానాలలో పోటీ చేయాలనేది ప్రకటిస్తామన్నారు. మణిపూర్ ఘటనతో సభ్యసమాజం తలదించుకొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. మెజార్టీ ఫస్ట్ కాంగ్రెస్, వాళ్లను ముఖ్యమంత్రి కాకుండా చీల్చి బీజేపీ పార్టీ వారు ముఖ్యమంత్రి అయ్యారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూత్వాన్ని ముందుకు తీసుకెళ్లారని ఆయన ఆరోపించారు. అక్కడ మోథీస్, కుకీ, నాగాదలు ఉంటారు. మోథీస్, కుక్కీస్ 300 చర్చిల పైన ధ్వంసం చేసి 150 మందిని పొట్టన పెట్టుకున్నారని ఆయన మండిపడ్డారు. అమ్మాయిని ఊరేగింపు చేస్తుంటే తండ్రి, అన్నలు అడ్డం వస్తే వారిని కూడా కాల్చి చంపేసారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కార్గిల్ యుద్ధంలో ఏవరైతే పని చేసారో ఆ సైనికుడు దేశాన్ని రక్షించగలిగాను తప్ప నా భార్యను మాత్రం కాపాడుకోలేదని చెపుతారని ఆయన అన్నారు. అల్లర్లు జరుగుతుంటే ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ఏం చేస్తున్నారంటూ ఆయన ప్రశ్నించారు. గుజరాత్‌లో మించి మణిపూర్‌లో అల్లర్లు జరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు. మోడీ మౌనం వీడి వెంటనే దోషుల పై చర్యలు తీసుకోకపోతే దేశంలో జరిగే అల్లర్లకు బీజేపీ పార్టీనే కారణం అన్నారు.

మహిళలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రక్షణ లేదన్నారు. తక్షణమే మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేసారు. నరేంద్రమోడీ క్షమాపణ చెప్పి చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీలో ఉద్యోగులకు ఇచ్చి నటువంటి హామీలు అమలు కావడం లేదన్నారు. సహకార సంఘంలో నిల్వ చేసుకున్న డబ్బులు వేతనాలకు ప్రభుత్వం వాడుకుందన్నారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లు మాటిచ్చారని ఆయన గుర్తు చేసారు. ఆర్టీసీ కార్మికులకు పీఆర్‌సి, వేతనాలు పెంచుతామన్నారు. ఎన్నికలు అయిపోయి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు ఆ హామీలను అమలుపరచడంలో బీఆర్ఎస్ సర్కార్ నిర్లక్ష్యం వ్యవహరిస్తుందన్నారు. ఆర్టీసీ పరిరక్షణ జరగాలని సిపిఐ జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలు నిర్ణయం తీసుకున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని డిపోల వద్ద రౌండ్ టేబుల్, సెమినార్‌లు నిర్వహి స్తామన్నారు. దేశవ్యాప్తంగా మణిపూర్ ఘటనకు సంబంధించి ఈ నెల 25 న నిరసన వ్యక్తం చేస్తామన్నారు. 26 నుంచి 30 తేదీ వరకు అన్ని ఆర్టీసీ డిపోల వద్ద సెవ్ ఆర్టీసీ నినాదంతో నిరసనలు చేపడుతామని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలు ఎన్నో పెండింగ్‌లో ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ఆగస్టు 7 న కలెక్టర్‌ల ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బిసి బంధు, దళిత బంధు పథకాలు ఎమ్మెల్యే చెప్పిన వారికే ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. దళితబంధు, బీసీ బంధులను గ్రామ సభలు పెట్టి అభ్యర్థులను సెలక్ట్ చేయాలన్నారు. ఆసరా పెన్షన్‌లు, ధరణి పోర్టల్ ఉన్నటువంటి లోసు గులతో ప్రభుత్వ భూములు ఆన్యాక్రాంతం అవుతున్నాయని ఆయన తెలిపారు. అసెంబ్లీలో కూడా అమలైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. సిపిఐ ఎక్కడ బలముందో అక్కడ అన్ని స్థానాల్లో సిపిఐ పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేసారు. ఏవరితో పొత్తు ఉన్నా లేకున్నా హుస్నాబాద్‌లో మాత్రం తప్పకుండా సిపిఐ పోటీలో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపే మల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేశ్, జాగీర్ సత్యనారాయణ, అక్కనపేట, కోహెడ, బెజ్జంకి మండలాల కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, ముంజ గోపీ, బొనగిరి రూపేశ్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, నాయకులు ఆది రంగారెడ్డి, బన్సీలాల్, పిల్లి రజినీ, అయిలేని సంజీవరెడ్డి, ననువాల ప్రతాపరెడ్డి, కొయ్యడ కొమురయ్య, వెల్పుల శ్రీనివాస్, బొజ్జపూరి రాజు, మంద శ్రీనివాస్, తదితరులున్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

మిరుదొడ్డి, జూలై 23, మనం న్యూస్: ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి పాడిగేదె మృతి చెందిన సంఘటన మిరుదొడ్డి మండలంలో చోటు చేసుకుంది. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన గూళ్ల చంద్రయ్యకు చెందిన పాడి గేదె విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. వ్యవసాయ పొలం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గడ్డి మేస్తున్న సమయంలో గేదెకు విద్యుత్ షాక్ తగిలిందని రైతు బోరున విలపించాడు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ విద్యుత్ శాఖ అధికారులు కంచెను ఏర్పాటు చేయకపోవడం వల్లే ప్రమాదం ఏర్పడిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పాడిగేదె మృతి చెందడంతో సుమారు రూ.70 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు బోరున విలపించాడు. సర్పంచ్ పుష్పబాగులు పరామర్శించి విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం స్పందించి బాధిత రైతు కుటుంబానికి పరిహారం అందేలా చూడాలని కోరారు.

బీఆర్ఎస్‌కేవిలోకి రావాలంటూ కార్మికులపై ఒత్తిడి

- కార్మికులకు అండగా బిఎంఎస్
- ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ కలాల్ శ్రీనివాస్

సిద్దిపేట అర్బన్, జూలై 23, మనం న్యూస్: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలోని ఆర్చ్ ఫార్మా కార్మికులపై, బిఎంఎస్ నాయకులపై బిఆర్ఎస్ నాయకులు ఒత్తిడి తీసుకువస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బిఎంఎస్ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ కలాల్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆర్చ్ ఫార్మా కంపెనీ ఎదట బిఎంఎస్ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఆర్చి ఫార్మా ల్యాబ్స్ లిమిటెడ్‌లో దాదాపు 500 మంది కార్మికులు పని చేస్తున్నారని, వారిలో బిఎంఎస్‌కు అనుబంధంగా ఉన్న నాయకులను కొంతమంది బిఆర్ఎస్ నాయకులు తమ సంఘంలోకి రావాలని, లేదంటే ప్రభుత్వ పథకాలు అందవంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. కంపెనీకి, బిఆర్ఎస్‌కు ఏం సంబంధం ఉందో బిఆర్ఎస్ నాయకులు బహిరంగంగా వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వారికి అండగా బిఎంఎస్ నిలుస్తుందన్నారు. కార్మికులు ఎట్టి పరిస్థితుల్లో భయభ్రాంతులకు గురి కావద్దన్నారు.

సిద్దిపేట ఏసీపీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, జూలై 23, మనం న్యూస్: సిద్దిపేట ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన సురేందర్‌రెడ్డిని అక్బర్‌పేట భూంపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అక్బర్‌పేట భూంపల్లి మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి మాట్లాడుతూ గతంలోనూ సిద్దిపేటలో ఎస్ఐగా, సిఐగా విధులు నిర్వహించి అటు ఉన్నతాధికారుల, ఇటు ప్రజల మన్ననలు పొంది విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలు అభినందనీయమన్నారు. నేడు మరింతగా పదోన్నతి పొంది సిద్దిపేట ఏసిపిగా రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఇదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన బాధ్యతలు చేపట్టి విధి నిర్వహణలో, శాంతి భద్రతల పరిరక్షణలో తన మార్కును ఎప్పటికీ నిలిచేలా ఉండాలని ఆకాంక్షించారు. ఏసిపిని కలిసిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ కైలాష్, చిట్టాపూర్ సర్పంచ్ రాజయ్య, తెరాస నాయకులు ఎల్లారెడ్డి, మూర్తి శ్రీనివాస్‌రెడ్డితోపాటు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన నర్మెట్ట సర్పంచ్

నర్మెట్ట, జులై 23, మనం న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కొన్ని లక్ష్మయ్య అనారోగ్యంగా మతి చెందగా విషయాన్ని తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కమలాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 5 వేల రూపాయలు ఆర్థికంగా సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నర్మెట్ట గ్రామంలో ఏ కుటుంబంలో వ్యక్తులు చనిపోయినా నా శాయశక్తుల ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపాలి

- రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి

నంగునూరు, జూలై 23, మనం న్యూస్: పామాయిల్ తోటల పెంపకం ద్వారా అధిక ఆదాయం వస్తుందని, కావున రైతులు ఆ దిశగా పామాయిల్ మొక్కల సాగు వైపు మొగ్గు చూపాలని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం నంగునూరు మండల పరిధిలోని నర్మెట గ్రామంలో పామాయిల్ కర్మాగారం నిర్మాణ స్థలంలో 10 కోట్ల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ఫండ్‌కు రైతుబంధు జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, జెడ్పిటిసి ఉమ, ఆయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన రాగుల సారయ్యలతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామాయిల్ పంటలతో రైతులకు అధిక ఆదాయం వస్తుందని, రూ. 247 కోట్లతో నర్మెటలో పామాయిల్ కర్మాగారం ఆధునిక సాంకేతికతతో నిర్మిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నంగునూరులో ఏర్పాటు చేయడం శుభసూచకమన్నారు. మండలంలో ఐదు వేల ఎకరాల్లో మొక్కలు నాటడం జరగిందని, మంత్రి ఆశించిన మేరకు రైతులు పామాయిల్ పై మొగ్గుచూపి మంచి ఆదాయాన్ని పొందాలన్నారు. ధర నిర్ణయించడంలో మధ్య దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా ఆయిల్ ఫెడరేషన్ వాళ్లే ప్రతి నెల 1వ తేదీన ధర నిర్ణయిస్తారన్నారు. ప్రజల శ్రేయస్సు కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, మంత్రి హరీష్‌రావు కృషితో నర్మెటలో ఆయిల్ కర్మాగారం తెచ్చుకోవడం జరిగిందన్నారు. పామాయిల్ తోటలు విరివిగా సాగు చేయాలని, ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో మొక్కలను అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ జిఎం. సుధాకర్‌రెడ్డి, సునీత, గీత, పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్, సీనియర్ నాయకులు వేముల వెంకట్‌రెడ్డి, సంగు పురేందర్, కొండల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సర్పంచ్ అజిజ్, ఎంపిటిసి బాబు నాయకులు వేణు, ఐలయ్య, కూతురు రాజిరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రవి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్

కొమురవెల్లి, జూలై 23, మనం న్యూస్: కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని జహీరాబాద్ ఎంపి బి బి పాటిల్ అధిక శ్రావణ ఆదివారం సందర్భంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి బి బి పాటిల్‌కు ఆలయ పండితులు ప్రత్యేక ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా ఆలయ ఈఓ బాలాజీ మల్లన్న చిత్రపటాన్ని ఎంపిపి బిబి పాటిల్‌కు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపి బిబి పాటిల్ మాట్లాడుతూ కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, స్థానాచార్యులు మల్లేశంతోపాటు అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పెన్షన్ పెంచడం హర్షణీయం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మొగుల్ల ఐలయ్య యాదవ్

మిరుదొడ్డి, జూలై 23, మనం న్యూస్: దివ్యాంగులకు పెన్షన్ పెంచడం హర్షించదగ్గ విషయమని ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్‌డి స్కాలర్, తెరాస రాష్ట్ర నాయకులు మొగుల్ల ఐలయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ రూ. 3016 నుండి రూ. 4016లకు పెన్షన్ పెంచడం చాలా సంతోషకరమన్నారు. దివ్యాంగుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి సారించి దివ్యాంగుల ఉద్యోగాలలో రోస్టర్ పాయింట్లలో పది లోపల చేర్చాలని, అన్ని విభాగాలలో దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఎలాంటి పూచీకత్తు లేకుండా దివ్యాంగులకు రూ.10 లక్షల రుణాన్ని మంజూరు చేయాలని కోరారు. సీఎం కేసీఆర్‌కు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు..

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కొమురవెల్లి, జూలై 23, మనం న్యూస్: కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన కడమంచి కనకయ్య సతీమణి గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి గాంధీ ఆసుపత్రిలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కొమురవెల్లి గ్రామ సర్పంచ్ భర్త సార్ల కిష్టయ్య ఆదివారం రోజు బేడ బుడగ జంగాల కాలనీకి చెందిన కడమంచి కనకయ్య భార్య చంద్రవ్వ అంత్యక్రియల కొరకు మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సిలువేరి సిద్ధప్ప, ఎంపిటిసి భర్త కనకరాజ్, మల్లన్న ఆలయ మాజీ డైరెక్టర్ ముత్యం నర్సింలు గౌడ్, బేడ బుడగ జంగాల సంఘం అధ్యక్షులు తూర్పాటి ఐలయ్య, కడమంచి సాయినాథ్, తూర్పాటి మల్లేశం, కడమంచి రామయ్య, యాదగిరి, మల్లేశం, తిరుపతి, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల్లో అధిక నీరు నిల్వ ఉండకుండా చూడాలి

కొండపాక, జూలై 23, మనం న్యూస్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రైతులు పంట పొలాల్లో అధిక నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ప్రియదర్శిని సూచించారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ సూచించడంతో రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. పంట పొలాల్లో నీళ్లు లేకుండా చూడాలని, మురుగునీరు లేకుండా బయటకు పంపించే ఏర్పాటు చేసుకోవాలన్నారు. వర్షాలు ఇదేవిధంగా కురిస్తే మందులు పిచికారీ చేయకూడదన్నారు. అలాగే వర్షాలు తగ్గాక మొక్క ఎదుగుదల కోసం 25 కిలోల యూరియా 10 నుండి 15 కిలోల పొటాష్ వేసుకోవాలన్నారు. అధిక వర్షాలతో గడ్డిజాతి కలుపు ఎక్కువ పెరుగుతుందని, దీని నివారణ కోసం క్విజాలోపాస్ 400 ఎం.ఎల్ లీటర్ నీటికి పిచికారీ చేయాలన్నారు.

దున్నపోతుకు వినతిపత్రం ఇస్తూ కార్మికుల నిరసన

కొండపాక, జూలై 23, మనం న్యూస్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కొండపాకలో ఆదివారం దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ర్యాగల లక్ష్మణ్ మాట్లాడుతూ చట్టబద్ధమైన కోరికలతో సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీస వేతనం రూ.19 వేలు ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామపంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు

- నగర మేయర్ గుండు సుధారాణి
- 35 డివిజన్లో క్షేత్రస్థాయి పర్యటన

వరంగల్ టౌన్, జూలై 23, మనం న్యూస్: నీటి సరఫరా లో అంతరాయం కలుగకుండా చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బల్దియా పరిధిలోని 35 వ డివిజన్ లోగల సాయి గణేష్ కాలనీ ప్రాంతాలలో మేయర్ ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇంతకు ముందు కాలనీ లో పర్యటించే క్రమంలో తక్కువ పీడనం (ప్రెషర్)తో నీరు వస్తుందని కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ మేయర్ దష్టికి తీసుకురాగా స్పందించిన మేయర్ అధికారులను ఆదేశించి అక్కడ వాల్స్ ఏర్పాటు చేసి పీడనం పెంచి నీటి సరఫరా సక్రమంగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించి పూర్తి చేసిన నేపథ్యంలో ఆదివారం క్షేత్ర స్థాయిలో అట్టి ప్రాంతంలో పర్యటించిన దరిమిలా స్థానికులను కలిసిన క్రమంలో తమ సమస్య పరిష్కారం పట్ల ప్రత్యేక చొరవ చూపిన మేయర్‌కు, కార్పొరేటర్‌కు అట్టి ప్రాంత వాసులు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా రోడ్డు వేయించాలని అక్కడి కాలనీ వాసులు మేయర్ ను కోరగా రోడ్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అక్కడే ఉన్న నాలా ను పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ అట్టి నాలా ను పూర్తి స్థాయి లో డీ సిల్టింగ్ చేయించాలని ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, సిఎంహెచ్ఓ డా రాజేష్, డిఈ రవికిరణ్, ఏఈ హబీబ్, శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డితో పాటు స్థానికులు పోలేపాక నరేందర్, సొతాకారి నరేష్, వకోడే మధు, మచ్చ ప్రశాంతి, సంగోజు ఝాన్సీ, సింగసాని శరత్, పన్నీరు ఉమారాణి పాల్గొన్నారు.

ధ్వంసమైన రహదారులకు మరమ్మత్తులు చేయాలని యూత్ కాంగ్రెస్ ధర్నా

కాటారం, జూలై 23, మనం న్యూస్ : కాటారం మండలంలోని ధన్వాడ నుండి శంకరంపల్లి వరకు గల రహదారి భారీ గుంతలు పడి వంశమైన రహదారిని మరమ్మత్తు చేయాలని కాటారం యూత్ కాంగ్రెస్ నాయకులు చీమల సందీప్ ఆధ్వర్యంలో ఆదివారం ధన్వాడ శంకరంపల్లి రహదారిపై ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా శంకరంపల్లి గ్రామ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆర్ఎంపీ అధికారులు ధ్వంసమైన రోడ్ల మరమ్మత్తుల విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నడి రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వివిధ వాహనాలు పగలు, రాత్రి దిగబడిపోయిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ధన్వాడ నుండి శంకరంపల్లి వరకు గల రహదారిపై ఎటు చూసినా భారీ గుంతలు ఉన్నాయని, ఈ దారిలో ప్రయాణించాలంటే ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ధ్వంసమైన రహదారులకు మరమ్మత్తులు చేయాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

బోనాలు నిర్వహిస్తున్న కుటుంబాలను సన్మానించిన ఆర్ఎంపీ

వెంకటూపురం నుగూరు, జూలై 23, మనం న్యూస్ : సుదూర ప్రాంతమైన హైదరాబాదులో నివసిస్తూ మారుమూల ప్రాంతంలో శ్రావణ బోనాలు నిర్వహిస్తున్న ఆవుల సత్యనారాయణ, రాజనాల జగన్ కుటుంబ సభ్యులను అభినందిస్తూ వెంకటాపురానికి చెందిన స్థానిక ఆర్ఎంపి వైద్యుడు పిల్లల జయసింహ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం పిఏసిఎస్ సెక్రటరీ రాజమహేంద్రవరపు సత్యనారాయణ నామన సూరిబాబు జాపతి శ్యాంసుందర్ కొండూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసిన ఏసీపీ

వరంగల్, జులై 23, మనం న్యూస్ : హైదరాబాద్ మాదాపూర్ ఏసిపి గా నూతనంగా భాద్యతలు తీసుకున్న శ్రీనివాస్ పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మా రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏసిపికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీ పి కరుణాకర్

భూపాలపల్లి, జూలై 23, మనం న్యూస్: ప్రజలకు పోలీసు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, బాధితులకు మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఎస్పీ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీగా చార్జి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఎస్ఐ మొదలుకుని జిల్లా పోలీస్ అధికారుల వరకు అందుబాటులో ఉంటారని, పోలీస్ స్టేషనులకు న్యాయం కోసం వచ్చే బాధితులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ఎస్పీ సూచించారు. బాధితులకు, పేదలకు అండగా ఉండేందుకు పోలీసు వ్యవస్థ ఉందని, చట్ట పరిధిలో బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పి కరుణాకర్ అన్నారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కషి చేస్తామని, వామపక్ష తీవ్రవాదంతో పాటు, అసాంఘిక కార్యకాలపాలపై ఉక్కు పాదం మోపుతామని ఎస్పి హెచ్చరించారు. అనంతరం జిల్లా పోలీస్ పోలిసు అధికారులు సిబ్బంది, నూతన ఎస్పీని కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ. రాములు, కాటారం డిఎస్పి జి. రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సూరవీడులో ఘనంగా శ్రావణం బోనాలు

వెంకటాపురం నుగూరు, జూలై 23, మనం న్యూస్ : మండల పరిధిలోని సూరవీడు గ్రామంలో శ్రావణం బోనాలు ఆదివారం నాడు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద ఈ బోనాల కార్యక్రమం భారీ భర్త జన సందోహం కోలాహలంగా సాగింది. గ్రామంలోని రాంబర్కి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద సందడి నెలకొన్నది. సురవీడు గ్రామానికి చెందిన రామ్ బర్కి ఆడపడుచుల ఆధ్వర్యంలో ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారము నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల కార్యక్రమం చేపట్టారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ తమ గ్రామంలోని గ్రామ దేవతకు శ్రావణం బోనాలు సమర్పించడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తోంది. గతంలో ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మంత్రుల వద్ద ఓఎస్డిగా పనిచేసిన ఆవుల సత్యనారాయణ కుటుంబం, రాజనాల వారి కుటుంబం ఆధ్వర్యంలో పాటు, పిల్లల జయసింహ లీలారాణిల ఆధ్వర్యంలో ఈ బోనాల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారి పూనకాలు డప్పు వాయిద్యాల నడుమ భారీ ఊరేగింపు మధ్య శ్రావణం బోనాలు ఘనంగా గ్రామంలో నిర్వహించారు. శ్రావణం ప్రథమ బోనాల సందర్భంగా గ్రామంలోని ఆడపడుచులంతా ఈ బోనాల కార్యక్రమంలో అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. తమ ఇళ్ల నుంచి బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా ముత్యాలమ్మ అమ్మవారి వద్దకు డప్పు వాయిద్యాల నడుమ పూనకాలతో అక్కడికి చేరుకొని తమ మొక్కులను భక్తులు చెల్లించుకున్నారు. ప్రతి ఏడాది సురవీడు గ్రామంలో శ్రావణ మాసంలో ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలను సమర్పించుకోవడం గత కొంతకాలంగా ఆనవాయితీగా వస్తోంది. రాంబర్కి కుటుంబానికి చెందిన ఆడపడుచులు ఈ కార్యక్రమంలో ముందుగా నిలుస్తూ బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆవుల సత్యనారాయణ హేమలత దంపతులు, రాజనాల జగన్ కుమారి దంపతులు ప్రధానంగా ఈ బోనాల వేడుకను నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. బోనాల సందర్భంగా వేటపోతులను కోసి చుట్టుపక్కల వారితో పాటు గ్రామస్తులు తమ బంధువులకు భోజనాలు పెట్టడం ఇక్కడ సాంప్రదాయంగా ఉన్నది. ఈ బోనాల సందర్భంగా ఆదివారం నాడు సూరవీడు గ్రామంలో సందడి నెలకొన్నది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట గ్రామస్తులతో పాటు సమీప ప్రాంతాలకు చెందిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు విశేషంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆవుల సత్యనారాయణ కుమారుడు, సినీ హీరో కిరణ్ సైతం హాజరయ్యారు.

విద్యార్థుల ఆరోగ్యానికి కేసీఆర్ భరోసా

- కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినా బిఆర్ఎస్వీ నాయకులు
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్చార్జి లకావత చిరంజీవి

స్టేషన్ ఘన్పూర్, జూలై 23, మనం న్యూస్ : స్టేషన్ ఘనపూర్ ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వసతి గహాలతో పాటు గురుకులాల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు చెల్లించాల్సిన మెస్ (డైట్) చార్జీలను 26 శాతం పెంచినందుకు ఘనపూర్ మండల కేంద్రంలోని బిసి బాలుర వసతి గహం విద్యార్థులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశామని భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత చిరంజీవి నాయక్, మండల అధ్యక్షుడు బోంకూరి వశ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో, గురుకు లాల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజన అందించడంతో పాటు డైట్ చార్జీలను పెంచారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కషి చేస్తున్నారని, రాష్ట్రంలో హాస్టళ్ళలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం సన్న బియ్యంతో అన్నం పెడుతూ వారికి నాణ్యమైన విద్యతో పాటు చక్కటి భోజనాన్ని కూడా ఇప్పటికే అందిస్తున్నారని, విద్యార్థులకు మరింత గొప్పగా భోజన వసతులను కల్పించేందుకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచారని అన్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ వెల్ఫేర్ శాఖలతో పాటు మాడల్ స్కూల్, గిరిజన ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల, గురుకులాల్లో 3,214 హాస్టళ్లలో చదువుతున్న 7.5 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్వీ నాయకులు, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకు ఘన సన్మానం

మల్హార్, జూలై 23, మనం న్యూస్: మహనీయుల జన్మస్థలాల సందర్శనలో భాగంగా లండన్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మ్యూజియంను సందర్శించి తిరిగి వచ్చిన పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు నాయకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం మంథనిలోని రాజగహలో భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు పుట్ట మధును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల సంపత్, మున్నూరు కాపు సంఘం మల్హార్ మండల అధ్యక్షులు భాద్రపు సమ్మయ్య, రుద్రారం గ్రామ సర్పంచ్ పగడాల ధనలక్ష్మీ నారాయణ, నాయకులు రాముడి గట్టయ్య, అర్ని సత్యనారాయణ, మీసాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇవ్వాలి

- కలెక్టరేట్ ముట్టడికి తరలిరావాలని పిలుపు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్

పెద్దపల్లి, జూలై 23, (మనం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి పేద వాడికి డబుల్ బెడ్‌రూంలు ఇస్తానని ప్రకటించి, అధికారంలోకి రాగానే వాటిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. లబ్దిదారుల ఎంపిక జరిగినా ఇంత వరకు ఇళ్లను కేటాయింలేదని మండిపడ్డారు. ప్రతి పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఎనిమిదేళ్లుగా రాష్ట్రంలో ఎంతమందికి నూతన రెషన్ కార్డులు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. సోమవారం జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కటకం మృత్యుంజయం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్గాల ప్రదీప్‌కుమార్ హాజరు కానున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్‌రావు, రాజం మహంత క్రిష్ణ, మేకల శ్రీనివాస్, మందల సంపత్‌రెడ్డి, పోల్సాని సంపత్‌రావు, ఒళ్లే తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, వేణుగౌడ్, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి మత్స్యకార్మికునికి గుర్తింపు కార్డుల పంపిణీ

- జిల్లా మత్స్యశాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య

పెద్దపల్లి, జూలై 23, (మనం ప్రతినిధి): పట్టణంలోని మత్స్యకార్మికులకు ఆదివారం పెద్దమ్మతల్లి దేవాలయంలో మత్సపారిశ్రామిక సహకారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా మత్స్యశాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు అందే విధంగా కృషి చేస్తానన్నారు. అదే విధంగా ప్రతి గ్రామ మత్స్యశాఖ అధ్యక్షులు పెద్దపల్లి జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూతగడ్డ శ్రీనివాస్, డైరెక్టర్స్, మాటం నర్సింగం, శంకర్, వేల్పుల రాజేశం, తిరుపతి, గట్టయ్య, సతీష్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి ఔదార్యం..

- దాచుకున్న పాకెట్ మనీని నిరుపేద విద్యార్థుల కోసం వితరణ
- వాల్మీకి ఆవాసానికి రూ.50 వేలు అందించిన సాయిశ్రీహిత

జగిత్యాల ప్రతినిధి, జులై 23(మనం న్యూస్): అమ్మ, నాన్నలు తమకు ఇచ్చే పాకెట్ మనీని సొంత అవసరాల కోసం ఖర్చు చేసుకుని ఆనందం పొందే పిల్లలున్న ఈరోజుల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న చిన్నారి తోటి వారికి సహాయ పడడంలోనే ఆనందం ఉందనే గొప్ప ఆలోచన చేసింది. తనకు ఇంట్లో తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీని ఖర్చు చేయకుండా పొదుపు చేసి 50వేల రూపాయలను వాల్మీకి ఆవాసానికి విరాళంగా ఇచ్చి ఉదారతను చాటుకుంది. జగిత్యాల పట్టణానికి చెందిన గుండు రామకృష్ణ మండలంలోని పోరండ్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తుండగా, ప్రణవి జ్యుడిషరీ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగిని. వారి కూతురు సాయి శ్రీహిత ఎనిమిదవ తరగతి చదువుతోంది. తన పుట్టినరోజు సందర్భంగా గ్రామీణ, నిరుపేద విద్యార్థులు చదువుకునే వాల్మీకి ఆవాసానికి చేయూతలందించాలని ఆ బాలిక సంకల్పించింది. ఆదివారం తన పుట్టిన రోజును ఆవాసం పిల్లల మధ్య సంతోషంగా జరుపుకున్న చిన్నారి ఆవాస నూతన భవన నిర్మాణానికి యాభై వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందిం చింది. సాయి శ్రీహిత జన్మదినాన్ని పురస్కరించుకొని పొదుపు చేసిన ప్యాకెట్ మనీని ఆవాసానికి అందించడం పట్ల పలువురు ఆ చిన్నారి సేవ తత్పరతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆవాస సహ కోశాధికారి ఎలగందుల కైలాసం, ఆవాస సభ్యులు ఎన్నమనేని అశోక్ రావు, చిత్తారి మధుకర్, ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం పాల్గొన్నారు.

భారీ వర్షంతో పత్తి, కంది పంటలకు తీవ్ర నష్టం

- వికారాబాద్ జిల్లాలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు
- వారం రోజుల్లోనే 160 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- జిల్లాలో 200 చెరువుల్లో నిండిన నీరు పలు చెరువులకు గండ్లు

వికారాబాద్, జూలై 23, మనం ప్రతినిధి: అల్పపీడన ప్రభావంతో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం భారీ వర్షం కురిసింది. గత నాలుగు రోజులుగా జిల్లాల్లో భారీ వర్షం కురవడంతో సాగులో ఉన్న ఖరీఫ్ పంటలకు నష్టం కలుగుతోంది. జిల్లాలో ఎక్కువగా పత్తి ,కంది ప్రధాన పంటలుగా రైతులు సాగు చేస్తుండగా పెసర,మినుము తదితర పంటలను మిశ్రమ పంటలుగా రైతులు సాగు చేస్తున్నారు. పత్తి, కంది పంటలను ఈసారి సీజన్ ప్రారంభంలో వర్షాభావం వల్ల ఆలస్యంగా రైతులు వెతుకున్నారు .అయితే ప్రస్తుతం నెల రోజుల దశలో ఉన్న కంది ,పత్తి పంటలు అధిక వర్షాల వల్ల నీటి ముంపుకు గురైన మురుగునీరు నిల్వ ఉన్న పొలాల్లోని పత్తి, ,కంది పంటలకు నష్టం తీవ్రత అధికంగా జరిగింది. ఆదివారం కురిసిన భారీ వర్షం వల్ల నష్టం తీవ్రతం మరింత పెరిగింది. రైతులు పంటలను పురుగుల భారీ నుంచి సంరక్షించుకునేందుకు మందులు పిచికారి చేయగా వర్షాలతో మందులు పిచికారి చేసేందుకు పెట్టిన పెట్టుబడులు కూడా వృధాగా మారుతున్నాయి. వికారాబాద్ జిల్లాలో గురువారం నుంచి ఆదివారం వరకు నాలుగు రోజుల్లోనే 160 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదు కావడం గమనార్హం. శని, ఆదివారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సగటున 40 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, శుక్రవారం 81.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. ప్రస్తుత జూలై నెలలో గత 20 రోజుల్లో 140 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయితే కేవలం వారం రోజుల్లోనే మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదు కావడం గమనార్హం. భారీ వర్షాలతో జిల్లాలోని చెరువులు కుంటల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. జిల్లాలోని తాండూరు వికారాబాద్ ప్రధాన రహదారి పై భారీ వర్షాల కారణంగా వరద నీరు పలుచోట్ల ప్రవహించింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో నుంచి కర్ణాటక వైపు జిల్లాలోని వికారాబాద్, ధారూరు, పెద్దముల్, తాండూరు, యాలాల,బషీరాబాద్ మండలాల మీదుగా ప్రవహించే కాగ్నానది ఉప్పొంగి పరవహించింది. ప్రాంతాల్లోని పంట పొలాలకు నష్టం కలిగింది. కంది, పత్తి తదితర సాగు చేస్తున్న పంటలకు భారీ వర్షం నీరు వచ్చి నష్టం కలిగిందని రైతులు అన్నారు. వికారాబాద్ జిల్లా కోటపల్లి మధ్యతరహా ప్రాజెక్టులోకి భారీగా వరధ నీరు చేరింది. 24 అడుగులకు (ఫీట్లకు) గాను 18 అడుగులకు పైగా వరద నీరు చేరింది. అలాగే జిల్లాలోని ధారుర్ మండలం సర్సన్ పల్లి ప్రాజెక్టు, మర్పల్లి మండలం కొంశెట్టిపల్లి ప్రాజెక్టు, మోమిన్పెట్ మండలం నంది వాగు ప్రాజెక్టు, తాండూర్ మండలం శ్రీరాముల వారి ప్రాజెక్టు, యాలాల మండలం శివసాగర్ ప్రాజెక్టు, జుట్టుపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. అయితే జిల్లాలో వరి నాట్లు వేసే రైతులకు వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షం వల్ల మేలు కలిగినట్లయినది. వికారాబాద్ జిల్లాలో 1145 చెరువులు, కుంటలు ఉండగా గత వారం రోజులకు పైగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లాలో ఇప్పటికే 200 కు పైగా చెరువులు పొంగిపొర్లుతున్నాయని వికారాబాద్ జిల్లా నీటిపారుదల శాఖ ఈ సుందర్ నాయక్ తెలిపారు. కాగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల పలు చెరువులకు గండ్లు కూడా పడ్డాయి. బషీరాబాద్ మండలం అల్లాపూర్ బీచ్ చెరువుకు గండి పడింది.

కేంద్ర సర్కార్ దుర్మార్గ చర్య

ఎల్బీనగర్ జూలై 23 (మనం న్యూస్): అఖిల భారత విద్యార్థి సమైక్య హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్ సంఘటనను వ్యతిరేకిస్తూ హిమాయత్ నగర్ వై-జంక్షన్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చైతన్య యాదవ్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జాతుల మధ్య ఘర్షణను నిలువరించడంలో విఫలమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు తెగల మధ్య ఘర్షణ నెలకొల్పి ఓట్ల రాజకీయం చేస్తున్నారని అన్నారు. దాదాపు మూడు నెలల నుండి మణిపూర్ రాష్ట్రంలో మైతి, కూకీ జాతుల మధ్యలో ఘర్షణ జరుగుతున్నదని ఆ ఘర్షణలను నిలువరించడంలో మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విఫలమైందని ఆ ఘర్షణలను రాజకీయాల కోసం బీజేపీ ఉపయోగించుకుంటున్నారు. అదేవిధంగా ఈమధ్య కుకి తెగకు చెందిన ముగ్గురు మహిళలను బహిరంగ ప్రదేశాలలో నగ్నంగా ఊరేగించి వారిని సామూహిక అత్యాచారం చేశారని వారిపై ఇప్పటికీ ఏ చర్యలు తీసుకోలేదని అత్యాచారం చేసిన వారిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఘర్షణ వాతావరణం నిలువరించాలని శాంతి నెలకొల్పాలని అన్నారు. మణిపూర్ బాధిత ప్రజలకు అండగా ఏఐఎస్ఎఫ్ ఉంటుందని వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కాంపల్లి కళ్యాణ్, నాయకులు శివ, అనిల్ మరియు గ్యార పవన్ పాల్గొనడం జరిగింది.

నాలా పనులు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు

- డివిజన్ అభివృద్ధికి కృషి: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ఎల్బీనగర్ జూలై 23 (మనం న్యూస్) : మహేశ్వరం నియోజకవర్గం ఆర్కె పురం డివిజన్ అల్కాపురి రోడ్ నెంబర్-18 (మసీద్ ఎదురుగా) యూజీడిపైప్‌లైన్, ఈస్ట్ యాదవ నగర్ లలోనాలా పనులు శాశ్వత పరిష్కార దిశగా పరిష్కారం చూపుతున్నట్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. శనివారం డివిజన్లో రూ .40 లక్షలతో చేపట్టే డైనేజీ ఆర్‌సీసీలైన్ అభివృద్ధి పనులకు మంత్రి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈస్ట్ యాదవ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం వర్షపు నీరు పోయేలా నాళాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని,మహేశ్వరం నియోజకవర్గంలో 130 కోట్లతో నాళాల అభివృద్ధి కి కృషి చేస్తున్నారని తెలిపారు. స్థానికంగా నెలకొన్న సమస్యను పరిష్కరించటానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీలు దయనంద్, యెగ్గే మల్లేశం, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, జోనల్ కమిషనర్ పంకజ, మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ,డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, రామాచారీ, సాజీద్, గొడుగు శ్రీనివాస్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, లింగస్వామి గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్, కొండ్ర శ్రీనివాస్, శ్యాం గుప్త, యాదవ రెడ్డి, వెంకటేష్ గౌడ్, తాడేపల్లి వెంకటేశం గుప్తా, ప్రొద్దుటూరు శ్రీనివాస్ గుప్తా, జగిని రమేష్ గుప్తా, పటేల్ సునీత రెడ్డి, శైలజ, స్వప్న, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ జూలై 23 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, సమక్షంలో వికారాబాద్ మండల పరిధిలోని అత్వెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ మాజీ వార్డు సభ్యులు పాండు నాయకులు లక్ష్మారెడ్డి, ప్రశాంత్ మరియు బీజేపీ సీనియర్ నాయకులు విశ్వనాథం వారి అనుచరులు 25 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ... వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగ సందర్భంగా చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవ్ నగర్ కాలనీ నందు బోనం ఎత్తుకున్న చిన్నారి

- ఎల్బీనగర్ (మనం న్యూస్)

జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- డా. వెంకటరమణారెడ్డి

ఎల్బీనగర్ జూలై 23 (మనం న్యూస్): విధి నిర్వహణలో జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల కొద్దిగా అశ్రద్ధ వహిస్తారని, సమయానికి ఆహారం తీసుకొని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఓమ్ని హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్. వెంకట్ రమణారెడ్డి, డాక్టర్. గౌతమ్ రెడ్డి, డాక్టర్. సందీప్ రెడ్డిలు అన్నారు. శనివారము దిల్సుఖ్నగర్, ఎల్బీనగర్ జోన్ లకు సంబంధించిన జర్నలిస్టులకు ప్రమాద బీమా పాలసీలను అందజేశారు. వారు మాట్లాడుతూ ఆరోగ్యం ఉంటేనే ఏదైనా చేయగలమని, సాధించవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ ఏడాది కూడా జర్నలిస్టుల ప్రమాధ బీమా పాలసీల రెన్యూవల్ ప్రీమియం ను అక్షరాల రెండున్నర లక్షల రూపాయల ప్రీమియంను ప్రముఖ టాటా ఇన్సూరెన్స్ సంస్థ కు అందజేయడం జరిగింది అని అన్నారు. అనంతరం జర్నలిస్టులు మాట్లాడుతూ గడిచిన 07 సంవత్సరాలుగా దిల్ సుఖ్ నగర్ జోన్, ఎల్బీనగర్ జోన్‌లకు సంబంధించిన వారే కాకుండా ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురి జర్నలిస్టులకు ప్రమాధ బీమా పాలసీలు అందజేస్తున్న కొత్తపేట ఓమ్ని హాస్పిటల్ యాజమాన్యానికి యావత్ జర్నలిస్టుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కటకం సుభాష్, మేకల సత్యనారాయణ, చిత్రం సైదులు, ఓరుగంటి నాగరాజు, అశోక్ గౌడ్, నాగరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైశ్య కమిషన్ ఏర్పాటు చేయాలి

- వైశ్య వికాస వేదిక డిమాండ్

ఎల్బీనగర్, జూలై 23 (మనం న్యూస్): వైశ్య కమిషన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్‌లో ఏబిసిడి కేటగిరీలు చేయాలని వైశ్య వికాస వేదిక డిమాండ్ చేసింది. నేడు వేదిక వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ లయన్ కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో వైశ్యులు- ఆత్మగౌరవం హక్కుల సాధనశ అంశంపై చర్చ గోష్ఠి జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 300 మందికిపైగా జర్నలిస్టులు, టీచర్లు, అడ్వకేట్లు హాజరై ఈ గోష్ఠిలో వైశ్యుల ఆత్మగౌరవం, హక్కులు, రాజకీయ వాటాలు తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగదీశ్వర్ గోష్ఠికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ అధ్యక్షురాలు ఉప్పల శారద, ప్రధాన కార్యదర్శి కాచం సుష్మ, కోశాధికారి కల్వ సుజాత అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మేధోవధనం జరిగింది. వైశ్యుల ఆత్మగౌరవ గౌరవం కోసం సభఏడు తీర్మానాలను ఆమోదించింది. 1.వైశ్య కమిషన్ ఏర్పాటు, 2.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వర్గీకరణ, 3.జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా, 4.వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు 5.వైశ్య విద్యార్థుల కోసం ప్రత్యేక విదేశీ విద్యానిధి పథకం ఏర్పాటు, 6.వైశ్య బంధు పథకం 7.వైశ్యుల జనసంఖ్య ఆర్థిక సామాజిక స్థితిగతులపై సమగ్ర కుటుంబ సర్వే లోని వివరాలు ప్రకటించాలన్న తీర్మానాలను సభ్యుల హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ అంశాలపై తదుపరి కార్యాచరణను రెండు వారాల్లో ప్రకటిస్తామని కాచం సత్యనారాయణ గుప్త తెలిపారు కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక ట్రస్టు సభ్యులు నెలంట్టి మధు.నంగునూరు రమేష్, వనపర్తి కిషన్ గుప్తా.కాచం సాయి, బల్లు చంద్రప్రకాష్, పబ్బ శ్రీనివాస్, బుక్కా ఈశ్వరయ్య, కొడుమూరి దయాకర్, మేడం బాలకృష్ణ, కేవీ ప్రతాప్, ప్రేమ్ గాంధీ. మాశెట్టి అనంత రాములు కాచం శేఖరే. వందనపు అర్థం శ్రీనివాస్ కురా రమేష్ రాంబాబు కాచం శ్రీనివాస్. కొత్త రవి. చందుగుప్తా. సూరిశెట్టి సురేష్. రమేష్. రాజు దాచేపల్లి రమేష్త.దితరులు పాల్గొన్నారు.

ఘనంగా దాశరథి, సినారె జయంతి వేడుకలు

- సజావుగా సాగిన అష్టావధానం
- కొనసాగిన కవిసమ్మేళనం

కోడంగల్ జులై 23 మనం న్యూస్ : అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక కోడంగల్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం రోజు కోడంగల్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ సాహితీ యోధులు, నవయుగ వైతాళికులు దాశరథి మరియు సినారె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు, వక్తలు గా హాజరైన శ్రీ డా'జి.చెన్నకేశవ రెడ్డి,మరియు పోలే విశ్వనాథం లు మాట్లాడుతూ, దాశరథి మరియు సినారెలు తెలుగు సాహిత్యానికి, తెలుగు భాషాభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియాడారు.నాటి నిజాం నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా తన కలం, గళం ద్వారా యావత్ తెలంగాణ ప్రజానీకాన్నీ తట్టి లేపిన నవయుగ వైతాళికుడు దాశరథి యని,తెలంగాణ ప్రాంతం నుంచి మొట్టమొదటగా జ్ఞానపీఠ్ అవార్డు పొందిన జ్ఞాన యోధుడు సినారె యని కొనియాడారు. అనంతరం ప్రముఖ శతావధానిడా' మలుగ అంజయ్య సమక్షంలో జరిగిన అష్టావధానం కార్యక్రమంలో ప్రృచ్ఛకులు ప్రశ్నలకు అవధాని అంజయ్య సమాధానాలతో సభలోని వారు చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. అనంతరం జరిగిన కవిసమ్మేళనంలో కవులు తమ కవిత్వాలను వినిపించారు.అనంతరం పలువురు కవులు, రచయితలు, విద్యార్థినిలు రాసిన పుస్తకాలు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కోడంగల్ మండల ఎంపిపి ముద్దప్ప దేశ్ ముఖ్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా'రాజారాం, అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక వ్యవస్థాపకులు దోరవేటి చెన్నయ్య,గౌరవ అధ్యక్షులు బిపి నర్సిములు గుప్త, ప్రధాన కార్యదర్శి టి.ఆశీర్వాదం, తూర్పు మల్లారెడ్డి, గంటా మనోహర్ రెడ్డి,తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, కవులు రచయితలు వడిచర్ల సత్యం, వెన్నెల సత్యం మాసని వెంకటయ్య, అంజిలప్ప, తెలుగు భాషాభిమానులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, బత్తుల మల్లయ్య, పండరీ, శీలాదేవి, పద్మ, మంజుల,తదితరులు పాల్గొన్నారు

వాగులో గల్లంతైన వ్యక్తి.. శవంగా లభ్యం..!

- మూడో రోజు లభించిన పెంటప్ప ఆచూకీ
- బండల వాగులో గుర్తింపు, విషాదం

తాండూరు జూలై 23 మనం న్యూస్ : వాగు దాటుతుండగా ఒక వ్యక్తి గల్లంతైన సంగతిని తెలిసిందే ఆ వ్యక్తి ఆచూకీ ఆదివారం ఉదయం వ్యక్తి శవం ఆచూకీ లభించింది. తాండూరు మండలం సంగెంకలాన్. గ్రామానికి చెందిన బొక్తంపల్లి పెంటప్ప(48) శుక్రవారం ఉదయం కర్ణాటక రాష్ట్రం షాపూర్‌లో బందువుల అంత్యక్రియల కోసం సుమారు 30తో కలిసి వెళ్లారు. అంత్యక్రియలు ముగించుకుని సాయంత్రం తరువాత గ్రామానికి తిరిగి వచ్చారు. అయితే గ్రామ సమీపంలోకి రాగానే భారీవర్షాలకారణంగా వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో అందరు అక్కడే ఉన్న ఓ కల్లు దుకాణం వద్ద కూర్చున్నారు. కొద్దిసేపటి తరువాత పెంటప్ప గ్రామంలోకి వెళ్లేందుకు వాగు దాటే ప్రయత్నం చేశాడు. అటు వైపు, ఇటు వైపు ఉన్న గ్రామస్తులు వద్దని వారించిన పెంటప్ప వినకుండా ముందుకు సాగారు. కొద్ది దూరం వెళ్లాక వాగు ఉధృత ప్రవాహానికి పెంటప్ప కొట్టుకుపోయారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమచారం అందించారు. పెంటప్ప కొట్టుకుపోయిన వాగు గుండా గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టారు.. రెండు రోజుల పాటు గాలింపు చర్యలు చేపట్టడంతో ఆదివారం ఉదయం సంఘం రైల్వే బ్రిడ్జ్ సమీపంలో పెంటప్ప మృతదేహాన్ని గుర్తించారు దీంతో మృతి దేహాన్ని బయటికి తీసే చర్యలు చేపట్టారు. చివరి చూపు కోసం పోలీసులు ప్రయత్నాలు చేయడంతో చివరకు పెంటప్ప మృతదేహం లభించడంతో గ్రామస్తులు కుటుంబీకులు శోక సముద్రంలో మునిగారు పెంటప్పకు భార్య అమృతమ్మ, ఇద్దరు కూతుళ్లు, ఓ కుమారుడు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఆత్మీయంగా సాగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

యాలాల్, జూలై 23 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా యాలాల మండలం అగ్గనూరు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 2001 2002 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అగ్గనూరు రైతు వేదికలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అగ్గనూరు సర్పంచ్ భీమప్ప మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను, తమకు బోధించిన ఉపాధ్యాయులను మరచిపోకుండా గుర్తుంచుకొని ఒకే వేదికపైకి వచ్చి ఈ విధంగా ఒకరినొకరు పరస్పరం గౌరవించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల శుభాశీస్సులు విద్యార్థులపై ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. విద్యార్థులు ఎంతో గొప్ప పదవులను ఉద్యోగాలను పొంది కూడా వారి అమూల్య సమయాన్ని ఇలాంటి కార్యక్రమాలకు వెచ్చించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గరివప్ప, విద్యా కమిటీ చైర్మన్ వెంకటయ్య, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంతకాలం...ఆగాలో...!

- రైతుబంధు కోసం పడిగాపులు
- ఐదు ఎకరాల పైన ఉన్నవారికి అందేది ఎప్పుడో
- వానకాలం సీజన్ మొదలైన అందని ప్రభుత్వ పెట్టుబడి సహాయం
- సర్కార్ తీరుపట్ల అన్నదాతల్లో పెరుగుతున్న అసహనం
- జిల్లాలో మొత్తం రైతులు 2.89.256 మంది
- ఇప్పటివరకు 2.50.700 రైతుల ఖాతాలలో జమా
- ఇంకా అందాల్సిన అన్నదాతల సంఖ్య 38.485
- పెండింగ్‌లోనే రూ. 95.54 కోట్ల నిధులు

సూర్యాపేట, జూలై 23 మనం ప్రతినిధి : రైతులకు పంట పెట్టుబడి సహాయం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు కోసం అన్నదాతలు ఎదురుచూడక తప్పడంలేదు..... ఇప్పటికి వరకు 5 ఎకరాల లోపు ఉన్న అన్నదాతలకే సర్కార్ రైతుబంధు సాయం అందింది.... ఐదు ఎకరాల కన్నా ఎక్కువ ఉన్న రైతులకు ఇప్పటివరకు వారి ఖాతాలలో డబ్బు జమా కాలేదు..... దీంతో వీరంతా పంట పెట్టుబడి సాయం కొరకు నిరీక్షిస్తున్నారు..... రైతుబంధు వానకాలం, గత యాసంగి సీజన్‌ల పంటలకు కలిపి రూ. 10వేల పెట్టుబడి సాయం అందిస్తున్న ప్రభుత్వం ఇప్పటికే రైతుల ఖాతలో జమ చేయాల్సి ఉంది..... కానీ నేటివరకు సర్కార్ నుండి సాయం అందకపోవడంతో రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు..... ఈ సీజన్‌లో రావాల్సి పెట్టుబడి సాయం రేపుమాపు అంటు ప్రభుత్వం కాలం వెళ్లదిస్తుంది..... దీనికి కారణం రాష్ట్ర ఖజానాలో పైకంలేకపోవడం, ఆర్థిక శాఖ నుండి ట్రెజరీకి నిధులు సమకూర్చకపోవడంతో ఈ పథకం ముందుకు సాగటంలేదని విమర్శలు రైతుల నుండి పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి..... 2018 ముందస్తు ఎన్నికల ముందు ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుబంధు పథకాన్ని ప్రారంభించింది..... మొదట్లో ఎకరానికి రూ.4 వేలను అందిస్తామన్న సర్కార్, ఆతర్వాత రూ.5వేలను చేసిన విషయం తెలిసిందే..... 2020 తర్వాత 5 నుండి 10 ఎకరాల మధ్యనున్న రైతులకు ప్రాధాన్యత తగ్గిస్తు వస్తుంది..... 10 ఎకరాలకు పైబడి ఉన్న అన్నదాతలు ప్రతి సారి ఒకటి రెండు నెలలు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది..... అంతేకాకుండా జూన్ 20 తేది నాటికి పాస్ పుస్తకాలు ఉన్నవారికి రిజిస్ట్రేషన్ పూర్తైన రైతుల వివరాలు, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన రైతులకు బంధును ప్రభుత్వం సాయం అందిచింది..... ఎకరం మొదలుకొని 4.5 ఎకరాలు ఉన్న రైతులకు జూన్ 26 నుండి రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం ప్రారంభించింది..... ఇదిలా ఉండగా సూర్యాపేట జిల్లా విషయానికి వస్తే మొత్తం రైతుల సంఖ్య 2.89.256 మంది ఉండగా ఇప్పటివరకు 2.50.700 మందికి మాత్రమే రైతుల ఖాతలో సర్కార్ రైతు బంధు సాయం కింద డబ్బును జమచేసింది..... వీరంతా 5 ఎకరాల లోపు ఉన్నవారే కావడం గమనార్హం..... ఇంకా జిల్లాలో 38.488 మంది అన్నదాతలు పంటపెట్టుబడి కోసం ఎదురుచూస్తు వస్తున్నారు.....

అయితే వ్యవసాయ అధికారులు మాత్రం ఇంకా అందాల్సి ఉన్న అన్నదాతలకు రైతుబంధు సాహాయం విషయంలో ఆందోళన చెందాల్సిన పని లేదని, తప్పకుండా రైతుల ఖాతలో త్వరలో పంట పెట్టుబడి డబ్బులను ప్రభుత్వం జమ చేస్తుందని చెబుతూ వస్తున్నారు.

ఇంకా జమకాని రూ. 95.54 కోట్లు

జిల్లాలో రైతుబంధు సాయం కోసం 38.488 మంది రైతుల ఖాతలో రూ. 95.54 కోట్లు జమకావాల్సి ఉన్నది..... ఇప్పటికే ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లాలోని 50 వేల ఎకరాల పై చిలుకు పంట పొలాల్లో వరి నాట్లు వేశారు.... అయితే విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే పంట పట్టుబడి కొరకు కర్షకులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది..... ఇప్పటికే జిల్లాలో ఎప్రిల్ ఆకాల వర్షానికి 5300 ఎకరాల పంట నష్టం జరిగింది..... దీనికి సంబంధించి రూ.5.30 కోట్లు పంట నష్టం అంచనా వేసి వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు..... నష్టపోయిన రైతులకు నేటికి ఆ సాయం అందక ఎదురు చూస్తున్నారు..... ఇప్పుడేమో రైతుబంధును పెట్టుబడి కూడా అందకపోవడంతో దిక్కు తోచని స్థితిలో అన్నదాతలు లబోదిబో మంటున్నారు.... ....ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు అందాల్సిన పంట సాయంతో పాటు, పంట నష్టాన్ని కూడా ఇవ్వాలని కర్షకులు వేడుకుంటున్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

మునుగోడు, జూలై 23 (మనం న్యూస్) : తులా రం గ్రామనికి చెందిన బిఆర్ ఎస్, బిజెపి పార్టీల నుండి తమ సొంత గూడు అయిన కాంగ్రెస్ పార్టిలోకి మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఇంచార్జి చలమల్ల కృష్ణారెడ్డి గారి ఆధ్వర్యంలో జాయిన్ అయ్యారు బీజేపీ యువ నాయకులు వీరమల్ల రాజు గౌడ్ గుజ్జ ప్రదీప్ కురుమ కందుల లింగరాజు గౌడ్ కందుల శివశంకర్ గౌడ్ వట్టికోటి ప్రశాంత్ రజక బుంగ మట్ల ప్రవీణ్ విరమల్ల చందు గౌడ్ గుజ్జ దిలీప్ కుమార్ కురుమ ఆఖి యువ నాయకులు బైరోజు వెంకటసాయి చారి నల్లవెల్లి సందీప్ మహారాజ్ లు ఉన్నారు ఈ కార్యక్రమములో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు సురిగి నర్సింహ గౌడ్ కోతులారం ఉపసర్పంచ్ కందుల నర్సింహ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏపూరి యాదయ్య కందుల వెంకటేష్ గౌడ్ గుర్జ హరిక్రిష్ణ గౌడ్ పెద్దలు జింకల మా రయ్య యాదవ్ కందుల సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఫాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

తిప్పర్తి, జులై 23 (మనం న్యూస్) : తిప్పర్తి మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండలం లోని మల్లేపల్లి వారి గూడెం లోని భేతనియ క్రిస్టియన్ మినిస్ట్రీస్ చర్చిలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో ప్రెసిడెంట్. పేర్ల శాంసన్, జనర ల్ సెక్రటరీ పుల్లలా లాజర్ ట్రెసరేర్ ఉటూకూరు మోహన్వైస్ ప్రెసిడెంట్వే, డేనియల్ 5. సెక్రటరీ మండల ప్రభావతి,గౌరవ అధ్యక్షులు రాగి ఫిలిప్పీ రాజ్,.చీఫ్ అడ్వైసర్ దాసరి ప్రీతీ ప్రశాంత్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

గుండెపోటుతో మృతి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు

గుండాల, జూలై 23(మనం న్యూస్) : మండలంలోని నూనెగూడెం గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికునిగా పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన పాలడుగు అరవింద్ 18, ఆదివారం రోజున గుండెపోటుతో మృతి చెందాడు గత 16 రోజుల నుండి గ్రామ పం చాయతీ కార్మికులు చేపట్టు చున్న సమ్మెలో చురుకుగా పాల్గొనే వాడని తోటి కార్మికులు ఆవేద న వ్యక్తం చేశారు.

జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా నియామకం

మేళ్లచెరువు, జూలై 23 (మనం న్యూస్): సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ (-143) ఉపాధ్యక్షునిగా మేళ్లచెరువు కు చెందిన సీనియర్ జర్నలిస్టు ఓరుగంటి నరసింహారావును నియమించినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.సంఘంలో తొలి నుండీ వివిధ హోదాలలో పనిచేస్తూ,చేసిన సేవలకు గుర్తింపుగా ఉపాధ్యక్ష పదవికి నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. కోదాడలోని అంజన్ గౌడ్ నివాసంలో నియామక పత్రం అందజేశారు. ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు,జర్నలిస్టులు ఉన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమ కార్యాచరణ కరపత్రం ఆవిష్కరణ

సూర్యాపేట, జూలై23(మనం న్యూస్)ః రాష్ట్రంలోని పాఠశాల విద్యా శాఖలో దీర్ఘకాలంగా ఆపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కారం కొరకు టీపీయూఎస్ ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తూ ఆదివారం స్థానిక సిద్దార్ద ఉన్నత పాఠశాలలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ కరపత్రం ఆవిష్కరించనైనది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్‌లు మాట్లాడుతూ న్యాయపరమైన చిక్కులు తొలగిస్తూ బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని నూతన పీఆర్‌సీ కమిటీని నియమిస్తూ ఐఆర్ తక్షణమే ప్రకటించాలని, పెండింగ్ బిల్లులన్నింటిని వెంటనే చెల్లించాలని సీపీయస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కేజీబీవీ ఉపాధ్యానిలను అందరిని రెగ్యులరైజ చేయాలని ఆదర్శ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు 010కింద జీతాలు చెల్లించాలని గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమ జాగరణలో భాగంగా ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో హరిప్రసాద్, శ్రీనివాస్, తిరుమల్లేష్, దేవరాజు, పరంజ్యోతి, శ్రీనివాసరావు, శ్రీనివాసాచారి, సాయి కుమార్, ముత్తయ్య, గోవర్ధన్, లలితకుమారి, సువర్ణలక్ష్మి, శ్రీదేవి, రేణుక, కళావతి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్,సురేష్, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రావు, నవీన్, కిరణ్‌దేవ్‌పాండే, కృష్ణమూర్తి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు నల్గొండలో ఉమ్మడి జిల్లా ఉద్యోగ సదస్సు

- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్

నల్గొండ, జూలై 23(మనం ప్రతినిధి) ః ఉమ్మడి జిల్లా ఉద్యోగులందరూ ఉద్యోగ సదస్సును టీఎన్జీఎస్ భవన్ నల్గొండలో 25వ తేదీన నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ హాజరవుతున్నారు. తెలంగాణ కొరకు పోరాడిన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వంలో మంచి జరిగింది అనేది వాస్తవం. కానీ ఎప్పటికప్పుడు వచ్చే సమస్యలను పరిష్కరించడంలో చాలా జాప్యం జరుగుతున్నది. ఉద్యోగస్తులు నిర్వేదంలో ఉన్నారు. ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన తీర్చాలని ప్రభుత్వానికి నివేదిస్తన్నాం. ఉద్యోగ సభను జయప్రదం చేయడానికి సమస్త ఉద్యోగులు ఉమ్మడి జిల్లా నుంచి కదిరి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. నూతన పి ఆర్ సి ని ఏర్పాటు చేయాలి. ఐఆర్ ను ప్రకటించాలి. ఉద్యోగస్తులకు అత్యంత కీలకమైన సమస్య సిపిఎస్ ని రద్దు చేయలి. మెడికల్ ఇన్సూరెన్స్ స్కీమ్ ని వెంటనే అమలు చేయాలి. 317 జీవో లో ఇబ్బంది పడుతున్న ఉద్యోగులకు బదిలీ ప్రక్రియను ప్రారంభించాలి. ప్రతినెలా జీతం పదో తారీకు తర్వాత వస్తున్నది జీతం మీదనే ఆధారపడ్డ ఉద్యోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రతి నెల 5వ తారీకు లోపే జీతాలు చెల్లించాలి. ఉద్యోగులకు సంబంధించిన ఎన్నో బిల్స్ ఈకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయి. వాటిని వెంటనే మంజూరు చేస్తూ ఉద్యోగుల బిల్లులను పెండింగ్లో పెట్టే విధానాన్ని మానుకోవాలి. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి. అంగన్వాడీ టీచర్స్ ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ఎన్నో ఇబ్బందులను గురవుతున్నారు. వారితో చర్చించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఉద్యోగుల వివిధ సమస్యలను పరిష్కరించడానికి జిల్లాల స్థాయిలో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం తరపున కమిటీలను ఏర్పాటు చేయాలి. నూతన జిల్లాలలో ఉద్యోగుల సంఖ్యను పెంచాలి. ప్రమోషన్లు బదిలీలను వెంటనే అమలు పరచాలి. మొదలగు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదిస్తూ జరిగే ఉమ్మడి జిల్లా ఉద్యోగ సదస్సును జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ సమావేశంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్ యం.శ్రవణ్ కుమార్ జిల్లా కార్యదర్శి కాంచనపల్లి కిరణ్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి మరియు వెల్లంకి మాధవి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి జిల్లా సహాధ్యక్షులు కే దయాకర్ రావు కోశాధికారి మేడి జయరావు జిల్లా ఉపాధ్యక్షులు తిరునగరు రమాదేవి మరియు జే శేఖర్ రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి విభాస్కర్ పట్టణ అధ్యక్షుడు ఆకునూరిలక్ష్మయ్య, కార్యదర్శిసత్య నారాయణకోశాధికారి భీమనపల్లి దుర్గా,ట్రైబల్ వెల్ఫేర్ సూపర్డెంట్ మహమ్మద్ జాఫర్ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి

- సి బి సి అధ్యక్షుడు శామ్యూల్ జాన్సన్

వేములపల్లి, జూలై 23 (మనం న్యూస్): మణిపూర్ రాష్ట్రంలోని కుకి తెగకు చెందిన క్రైస్తవులపై దాడులు చేసి హత్యాయత్నానికి పాల్పడుతున్న నిందితులను కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ అధ్యక్షుడు శామ్యూల్ జాన్సన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ఆరాధన అనంతరం ఆయన కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. గత కొన్ని మాసాలుగా మణిపూర్ రాష్ట్రంలో అల్లర్లు చెల్లరేగుతున్న అణిచివేయటంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వం కానీ కేంద్ర ప్రభుత్వం కానీ చొరవ చూపకపోవడం బాధాకరమన్నారు. స్త్రీలను వివస్త్రలను చేసి వారిపై హత్యాచారాలకు పాల్పడుతున్న దుండగులను అరెస్టు చేసి శిక్షించకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. రాజ్యాంగంలో అన్ని మతాల వారికి సమాన అవకాశాలు కల్పించినప్పటికి క్రైస్తవులపై మాత్రమే దాడులు చేసివారిని చంపడం కిరాతకమైన చర్యని ఖండించారు. భాజపా పాలనలో క్రైస్తవులకు రక్షణ కరువైందని ఇటీవల దేశంలో అన్ని రాష్ట్రాల్లో దాడులు సైతం ఎక్కువయ్యాయని ఆయన అన్నారు. ప్రధాని మోదీ ఈ దాడులను అరికట్టేందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సి బి సి ఉపాధ్యక్షుడు పి. ఇమాన్యుయల్, కార్యదర్శిపి. జాన్ ఇజ్రాయెల్, కోశాధికారిడి. సాల్మన్ రాజ్, ఉప కార్యదర్శి పి. జోసఫ్ డేనియల్, ఉప కోశాధికారి పి. శ్యామ్ సన్, స్త్రీల అధ్యక్షురాలు పి. వజ్రమ్మ శామ్యూల్, యూత్ డైరెక్టర్ పి. నతానియల్, సండే స్కూల్ సూపరింటెండెంట్ పి. విజయ ప్రేమ్ కుమార్, క్వాయర్ డైరెక్టర్ డి. సరిత రవి, అవుట్ రీచ్ కన్వీనర్ పి. ఎలీషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డి. వెంకట్ రత్నం, టి జానయ్య, ఎం డానియల్, డి కెన్ పి.శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

గ్రామ పంచాయతీ న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలి

పెన్‌పహాడ్, జూలై23(మనం న్యూస్)ః గత18రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఆయన వాపోయారు. 22వ తేదిన పంచాయతీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో జేఏసీ నాయకులు, జేఏసీ చైర్మన్ పాలడుగు బాస్కర్, మాజీ ఎమ్మెల్య జూలకంటి రంగారెడ్డిలతో సమ్మె విరమించండి సమస్యలు తర్వాత పరిష్కారం చేస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. వర్షకాలంలో గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు. మల్టిపర్పస్ విధానం రద్దు చేసి వేతనాలు పెంచే వరకు పోరాటం ఆగదన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు దనియాకుల శ్రీనివాస్, వెంకన్న, విజయ్, లింగమ్మ, దీవెన, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలి

జాజిరెడ్డిగూడెం, జూలై23(మనం న్యూస్)ః మణిపూర్ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేసి రాష్ట్రపతి పాలన పెట్టాలని బీఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు దయాకర్ మౌర్య అన్నారు. ఆదివారం అర్వపల్లిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మణిపూర్‌లో నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్, దాసరి శ్రీనివాస్, మల్లెపాకవెంకటేష్, శోభబాయి, దంతాజు తిరుపతయ్య, లక్ష్మణ్, శతకోటి, కోటేశ్వర్లు, జీడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు దైవభక్తిని ఆలవర్చుకోవాలి

జాజిరెడ్డిగూడెం, జూలై 23 (మనం న్యూస్)ః ప్రతి ఒక్కరు దైవభక్తిని ఆలవర్చుకోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురంని శ్రీ సూరన్యానారాయణ స్వామి దేవాలంయలో పటేల్ రమేష్ రెడ్డి-లావణ్య, ఎన్నారై పటేల్ శ్రీధర్‌రెడ్డి-పద్మావతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులరపు జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

మునుగోడు జులై 23 (మనం న్యూస్) ః మండల పరిధిలోని రావిగూడెం గ్రామానికి చెందిన బొల్లు హర్షిత్ గత వారం రోజుల క్రితం పురుగుల మందు తాగి మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మృతుడి కుటుంబానికి ఆర్థిక పరిస్థితుల రీత్యా పంపించిన 10000 రూపాయలను ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపధ్యక్షులు గుర్రం అంజయ్య గ్రామశాఖ అధ్యక్షులు వరికుప్పల హనుమంతు మాజీ ఎంపీటీసీ గుర్రం యాదయ్యకో ఆప్షన్ మెంబర్ గుర్రం కృష్ణయ్య వార్డు మెంబర్ రెడ్డిమల్ల రామ్ శంకర్ ఉడుత శ్రీశైలం గుర్రం చిన యాదయ్య రాజు సైదులు బొల్లు శీను గుర్రం సైదులు మాడుగుల వెంకన్న గుర్రం జాని తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని సుందరీకరంగా తీర్చిదిద్దిన ఎంపిటిసి

మునుగోడు, జూలై 23(మనం న్యూస్) ః మునుగోడు మండల కేంద్రంలో ఉన్నటువంటి గ్రంథాలయం శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయం సమస్యల గూర్చి విద్యార్థులు నిరుద్యోగులు విద్యార్థి సంఘాల నేతలు ఎంపీటీసీ బొడ్డు శ్రావణీ-నాగరాజు గౌడ్ దృష్టికి సమస్యను తెలియ పర్చారు వెంటనే స్పందించి తమ ఎంపీటీసీ నిధుల ద్వారా 3లక్షల 40వేల రూపాయలతో శితిలావస్థలో ఉన్నటువంటి గ్రంథాలయాన్ని అత్యంత సుందరీకరంగ తీర్చిదిద్దారు దీనికి కృషి చేసిన ఎంపీటీసీ కి విద్యార్థులు నిరుద్యోగులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు అలాగే త్వరలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న గ్రంథాలయానికి ఆహ్వానంగా స్థానిక ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని కలిసి ఆహ్వానిస్తున్నట్లు ఎంపీటీసీ బొడ్డు శ్రావణీ-నాగరాజు గౌడ్ తెలిపారు.

ఇవి ఫుట్‌పాత్‌లా...? మరి నడక సాగేదెలా?

- ఆక్రమణలకు గురైన ఫుట్ పాత్‌లు
- చోద్యం చూస్తోన్న మున్సిపల్ అధికారులు
- రూ.కోట్ల సొమ్ము వృధా..!

జమ్మికుంట, జులై 23 (మనం న్యూస్): ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు చేరువ కావడం లేదు. క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి తోడు ప్రజాప్రతినిధుల అలసత్వంతో కోట్లాది రూపాయల ప్రజాధనం నిరర్థకంగా మారుతోంది. ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం వివిధ రూపాల్లో అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుస్తున్నా. అవి ఆశించిన ఫలితాలు సాధించకపోగా, అక్రమార్కులకు ఆలవాలంగా మారుతున్నాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో చేపట్టిన ఫుట్ పాత్‌ల పరిస్థితి సరిగ్గా ఇదే రీతిన తయారైంది. పాదచారుల సౌలభ్యం కోసం కోట్ల రూపాయలు వెచ్చించి పట్టణంలో ఏర్పాటు చేసిన ఫుట్ పాత్‌లు ఆక్రమణలకు గురై, కనీసం అక్కడ నుంచి నడిచే మాటలా ఉంచి, ఆ పరిసర ప్రాంతాల్లో సంచరించే స్థితి లేకుండా పోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్‌లపైనే వ్యాపారాలు సాగిస్తుండడం ఓ వైపేతే, పట్టణంలోని అనేక ప్రాంతాల్లో ఇదే ఫుట్ పాత్‌లను ఆక్రమించుకుని, మెట్లు కట్టుకుని దర్జాగా జీవిస్తున్నారు. రెండు, మూడంతస్తుల భవనాలకు మెట్ల మార్గాలు ఇవే ఫుట్ పాత్‌లపైన వెలిశాయి. అయినప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు గానీ, పాలకవర్గం గానీ చీమకుట్టినట్లు అయినా వ్యవహరించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దర్జాగా ఫుట్ పాత్‌లను ఆక్రమించుకుని సొంత పనుల కోసం వినియోగించడమే కాకుండా, నిర్దేశించిన విధంగా పాదచారులు నడవ లేని విధంగా వాటిని తయారు చేసినప్పటికీ సంబంధిత అధికారుల్లో ఎందుకు చలనం రావడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలోనే రెండవ అతిపెద్ద వ్యాపార కేంద్రంగా పేరొందిన జమ్మికుంట మున్సిపల్ పరిధిలో నిత్యం వందలాదివాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. ఈ నేపథ్యంలో పాదచారులకు ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా ఉండేందుకు హుజురాబాద్ రోడ్డు మార్గంలో రహదారికి ఇరువైపులా కోట్ల రూపాయలు వెచ్చించి ఉప ఎన్నికల సందర్భంగా మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఫుట్‌పాత్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఫుట్ పాత్‌లను ఇటు వ్యాపారులు, అటు ఇంటి యజమానులు ఇష్టారీతిన ఆక్రమణలకు గురి చేయడంతో రానురాను వీటి ఆనవాళ్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. దుకాణాల యజమానులు వ్యాపార ప్రకటనల కోసం ఏర్పాటు చేసే సైన్ బోర్డులు, వ్యాపార సామాగ్రిని ఇదే ఫుట్ పాత్‌పై పర్మి నెంటుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక ఈ ప్రాంతంలోని పలువురు భవన యజమానులైతే మరో అడుకు ముందుకేసి వాటికి సంబంధించిన మెట్లనే ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేశారు. పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌ల మధ్యన మెట్లను నిర్మించడంతో ఈ దారి గుండా వెళ్లే పరిస్థితి లేకుండా పోతోంది. దీంతోని త్యం తిరిగే వందలాది వాహనాల మధ్య నుంచే పాదచారులు ప్రమాదకర పరిస్థితిల్లో నడక సాగించాల్సిన దుస్థితి దాపురించింది. ఈ ఫుట్ పాత్ ఆక్రమణలపై స్థానికులు మున్సిపల్ పాలకవర్గం, అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలకు పాల్పడుతున్న వారి వద్ద నుంచి ఎలాంటి అమ్యామ్యాలకు అందుకుంటున్న కారణంగానే సంబంధిత అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్, కమిషనర్లు ఈ విషయమై దృష్టి సారించి, అన్యాక్రాంతమవుతోన్న ఫుట్ పాత్‌లను సంరక్షించడంతో పాటు ఆక్రమణలను తొలగింపజేయాలని స్థానికులు కోరుతున్నారు.

నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లను పంపిణీ చేయాలి

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

మందమర్రి, జులై 23 (మనం న్యూస్): అర్హులైన ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం మందమర్రి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని నమ్మించి ఓట్లు దండుకుందని, ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఒక్క నిరుపేద కుటుంబానికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని మండిపడ్డారు. అమాయక ప్రజలకు మాయ మాటలు చెబుతూ వచ్చే ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకే కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బాల్క సుమన్ కు పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద ప్రజలతో కలిసి డబుల్ బెడ్ రూమ్‌లను స్వాధీనం చేసుకుంటామని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు దొండ సంపత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు అల్లం నాగేష్, గడ్డం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సత్యం బాబు, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు ఓరుగంటి సురేందర్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి. మతిన్‌ఖాన్, నాయకులు కర్రే ఆవుల వినయ్, తాండ్ర నర్సయ్య, మేకల తిరుపతి, అభిలాష్, శశికుమార్, వెంకటరమణాచారి, సాయి ప్రభాకర్, సాగర్, వేణు, చందు, గోపాల్, అర్జున్, పవన్, వినయ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానానికి యువత ముందుకు రావాలి

- పిటిసి ప్రిన్సిపల్ సునీత చంద్రమోహన్

కరీంనగర్, జులై 23 (మనం న్యూస్): రక్తదానానికి యువత ముందుకు రావాలని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ సునీత చంద్రమోహన్ పిలుపునిచ్చారు. స్థానిక వావిలాలపల్లిలోని ఫిట్ డాక్ జిమ్ సెంటర్‌లో ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిట్ డాక్ జిమ్ సెంటర్ నిర్వాహకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆపత్కాలంలో అత్యవసరం అయినవారికి రక్తదానం చేసి ఆదుకోవడానికి ముందుకు రావాలని సూచించారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సెక్రటరీ రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న అని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలలోపు వయసు కలిగిన ప్రతి ఒక్కరూ రక్తదానానికి అర్హులని తెలిపారు. ఫిట్ డాక్ జిమ్ డైరెక్టర్ అనూప్‌రావు మాట్లాడుతూ జిమ్ సెంటర్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన రెడ్ క్రాస్ సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఆరు నెలలకోసారి తమ జిమ్ సెంటర్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి సుమారు 50 మంది జిమ్ సభ్యులు హాజరై రక్తదానం చేశారని తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒకరికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.కేశవరెడ్డి, ఫిట్ డాక్ జిమ్ చైర్మన్ బల్మూరి సంతోష్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ సృజన్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ ఏం.ఎల్.ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిద్రమత్తులో మోడీ ప్రభుత్వం

- 6మణిపూర్ ఘటన బాధ్యులను తక్షణమే శిక్షించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి రవి

మంచిర్యాల, జులై 23 (మనం న్యూస్): మోడీ ప్రభుత్వం నిద్రమత్తులో ఉండి మణిపూర్ రాష్ట్ర ప్రజలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి విమర్శించారు. మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగులను తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం మంచిర్యాల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోమాస ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మణిపూర్‌లో ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో గత 82 రోజులుగా మారణ కాండ కొనసాగుతున్న కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలను కాపాడే చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇంత జరుగుతున్న, ఒక వర్గం ప్రజలు మరో వర్గం ప్రజలను కొట్టి చంపుతుంటే కనీసం ఆ ప్రజలను రక్షించాల్సిన ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తుందని మండిపడ్డారు. మణిపూర్ ప్రజలకు రక్షణ కల్పించాలని, మహిళలపై దాడికి పాల్పడిన దుండగులను శిక్షించాలని కోరుతూ ఈ నెల 25వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మేధావులు,ప్రజలు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మణిపూర్ ప్రజలకు అండగా నిలివాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, కే.ప్రేమ్ కుమార్, డి.మోహన్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

రామకృష్ణాపూర్, జులై 23 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణ పట్టణ పరిధిలోని పులిమడుగు గ్రామానికి చెందిన 200 మంది మంచిర్యాల డిసిసి అధ్యక్షులు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో టిపిసిసి సభ్యులు నూకల రమేష్, జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, మండల అధ్యక్షులు బానోతు నీలయ్య అధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే బడుగు. బలహీన, మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు, ఆరోగ్యశ్రీ పథకంలో ఐదు లక్షల రూపాయలు, రైతులకు ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలండర్,పెన్షన్ నాలుగు వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గండే రామచందర్, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బదావత్ రమేష్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మరాఠీ శంకర్, జిల్లా నాయకులు జనార్ధన్, బాణయ్య, సుగుణాకర్ రావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నేరువెట్ల శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు లాడెన్, ఎండీ శుకూర్, యువజన కాంగ్రెస్ మందమర్రి పట్టణ అధ్యక్షులు ఎండి.నయీం, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ బందెల రంజిత్, మండల అధ్యక్షులు ఆకుల అంజి తదితరులు పాల్గొన్నారు.

కేశవపట్నం ఎస్సై బదిలీ

శంకరపట్నం, జులై 23 (మనం న్యూస్): శంకరపట్నం మండలం కేశవపట్నం ఎస్ఐ మామిడాల సురేందర్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తంగళ్లపల్లిలో విధులు నిర్వహిస్తోన్న పి.లక్ష్మారెడ్డిని కేశవపట్నానికి బదిలీ చేశారు. మామిడాల సురేందర్‌ను కరీంనగర్‌కు బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

వ్యాపారుల్లో గుబులు పుట్టించిన ఫోన్ కాల్

గోదావరిఖని, జులై 23 (మనం న్యూస్): ఓ ఫోన్ కాల్ గోదా వరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని వ్యాపారస్తుల్లో గుబులు పుట్టించింది. కొంతమంది వ్యాపారులకు గత రెండు మూడు రోజుల నుండి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి, వారి ట్రేడ్ లైసెన్స్ గడువు తీరిపోయిందని, ఈరోజే 91107 63848, 83092 85 419 గల నంబర్లకు డిజిటల్ పేమెంట్ ద్వారా డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. తక్షణమే కట్టని పక్షంలో అధికంగా జరిమానాలు, షాపులు షీజ్ చేస్తామని పేర్కొంటూ సదరు ఫోన్ కాల్ చేసిన వ్యక్తి భయభ్రాంతులకు గురిచేశాడు. దీంతో కొంతమంది వ్యాపారులు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి ఆరా తీయగా, అది ఫేక్ కాల్ అని తేలింది.

చెవిలో పువ్వులతో గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన

జమ్మికుంట, జులై 23 (మనం న్యూస్): తమ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నిరసిస్తూ ఆదివారం గ్రామపంచాయితీ కార్మికులు చెవిలో పువ్వులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 19వేల500 రూపాయలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రవీందర్‌రావు, సంతోష్, తిరుపతి, మధుకర్, సంజీవ్, సమ్మయ్య, సంపత్, సదయ్య, ఉమా, మానస, వనిత, హలీమా పాల్గొన్నారు.

మణిపూర్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజన్న

గోదావరిఖని, జులై 23 (మనం న్యూస్): మణిపూర్ లో ఆదివాసీలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని లేబర్ కోర్టు పైలాన్ చౌరస్తా వద్ద సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ మణిపూర్ లో గత నాలుగు నెలల నుండి ఆదివాసీలు, ఆదివాసీ మహిళలపై అనేక రకాల దాడులు, దౌర్జన్యాలు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికే అనేకమంది ఆదివాసీల గృహాలు ధ్వంసం చేశారని, అడ్డు వచ్చిన వారిపై దాడులు కొనసాగించి హత్యలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళను వివస్త్రను చేసి ఊరేగించడం ఇలాంటి ఘటనలు మణిపూర్ లో నేడు అనేకం జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జ్యోక్యం చేసుకోని దోషులను కఠినంగా శిక్షించాలని, ఆదివాసీలకు తగిన భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నరేష్, వెంకన్న, అశోక్, చిలుక శంకర్, దుర్గయ్య, మొగిలి, ఐద శ్రావన్, రామ్‌కీ, కొమరయ్య, శ్రీకాంత్, దర్మేందర్, హరిప్రసాద్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్

సిరిసిల్ల టౌన్, జులై 23 (మనం న్యూస్): సిరిసిల్ల టౌన్ సిఐగా బి. ఉపేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని, ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా వచ్చి కలవాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో అందరూ సహకరించాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో సేవలు అందిస్తామని తెలిపారు.

బండి సంజయ్‌ని సన్మానించిన బిజెపి నాయకులు

తిమ్మాపూర్, జులై 23 (మనం న్యూస్): బిజెపి జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్‌ను ఆదివారం తిమ్మాపూర్ మండల బిజెపి నాయకులు ఎంపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరయ్యే ఎంపి నిధుల ద్వారా మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి పనుల ఉత్తర్వుల విషయాలపై ఆయనతో చర్చించినట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇంచార్జి రంగు భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు గట్టు రాజు, పిట్టల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నుస్తులాపూర్‌లో కేంద్ర బృందం పర్యటన

తిమ్మాపూర్, జులై 23 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023లో భాగంగా ఎప్సన్ కంపెనీ కేంద్ర బృందం ప్రతినిధులు కిషోర్, రాకేష్ కుమార్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల పనితీరును పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న తడి-పొడి చెత్త సేకరణ విధానం, పారిశుధ్యం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య పనుల నిర్వహణ, ఇంకుడు గుంతల పనితీరును సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల రమేష్, ఎంపిటిసి సభ్యులు కొత్త తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు తాజోద్దీన్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, అడిషనల్ డీఆర్డీఓ సంధ్యారాణి, ఎంపీఓ కిరణ్ కుమార్, ఏపీవో లలిత కుమారి, యానిసెఫ్ మండల కో-ఆర్డినేటర్ రవీందర్, గ్రామ కో ఆప్షన్ సభ్యులు వంగల శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు, టెక్నికల్ అసిస్టెంట్లు హరీష్, శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మల్టీ పర్పస్ వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పెంపు పట్ల దివ్యాంగుల హర్షం

- సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం
- ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

మహబూబాబాద్, జూలై 23, (మనం న్యూస్): దివ్యాంగుల పింఛన్ను 1000 రూ, పెంచి రు.4016 అమలు ఎరుస్తూ జీవోను జారీ చేయడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం జేస్తూ ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతు తొమ్మిదేళ్ల సుపరిపాలన కనీవినీ ఎరుగని రీతిలో సబ్బండవర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తూ దేశానికే తెలంగాణను రోల్మోడల్గా తీర్చిదిద్దిన కృషీవలుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దివ్యాంగుల పింఛన్ను మరో రూ.వెయ్యి పెంచి రూ.4016 ఇస్తూ ప్రకటన చేయగా జూలై నుండి అమల్లోకి వచ్చే విధంగా జీవో జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హర్షం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని వికలాంగులకు రూ.4016 నెలవారీ పింఛను అందజేసి వారి జీవితాల్లో విశ్వాసాన్ని నింపుతున్నదనీ ఎమ్మెల్యే అన్నారు. దేశంలో సామాజిక భద్రతలో భాగంగా,సమాజంలో వెనుకబడిన వర్గాల్లో ఒకరైన

దివ్యాంగులకు దేశంలోనే అత్యధిక పింఛన్ ఇస్తున్న రాష్ట్రం మన తెలంగాణ అని అన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

- బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ శర్మ

తొర్రూరు, జూలై 23, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ కుమార్ శర్మ కోరారు. ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోని బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో జరిగే బ్రాహ్మణ ఆత్మీయ శంఖారావానికి డివిజన్ కేంద్రం నుండి బ్రాహ్మణ సంఘం నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నవీన్ శర్మ మాటాడుతూ ప్రభుత్వ పథకాలలో బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన బ్రాహ్మ ణులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, విదేశాలకు వెళ్లే పేద బ్రాహ్మణులకు రుణ సాదుపాయం అందించాలని, సిక్స్ ఏ సిక్స్ బి సిక్స్ సి గ్రాండ్ పై స్పష్టత ఇవ్వాలని,పేద బ్రాహ్మ ణులకు 3 లక్షల బృతి కల్పించాలని, పేద గ్రామీణ విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యతోపాటు ఉపకార వేతనాలు అందించాలన్నారు. గ్రామాలలో పురోహితాది కార్యక్రమాలు నిర్వహిస్తున్న బ్రాహ్మణులకు 60 సంవత్సరాలు నిండిన తర్వాత పెన్షన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. బ్రాహ్మణ గృహిణులకు తోడ్పాటు అందించడానికి శ్రీ నిధి పథకం ఏర్పాటు చేయాలని, పేద బ్రాహ్మణుల కొరకు తొలగించిన 14 పథకాలను వెంటనే పునరుద్ధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ, బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషన్స్ ప్రొఫెషనల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వింజ మూరి సుధాకర్, బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్య క్షులు కొలవజుల రమేష్ శర్మ, ప్రతినిధులు అన్నవజ్జుల రాంబాబు, వి.కృష్ణమోహన్, గోవర్ధనం రామాచార్యులు,వి. రాజేశ్వర్ శర్మ, పి.పవన్ శర్మ, పి. రమణ శర్మ, యాదిగిరాచారి, గీతా చారి, ఓలేటి వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

రక్త చరిత్ర సృష్టిస్తున్న ప్రేమ

- కులాల మధ్య చిచ్చుపెడుతున్న కులాంతర వివాహం

తిరుమలయపాలెం, జూలై 23, (మనం న్యూస్): ప్రేమ రక్త చరిత్రను సృష్టిస్తోంది. కులాల మధ్య ఓ కులాంతర వివాహం చిచ్చుపెడుతున్న ఘటన మండలంలో జరుగుతోంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన భయ్యా మల్లయ్య చేపల చెరువులు లీజుకి తీసుకొని చేపల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో భయ్యా మల్లయ్య కుమారుడు మహేష్, బీరోలు స్కూల్లో ఐదో తరగతి నుండి పాఠశాలకు వెళుతుండగా ఇదే క్రమంలో పోచరం గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని తో ప్రేమ సంబంధం ఏర్పడింది. బీటెక్ పూర్తి అయ్యేంతవరకు కూడా బంధం కొనసాగింది. చివరకు తల్లిదండ్రులు కాదన్న మహేష్, శ్రీలేఖ ఒకటయ్యారు. ఇది జీర్ణించుకోలేని రెడ్డి సామాజిక వర్గం బయ్యా మల్లయ్యను ఆర్థిక ఇబ్బందులు పెట్టాలని ఉద్దేశంతో గ్రామంలోని కొందరు రెడ్డి వర్గానికి చెందిన అధికార పార్టీ నాయకులు మల్లయ్యను ఆరు లక్షల రూపాయలు కట్టాలని సంబంధంలేని చర్చతో ఒత్తిడి తీసుకొస్తున్నారు. బీరోలు మత్స్యశాఖ సొసైటీ చెందిన పెద్ద చెరువు పాయ చెరువులకు భయ్యా మల్లయ్య లీజుకు తీసుకొని చేపల్ని పెంచుకుంటుండగా మొదటి సంవత్సరం అధిక నీళ్లు ఉండటంతో చేపలు పట్టేందుకు వీలు లేకుండా పోయింది. రెండో సంవత్సరం గ్రామాలను కొందరు మత్స్య శాఖ సంబంధించిన సభ్యులు మాకు కూడా వాటా కావాలని అడగ్గా అందులో ముగ్గురికి చోటు కల్పించాడు. ఇట్టి క్రమంలో చేపల చెరువుల ఖర్చుల నిమిత్తం ఎవరికి వారు ఒక్కొక్కరు 1,50,000 చొప్పున తీసుకొచ్చి డబ్బులు పెట్టుబడిగా పెట్టారు. ఈ డబ్బులను భయనా కట్టాలని అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులతో పాటు సిఐ, ఎస్ఐ ఒత్తిడి చేస్తున్నారు. ఇట్టి క్రమంలో భయ్యా మల్లయ్యను ఇబ్బంది పెడుతూ 22 తారీఖున మల్లయ్య వర్గాలపై అదే గ్రామానికి చెందిన జిల్లా పల్లి.సోమలింగం, కట్ల.రంగయ్య ,కట్ల.వీరన్న, వీరస్వామి, దిండు. మంగపతి, కట్ల.రవి,పులిగుజ్జు. బిక్ష, కట్ల. ఉమేష్,జిల్లాపల్లి.ప్రభాకర్,జిల్లాపల్లి.సత్యం, కట్ల రాజేష్ ,కట్ల .సాయి, మరికొందరు భయ్యా మల్లయ్య మరియు కుటుంబుకులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీనంతటికీ కారణం అధికార పార్టీకి చెందిన నాయకులు, రెడ్డి సామాజిక వర్గం చెందిన మరికొందరి హస్తం ఉందని బాధితుడు ఆరోపిస్తున్నాడు.

దళిత బంధు పథకం రెండో విడతను ప్రారంభించాలి

- దళిత సంఘాల డిమాండ్

మహబూబాబాద్, జూలై 23(మనం న్యూస్): దళిత బంధు పథకాన్ని త్వరగా ప్రారంభించాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మహబూబాబాద్ పట్టణంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుల వివక్ష పోరాట సమితి (కెవిపిఎస్), దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీ ఎంఆర్పిఎస్) మాదిగ హక్కుల దండోరా (ఎం హెచ్ డి) అంబేద్కర్ ఆశయ సాధన సమితి, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, దళిత హక్కుల పోరాట సమితి జాతీయ సమితి సభ్యులు నర్ర శ్రావణ్, టీ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు సోమారపు వీరస్వామి, మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు హెచ్ వెంకటేష్, అంబేద్కర్ ఆశయ సాధన సమితి వ్యవస్థాపకులు కొత్తపల్లి కిషోర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర మహేష్ లు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభ్యున్నతి కోసం ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా దళితులకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఉపాధి అవకాశాలు రావడం ద్వారా దళితులు ఆర్థికంగా మెరుగు పడతారని సీఎం కేసీఆర్ పథకాన్ని విడుదల చేస్తే దళిత బంధు పథకం దళారుల చేతిలో దగా పడిందని అన్నారు. దీనికి ప్రత్యేక సాక్ష్యం మీడియా ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలేనని అన్నారు దళిత బంధు పథ కం పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాబోవు ఎన్నికల కంటే ముందే త్వరగా రెండవ దశ దళిత బంధు పథకాన్ని విడుదల చేసి, ముందుగా నిరుపేద దళిత కుటుంబాలకు అందచేయా లని అన్నారు.

దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్టుగా రాజకీయాలకు అతీతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకంలో దళితుల గణన ప్రకారం దళితులకు కోట కేటాయించి ప్రతి పథకంలో దళితులను భాగస్వామ్యం చేయాలని అన్నారు డబల్ బెడ్ రూమ్ లలో దళితులకు యాభై శాతం కేటాయించాలని లేదా గృహలక్ష్మి పథకం కింద దళితులకు ఇంటి నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణం కోసం భూమిలేని దళిత కుటుంబాలకు ప్రభుత్వమే భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు . దళిత బంధు పథకం త్వరగా ప్రారంభించక పోతే ఉమ్మడి దళిత సంఘాల ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి నీరుడి సామెల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మీసాల సురేష్ కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్ పాఠశాల కుమార్ ఎంహెచ్డీ జిల్లా కార్యదర్శి జెనుక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులను అవమానించిన ప్రభుత్వం

తొర్రూర్, జూలై 23, (మనం న్యూస్): చర్చలు అని పిలిచి అధికారులు లేరనే సాకుతోనే అవమానం చేసారని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు కొత్త పెల్లి రవి అన్నారు. 18వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె శిబిరం వద్ద ఒంటి కాలు పై నిలబడి చెవిలో పువ్వుతో వినుతన నిరసనను గ్రామపంచాయతీ సిబ్బంది తెలియజేశారు. కార్మిక వర్గం లేవనెత్తిన డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, అది బాధ్యతారాహిత్యమని కార్మికుల మనోభావాలు దెబ్బతీశాయని ఆయన ఆరోపించారు. జీవో నెంబర్ 6ా వేతనాలు ఇవ్వాలని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 27న జిల్లా కలెక్టరేట్ల ముట్టడిని వేలాదిమంది కార్మికులు తరలి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని అన్నారు. సిపిఐ(ఎంఎల్) ప్రజాపంద తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి వేషరతుగా కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. కార్మికులు చేసే న్యాయమైన పోరాటాలన్నీ పూర్తి మద్దతిస్తామని తెలిపారు. ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య, దళిత ఉద్యోగుల సమాఖ్య నాయకులు మహంకాళి బుచ్చయ్య సోమారపు ఐల య్య, జన సేన నాయకులు, బిఎస్పి నాయకులు తదితరులు సంఘీ భావాన్ని తెలియజేస్తూ ప్రసంగించారు. గాదరబోయిన సంతోష్, పాడియా బీకు, రాజు, రామ్ రెడ్డి,యాకయ్య వెంకటమ్మ లక్ష్మి నాగమ్మ తదితరులు ఈరోజు నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

- కొత్త మెనూకు బడ్జెట్ ఇచ్చేదాకా పాత మెనూనె కొనసాగిస్తాం

మహబూబాబాద్, జూలై 23, (మనం న్యూస్): పెరిగిన ధరలతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా అనేక అవస్థలు పడుతుంటే ప్రభుత్వం కొత్త మెనూ మికస్డ్ వెజిటేబుల్ కర్రీ, వెజిటేబుల్ బిర్యాని, వారానికి మూడు కోడి గుడ్లు పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని, కొత్త మెనూకు బడ్జెట్ కేటాయించేదాకా పాత మెనూనె కొనసాగిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు వేముల రుజన్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. ఇప్పుడున్న బడ్జెట్లో పాత మెనునే కొనసాగించడం ఆర్థికంగా కష్టంగా ఉందని ఇలాంటి పరిస్థితులలో కొత్త మెనూని అమలు చేయాలని ఒత్తిడి చేయడం తగదన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో దశలవారీగా నిర్వహించిన పోరాటాల ఫలితంగా అసెంబ్లీలో వేతనాల పెంపు చేశారని, వాటి అమలు కోసం జూలై 10,11,12 తేదీల్లో నిర్వహించిన టోకెన్ సమ్మె ఫలితంగా జూలై నుండి పెంచిన వేతనాలను అమలు చేస్తామని విద్యాశాఖ మంత్రి ప్రకటించారని, అసెంబ్లీలో ప్రకటించిన నాటి నుండి వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోడిగుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలని లేనియెడల ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చే అరకొర వేతనాలు మూడు, నాలుగు నెలలకు ఒకసారి కాకుండా ప్రతినెల మొదటి వారంలోనే చెల్లించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ సమస్యలపై ఎంఈఓ, డిఈఓ లకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్.ధనలక్ష్మి, జిల్లా నాయకులు సుజాత, మమత, యాకమ్మ, ఉపేంద్ర, సరోజ, శైలజ, అరుణ, మైబు, లలిత తదితరులు పాల్గొన్నారు.

పాకాల ఏటిపై హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టాలి

గార్ల, జూలై 23, (మనం న్యూస్): గార్ల మండల కేంద్రం నుంచి రాంపురం వెళ్లే పాకాల ఏటిపై హై లెవెల్ వంతెన నిర్మాణం చేపట్టాలని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్ళపల్లి కృష్ణ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారంనాడు పాకాల ఏటిపై హై లెవల్ వంతెన నిర్మించాలని కోరుతూ గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చెక్ డాం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ఎంపిటిసి మాలోత్ వెంకట్ లాల్ మండల కాంగ్రెస్ నాయకులు గుండా వెంకట్ రెడ్డిలు మాట్లాడుతూ రెండు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎన్నికలు వచ్చిన ప్రతిసారి వంతెన నిర్మాణం చేపడతామని మాయ మాటలు చెప్పి మండల ప్రజల్ని మోసం చేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేస్తున్న అన్నారు. స్థానిక ఎమ్మెల్యే హరిప్రియ గార్ల మండలంలో ప్రధాన సమస్య అయిన గార్ల రాంపురం పాకాల ఏటి పై వంతెన నిర్మాణం చేపట్టాలని లేనిచో దశలవారీగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం,గార్ల ఎంపిటిసి 2 సుజాత రామారావు, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాపనపల్లి సుందర్ ,పోలంపల్లి బిక్షపతి, ధీకొండ రాము ,గుగులోతు హరి, ఎర్రగడ్డ శ్రీనివాస్, జగదీష్, ఎల్లంకి సాయికుమార్, గోసూ నాగేష్ ,పిల్లలమర్రి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి

- పంచాయితీ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలి
- బీఎస్పీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు

నేలకొండపల్లి, జూలై 23, (మనం న్యూస్): మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న ఆకృత్యాలకు, హింసాత్మక ఘటనలకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ బహుజన సమాజ్ వాది పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు పిసి వీరస్వామి డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనకు నిరసనగా ఆదివారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం- కోదాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇద్దరు మహిళలపై లైంగిక దాడికి పాల్పడి నడి వీధిలో నగ్నంగా తిప్పి హత్య చేసిన ఘటన సభ్య సమాజాన్ని తల దించుకునేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి అమానవీయమైన ఘటనపై ప్రసార మాధ్యమాల ద్వారా సుప్రీంకోర్టు దృష్టికి వచ్చిన తమకేమీ పట్టనట్లుగా అక్కడి రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం ప్రభుత్వ అసమర్థతకు, నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాజకీయంగా లబ్ది పొందేందుకు బిజెపి చేస్తున్న కుట్రలో భాగంగా రాష్ట్ర ప్రజల మధ్య మతం పేరుతో ఘర్షణలు సృష్టిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించి శాంతి భద్రతలను కాపాడాలన్నారు. కామన్ సివిల్ కోడ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. అనంతరం పంచాయతీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సంపూర్ణ సంఘీభావం, మద్దతు ప్రకటించారు. వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి మండల అధ్యక్షుడు వి రమేష్, మాజీ పాలేరు ఇంచార్జ్ పటేల్, మండల నాయకులు పి శ్రీను, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కిరాణం జాగిరి మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ఖమ్మం, జూలై 23, (మనం న్యూస్): ఖమ్మం నగరంలో ఆదివారం గాంధీ చౌక్ 3 టౌన్ ప్రాంతం కిరాణా జాగిరి కార్యాలయంలో కిరాణం జాగిరి మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కిరాణం జాగిరి మర్చంట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వేములపల్లి వెంకటేశ్వర రావు, అధ్యక్షులు చిల్లం చర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు వేములపల్లి శ్రీనివాస రావు, కుక్కడపు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వజ్రపు చక్రపాణి, కోశాధికారి పుల్లఖండం వినయ్, సహాయ కార్యదర్శులు రాయపుడి వీరేందర్, అర్వపల్లి జయప్రకాష్, ఈ.సి.మెంబర్స్ గా వజ్రపు రామ్మోహన్, తెల్లాకుల సాంబశివరావు, వెచ్చా హరిప్రసాద్, కనమర్లపుడి కిరణ్ కుమార్, కురవెళ్ళ రమేష్, అర్వపల్లి పవన్ కుమార్, నోముల శ్రీనివాసరావు, వందనపు వేణు, గుంటుపల్లి సతీష్, యక్కల నరేష్, బూర్లె శివకుమార్, శ్రీరంగం శ్రీహరి, ఆత్మకూరి నవీన్, గోళ్ళ నరసింహ రావులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్థానిక 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్రావు హాజరయ్యారు. ఇటీవలే డాక్టరేటు అవార్డును అందుకున్న సందర్భంగా నూతన గౌరవ అధ్యక్షులు డా వేములపల్లి వెంకటేశ్వరరావు ను అసోసియేషన్ సభ్యులు, కార్పొరేటర్ ఘనంగా శాలవతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిరాణం జాగిరి మర్చంట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు చిల్లం చర్ల రాధాకృష్ణ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధి కొరకు మరియు ఎవరికి ఎలాంటి సమస్య వాటిలిన ముందుంటామని ఆ సమస్య పరిష్కారం కొరకు సభ్యులందరితో కలిసి కృషి చేస్తామన్నారు. సభ్యులకు వెన్నంటూగా ఉండి ఎలాంటి ఇబ్బందులు పడకుండా రాబోయే రోజుల్లో అసోసియేషన్ అభివృద్ధి కొరకు ముందంజలో ఉంటామని హామీ ఇచ్చారన్నారు.

భూక్యా రామ్య కుటుంబానికి రాయల ఆర్థిక సాయం

తిరుమలాయపాలెం, జూలై 23, (మనం న్యూస్): తిరుమలాయపాలెం మండలంలోని బాలాజీనగర్ తండా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన భూక్యా రామ్య దశ దిన కర్మ కార్యక్రమంలో టీపీసీసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ జూలకంటి సాగర్ రెడ్డి ఎంపీటీసీ పాపా నాయక్ కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాజా సత్యనారయణ కిసాన్ కాంగ్రెస్ మండల ఇంఛార్జి ఆనందరావు గ్రామ కాంగ్రెస్ నాయకులు మహేష్ నునావత్ వీరన్న ఉపేందర్ శ్రీనివాస్ యాకయ్య సురేష్ రమణ శ్రీను బిక్షం నరేష్ ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ పాలేరు సేవాదళ్ కన్వీనర్ నాగరాజు యూత్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజనీ యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు సాయి నరేష్ రమేష్ పాల్గొన్నారు.

లకారం ట్యాంక్‌బండ్‌లో మరో అద్భుతం

- అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా మురుగు తొలగింపు
- రూ.10 కోట్లతో పనులు వేగిరం
- పనులు పరిశీలించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, జూలై 23 (మనం బ్యూరో) : ఖమ్మం నగర ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం లకారం ట్యాంక్ బండ్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ కాబోతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రెండు లకారం ట్యాంక్ బండ్‌ల మధ్య ఉన్న మురుగు కాల్వను శుభ్రం చేసి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా మురుగు తొలగించి నగర ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం సుందరీకరణ పనులు చేపట్టారు. దీర్ఘ కాలంగా నగర ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు రాష్ట్ర రవాణా మంత్రి పువ్వాడ కార్యాచరణ చేపట్టారు. వర్షం నీరుతో నిండి, మురుగుగా ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడిన ప్రజల కష్టాలను శాశ్వతంగా పారద్రోలాలని సంకల్పించిన మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సమస్యను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి అందుకు అవసరం అయ్యే రూ.10 కోట్ల నిధులు మంజూరు చేశారు. అట్టి నిధులతో ఖమ్మం లకారం ట్యాంక్ బండ్, మిని లకారంల మధ్య మురుగుకు శాశ్వతంగా చెక్ పెట్టనున్నారు. అందుకు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఖమ్మం వైరా రోడ్డు వద్ద గల నాగార్జున ఫంక్షన్ హాల్ నుండి చెరువు బజార్ మజీద్ వరకు రూ.10 కోట్లతో దాదాపు 1.8 కి.మీ. మేర అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా మురుగు, వర్షపు నీరు వేరు వేరుగా వెళ్లేందుకు పక్కా ప్రణాళికతో కార్యాచరణ చేపట్టారు. అనేక సంవత్సరాల నుండి వర్షపు నీరు, మురుగు కలిసిపోయి నిల్వ ఉండడం వల్ల అత్యంత దుర్గంధ భరితంగా మారి, ప్రజలు అనారోగ్యం బారిన పడిన ఘటనలు అనేకం. దీనికి జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శాశ్వత పరిష్కారంగా అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ ద్వారా ఇట్టి సమస్యలకు చెక్ పెట్టనున్నారు. అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా వేరు వేరుగా వెళ్లిన మురుగు ప్రకాష్ నగర్ వద్ద గల సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్‌టిపి)కి వెళ్లి, అక్కడ శుద్ధి చేయబడుతుంది. మరో పైప్ లైన్ ద్వారా వెళ్లిన వర్షపు నీరు నేరుగా మున్నేరులో కలువనున్నాయి. ఈ ప్రక్రియతో పొల్యూషన్ రహితంగా ఎక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వర్షపు నీరు, మురుగు నిల్వలు లేకుండా శుభ్రపడనున్నాయి. పై భాగంలో ప్రజలకు ఆహ్లాదం పంచే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఖమ్మం ట్రీటౌన్‌లో ఇప్పటికే అద్భుతంగా గోళ్ళపాడు ఛానల్‌పై తీర్చిదిద్దిన పార్కులు, ఓపెన్ జిమ్‌లు, ప్లాంటేషన్, వివిధ క్రీడలను ఇక్కడ కూడా ఏర్పాటు చేయనున్నారు. ఖమ్మం రెండు లకారం ట్యాంక్ బండ్ మధ్యలో కొనసాగుతున్న ఆయా డ్రైనేజ్ నిర్మాణ పనులను ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగర ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం మా బాధ్యత అని, దీర్ఘకాలికంగా అనేక రోగాలకు నెలవైన ఈ మురికి కూపం మరో మూడు నెలల కాలంలోనే అద్భుతంగా అభివృద్ధి చేసి సుందరీకరిస్తామని మంత్రి పువ్వాడ తెలిపారు. క్రీడా వసతులు, మినీ పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు మంత్రి అన్నారు. మంత్రి వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

నేడు యువనేత కేటీఆర్ జన్మదిన వేడుకలు

- నియోజకవర్గ స్థాయిలో భారీ బైక్ ర్యాలీ

ఏన్కూరు, జూలై 23 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్ ఆదివారం తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే రాములు నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. మంత్రి జన్మదిన వేడుకలకు మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పొట్ల శ్రీను, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతుబంధు అధ్యక్షులు మేడా ధర్మారావు, గార్లఓడ్డు దేవాలయ చైర్మన్ భూక్య చందులాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు, సర్పంచులు భూక్య శివ, భూక్యా కాంతి బాలాజీ, భూక్య జగ్య, సొసైటీ డైరెక్టర్ పులబాల నరసింహారావు, రేగళ్ల నాగయ్య, దూదియా, భూక్యా ధర్మ, రాచబంటి వీరభద్రం, లకావత్ పాండు, ధంసలపూడి ప్రసాద్, భూక్య రామ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ మోడీ రాజీనామా చేయాలి

దమ్మపేట, జూలై 23 (మనం న్యూస్) : మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని ప్రగతి శీల యువజన సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్షుడు కాక వెంకటెష్ డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటన దేశానికి మాయని మచ్చని ఆయన అభివర్ణించారు. మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారంచేసి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనలను నిరసిస్తూ దమ్మపేట మండల పరిధిలో చిల్లగుంపు గ్రామంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, ప్రగతి శీల యువజనసంఘం ఇఱూ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గం రాజులు, రాము, మల్లికార్జున్, నాగేశ్వరావు, లక్ష్ముడు, నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్ యువజన విభాగం

- జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య

బోనకల్, జూలై 23(మనం న్యూస్) : మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ యువజన విభాగం తిరుగులేని శక్తిగా ఏర్పడిందని జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య పేర్కొన్నారు. బోనకల్ మండలం యువజన విభాగ అధ్యక్షులు షేక్ నజీర్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన అన్ని గ్రామాల యువజన అధ్యక్ష కార్యదర్శులు, యువజన విభాగ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను యువజన విభాగం నాయకులు నియోజకవర్గంలోని ప్రతి గడపకు తీసుకెళ్లి ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లా అభివృద్ధిలో మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలిచిం దన్నారు. మధిర నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకెళ్తుం దని, నేటి యువత బీఆర్ఎస్ వైపు చూస్తున్నదన్నారు. ఎన్నికల సమయం వస్తున్న తరుణంలో మాయమాటలతో ప్రతిపక్షాలు బయల్దేరాయని, కల్ల బొల్లి మాటలతో మోసం చేయాలని చూస్తున్నారని, మాటలు నమ్మి మోస పోవద్దని సూచించారు. యువజన విభాగం మధిర నియోజకవర్గ అధ్యక్షులు కూన నరేందర్ రెడ్డి, బోనకల్ మండల యువజన అధ్యక్షులు షేక్ నజీర్ మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికల సమయం దగ్గర పడేకొద్ది ప్రజల్లో లేనివాళ్లు ఎన్నికల ముందు వచ్చేవాళ్లు ఇప్పుడు వస్తున్నారు రాజకీయం అందరూ చేస్కోవచ్చు కానీ గత పదేండ్లుగా కన్పించని వాళ్లు..ప్రజలకు దూరంగా ఉన్నవాళ్లు ఇప్పుడు వచ్చి అసత్య ప్రచారాలకు దిగుతున్నారు.. ఈ ప్రచారం సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రచారాన్ని తిప్పుకొట్టాలన్నారు. సోషల్ మీడియా వారీయర్స్ అందరూ నిత్యం బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్, అధికారిక సోషల్ మీడియా ఖాతాలతో పాటు, ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సోషల్ మీడియా ఖాతాలను అనుసరించాలన్నారు. నిత్యం ప్రజల్లోకి వాటిని తీసుకెళ్లాలి పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం, లింగాల కమల్ రాజు జేసిన అభివృద్ధి పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికోట్టాలని సూచించారు. మధిర మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, వివిధ హోదాల్లో ఉన్న యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిసిఐ ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనపై నిరసన

ఖమ్మం, జూలై 23 (మనం న్యూస్) : మణిపూర్ అమానుష అత్యాచారాలకు వ్యతిరేకంగా బాధితులకు సంఘీభావం ప్రకటిస్తూ, అత్యాచార బాధితులకు అండగా నిలుస్తూ అంబేద్కర్ చౌరస్తాలో ప్రత్యామ్నాయ పౌర సమూహం (సిసిఐ), గిరిజన సంఘాలు ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. గత ఆరు నెలలుగా మణిపూర్లో మానవహననం, అత్యాచారాలు, గృహ దహనాలు జరుగుతున్నా డబల్ ఇంజన్ ప్రభుత్వం నడుపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలైన బిజెపి ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. మణిపూర్ మారణకాండపై ప్రధాని మోడీ నోరు విప్పలేదన్నారు. తక్షణమే మోడీ ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో రోజు రోజుకు దురాగాతాలు ఎక్కువయ్యాయని, ఇలాంటి అత్యాచారాలకు, దాడుల కు వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.సి.ఏ నాయకులు రవిమారుత్, కాకి భాస్కర్, యలమంచిలి రవీంద్ర నాథ్, సేవాలాల్ సేన అధ్యక్షులు కిషన్ నాయక్, దేవిరెడ్డి విజయ్, చిర్ర రవి, పీర్ల మధు, తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షులు వీరభద్రం, రామ్మూర్తి నాయక్, వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా కార్యదర్శి గోకనపల్లి వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి గిరి, అంబేద్కర్ చైతన్య బాట అధ్యక్షులు లింగాల రవికుమార్, ఎస్.ఎఫ్.ఐ పూర్వ విద్యార్థుల అధ్యక్షులు సుబ్బారావు, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు నరేందర్, అడ్వకేట్ లక్ష్మీనారాయణ, ఎల్ హెచ్ పిఎస్ అధ్యక్షులు సుశీల భాయ్, ఇండియా బంజారా సేవా సంఘం పిఓ డబ్ల్యు మహిళా సంఘం నాయకులు శిరోమణి, ఝాన్సీ, జానకి, నిర్మల, మంగతాయి, ఎంపిజె నాయకులు అబ్దుల్ రెహమాన్, జమీల్, ఖాసిం, కెవిపిస్ జిల్లా అధ్యక్షులు నందిపాటి మనోహర్, ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మస్తాన్, టిటిఎఫ్ బాల కృష్ణ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో పెద్ద గుంత

బూర్గంపహాడ్, జూలై 23 (మనం న్యూస్) : మండలం సారపాక గ్రామంలోగల హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న రోడ్డు ప్రమాదభరితంగా మారింది. రోడ్డు మధ్యలో భారీగా గుంత ఏర్పడింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొందని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. ఐటిసి పేపర్ కర్మాగారం కు వెళ్లి వచ్చే కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలు వాహన దారులు చిన్న ప్రయత్నంగా ఎవరూ ప్రమాదబారిన పడకుండా మట్టి, చెట్ల కొమ్మలు ఉంచారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తక్షణం చర్యలు చేపట్టాలని వాహనదారులు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సర్పంచులు సహకరించాలి

బూర్గంపహాడ్, జూలై 23 (మనం న్యూస్) : తమ న్యాయ్యమైన డిమాండ్ల సాధన కోసం గ్రామపంచాయతీ కార్మికులు చే స్తున్న సమ్మెకు సర్పంచులు మానవతా దృక్పథంతో సహకరిం చాలని సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు డి పున్నమ్ చంద్ ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత 19 రోజులుగా కార్మికుల సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నిద్రలేచిన దగ్గరనుంచి గ్రామాలను పట్టణాలను శుభ్రంగా ఉంచుతూ తాగునీటిని అందించి ప్రజల దాహార్తినితీరుస్తున్న కార్మికులు పట్ల మానవత్వంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. సమయపాలన లేకుండా కార్మికులతో వెట్టి చాకిరిచే యించుకుంటున్న ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వడంలేదని ఆరోపించారు. కార్మికులకు మద్దతు తెలిపాల్సిన కొందరు సర్పంచులు దురుద్దేశంతో సమ్మె విచ్ఛిన్నం చేసేందుకు రోజు వారికూలీ మనుషులతో పనులు చేయిస్తు న్నారని ధ్వజ మెత్తారు. పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం సానుకూల దృక్ప థంతో వ్యవహరించి సమస్యలను సాధ్యమై నంత త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పార్టీ గెలుపునకు కృషి చేయాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- నియోజక వర్గ, మండలాల వారీగా ఇంఛార్జిల నియామకం

మండలాల వారీగా ఇన్‌చార్జిలు...

ఖమ్మం, జూలై 23(మనం బ్యూరో) : నూతనంగా నియామకమైన ఇంఛార్జిలు పార్టీ గెలుపునకు కష్ట పడి పని చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ సూచించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్‌లతో కలిసి ఖమ్మం జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలకు, మండలాల వారీగా ఇంఛార్జిలను నియమించారు. అనంతరం వారితో నిర్వహించిన సమావేశంలో పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ టీపీసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం సిఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు కొత్త ఇంచార్జీల నియామకం జరిగిందని తెలిపారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం కల్పించబడుతుందని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్ట పడి పని చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. మండల అధ్యక్షులు వారి బాధ్యతలు నిర్వహిస్తూ తమ మండలంలో ఇంచార్జీలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బేషాజాలు లేకుండా ఒకరిని ఒకరు సమన్వయ పరుచుకుంటూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని దిశా నిర్దేశం చేశారు.

నియోజకవర్గ ఇంచార్జీలు వీరేః

పాలేరు మడుపల్లి భాస్కర్ గౌడ్, ఖమ్మం పసుపులేటి దేవేందర్, మధిర వడ్డే నారాయణరావు, వైరా యర్రం బాలగంగాధర్ తిలక్, సత్తుపల్లి పుచ్చకాయల వీరభద్రం నియమితులయ్యారు.

తిరుమలాయపాలెం బొడ్డు బొందయ్య, ఖమ్మం రూరల్ లకావత్ సైదులు నాయక్, కూసుమంచి మహ్మద్ అస్గర్, నేలకొండపల్లి మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పాలకుర్తి నాగేశ్వరరావు, నల్లమల సత్యంబాబు, దొబ్బల సౌజన్య,మలీదు వెంకటేశ్వరరావు, బియచ్ రబ్బాని, గుడిపుడి సురేష్, ముదిగొండ అంబటి వెంకటేశ్వరరావు, చింతకాని కందుల వీరబాబు, బోనకల్ మట్టా రవీందర్ రెడ్డి, మధిర బండారు నరసింహారావు, ఎర్రుపాలెం పారుపల్లి విజయ్ కుమార్, సింగరేణి (కారేపల్లి)బానోత్ రామూర్తి నాయక్, జూలూరుపాడు మాట్టూరి కృష్ణారావు, ఏనుకూరు కిలారు అనిల్ కుమార్, కొణిజర్ల వేముల కృష్ణప్రసాద్, వైరా కూరపాటి కిషోర్, తల్లాడ తోట జనార్ధన్, కల్లూరు వడ్లమూడి కృష్ణయ్య, పెనుబల్లి తుమ్మూరు లక్ష్మారెడ్డి, సత్తుపల్లి కొండూరి కిరణ్, వేంసూర్ అలావత్ వెంకటేశ్వరరావు, కామేపల్లి దమ్మాలపాటి సత్యనారాయణ లను నియమించటం జరిగినది. వీరందరితో పాటు ఎల్‌డిఎం నియోజకవర్గ కో ఆర్డినేటర్‌లు,సత్తుపల్లి బెల్లం శ్రీనివాస్, వైరా మద్దినేని రమేష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

మధిర, జూలై 23 (మనం న్యూస్): మధిర బంజారా కాలనీ శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకమండలి ఆదివారం స్వామివారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షురాలుగా గుర్రం ప్రమీల, కమిటీ సభ్యులు రంగా వెంకటేశ్వర్లు, గొండేల ముత్తయ్య, పుతుంబాక కృష్ణ ప్రసాద్, కళ్యాణం పుల్లారావు,నాగిరెడ్డి కరివే ద వెంకటేశ్వరరావు, కటకం నరసింహారావు, బాలు నాయక్, సత్యనారాయణ మన స్వీకారం చేశారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షురాలు గుర్రం ప్రమీల, కమిటీ సభ్యులకు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

మత్స్యకారులు పోలీసులకు సహకరించాలి

- డీఎస్పీ వెంకటేష్

బూర్గంపహాడ్, జూలై 23 (మనం న్యూస్)ః జోరుగా వర్షాలు పడుతున్నా నేపథ్యంలో మత్స్యకారులు పోలీసులకు సహకరించాలని డిఎస్పి వెంకటేష్ పేర్కొన్నారు. భారీగా కురుస్తున్న వర్షాల వరదలతో, గోదావరిలో కలుస్తున్న వందల పిల్ల కాలువలు,ఏదుల సంఖ్యలో వాగులు, వంకలు పొంగుతున్న ఈ క్రమంలో మత్స్యకారులు చేపల వేట చేస్తున్నారు. ఈ క్రమంలో బూర్గంపహాడ్ మండలంలోనీ మత్స్యకారులకు డీఎస్పీ వెంకటేష్ పలు సలహాలు సూచనలు చేశారు. చేపల వేట నిషేధించడం జరిగింది అని దీనికి మత్స్యకారులు అందరూ సహకరించాలని తెలిపారు. గోదావరి, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని చేపల వేటకు ఎవ రు వెళ్ళవద్దని, చేపలకు వెళ్లి తెప్పలు,పడవలు,నావలు నడిపేటప్పుడు ప్రమాధవశాత్తు వరద తగిలితే ఎంత పెద్ద గజ ఈతగాడు అయిన ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. సి.ఐ. వినయ్ కుమార్ మాట్లాడుతూ జాలర్లు, మత్స్యకారులు చేపల వేటనీ నిషేధించడం జరిగింది అని పోలీస్‌కి ప్రతి ఒక్కరూ సహకరించాలి వరదల అనంతరం ప్రతి ఒక్కరు చేపల వేటకు వెళ్లే ముందు స్థానిక ఎస్ఐకి సమాచారం ఇవ్వాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల ప్రసిడెంట్ గుండె నర్సింహ రావు, ఉపాధ్యక్షుడు ఏర్రయ్య, అనుబంధ సభ్యుడు గుండె వెంకన్న వారి మత్స్యకార బృందం 60 మంది పాల్గొన్నారు.

బూర్గంపహాడ్ సర్పంచ్ సిరిపురం స్వప్నకి డీఎస్పీ సూచన

బూర్గంపహాడ్ మండల కేంద్ర సమీపంలోని ఆంధ్ర,తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న కిన్నెరసాని బ్రిడ్జి వద్ద గోదావరి,కిన్నేరసాని కలిసే ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిసిల్చిన డీఎస్పీ అక్కడ ఉన్న స్థానక బూర్గంపహాడ్ సర్పంచ్ సిరిపురం స్వప్నకి డీఎస్పీ పలు సూచనలు చేశారు. చేపల వేటకు ఎవరిని వెళ్ళనివ్వద్దు అని గోదావరినీ వీక్షించేందుకు వచ్చే ప్రజలను ఎవరిని గోదావరి, కిన్నెరసాని ప్రాంతాలకు రాననివ్వద్దు అని ప్రజలకు అందుబాటులో ఉండి అందరికీ సహకరించి గ్రామంలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని తెలిపారు. సర్పంచ్‌తో పాటు ఈఓ సమ్మయ్య, వార్డు మెంబర్ ధర్మయ్య గ్రామ ప్రజలు ఉన్నారు. అనంతరం మండలంలో లోతట్టు ప్రాంతాలు అయిన బూర్గంపహాడ్ ఆంధ్ర,తెలంగాణ సరిహద్దులో గల బ్రిడ్జి అదే విధంగా నాగినేనీ ప్రాలు రెడ్డిపాలేం లోని గొమ్ముురు ఇసుక ర్యాంప్ వద్ద గోదావరి ప్రాంతం, సారపాక, ఇరవెండి, మోతే ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి అక్కడి ప్రజలకు వారి సిబ్బందికి తగు, సలహాలు సూచనలు చేశారు. డిఎస్పి వెంట పాల్వంచ సిఐ వినయ్ కుమార్,స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్ ఉన్నారు.

మణిపూర్ ఉన్మాదులకు ఉరి శిక్ష వేయాలి

- మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక

బూర్గంపహాడ్, జూలై 23 (మనం న్యూస్) : మణిపూర్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అమానవీయ సంఘటన ను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉన్మాదులను ఉరి తీయాలని బూర్గంపహాడ్ కాంగ్రెస్ మహిళా సంఘం మండలం అధ్యక్షురాలు గోనె రేణుక డిమాండ్ చేశారు. మరో మహిళకు ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా కఠిన శిక్ష విధించాలన్నారు. దేశంలో ఎటువంటి సంఘటనలైనా బిజెపి ప్రభుత్వం హయాంలోనే జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా కఠిన చట్టాలు అమలు చేయడానికి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈసమావేశంలో మండల సీనియర్ నాయకురాలు కె కామేశ్వరి చౌదరి, ప్రధాన కార్యదర్శి కనుపర్తి సునీత, గుంజా హైమావతి తదితులున్నారు

కొనసాగుతున్న గ్రామపంచాయితీ కార్మికుల రిలేనిరాహార దీక్షలు

హుజూర్‌నగర్/గరిడేపల్లి, జూలై 23 (మనం న్యూస్): గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామ పంచాయితీ కార్మిక సంఘం నాయకులు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు ఆదివారంకు 18వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులు నిరసన చేస్తూ మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్ రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. గరిడేపల్లిలో మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామపంచాయితీ కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందానాడు అతనికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే. యాకూబ్, మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికులకు రూ. 26వేలు కనీస వేతనం ఇవ్వాలని, ప్రమాదభీమా రూ. 10లక్షలు ఇవ్వాలని, జీవో నెంబర్ 51ను రద్దు చేయాలని, కార్మికుడు చనిపోతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు గోపగారి సత్యం, రమేష్, సైదులు, జానయ్య, ఇసాక్, మౌలానా, గోపి, లింగమ్మ, కనకమ్మ, నాగమణి, నాగేంద్ర, వెంకన్న, నర్సిరెడ్డి, గోపయ్య, ముత్తయ్య, సైదులు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు రాజ్యాధికారానికి నోచుకోవడం లేదు

సూర్యాపేట టౌన్ జూలై 23 మనం న్యూస్: సుమారు 60 నియోజకవర్గాలలో గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్న ముదిరాజ్‌లు రాజ్యాధికారానికి నోచుకోవడంలేదని ముదిరాజ్ మహాసభ జిల్లా సభ్యులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయం సమీపంలో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి, ఎంపిలు, ఎమ్మెల్యేలుగా ఉన్న ముదిరాజ్‌లు తెలంగాణలో మాత్రం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి మాత్రమే పరిమితం అయ్యారని, కార్పోరేషన్ పదవులలో సైతం ఎటువంటి ప్రాధాన్యతలేదని అసహనం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో 10 అసెంబ్లీ సీట్లు మహబూబ్ నగర్, మెదక్, జహీరాబాద్ ఎంపి స్థానాలు కేటాయించాలని, తమ ఆకాంక్షలు వివిధ పార్టీలకు తెలియజేయాలని, ప్లీనరీ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తీర్మానాలు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రావినూతల గ్రామంలో సిఎస్‌సి వారి వైద్య శిబిరం

బోనకల్, జూలై 23(మనం న్యూస్) : మండలంలోని రావినూతల గ్రామంలోని రైతు వేదిక నందు సిఎస్‌సి వారి హెల్త్ క్యాంపును సిఐటియు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ సాయికిరణ్ (ఎండి) మాట్లాడుతూ లేబర్ డిపార్ట్మెంట్ వారు ఇచ్చిన లేబర్ గుర్తింపు కార్డు ఉన్నవారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. క్యాంప్ ఇంచార్జ్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సోమవారం ఆళ్లపాడు గ్రామంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు ప్రజలలో ఈ వైద్య శిబిరం గురించి అవగాహన కల్పించి క్యాంపు వద్దకు వచ్చే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రావినూతల సర్పంచ్, టిఆర్ఎస్ నాయకులు కొమ్మినేని ఉపేంద్ర, సిపిఎం, సిఐటియు నాయకులు గుగులోతుపంతు, కొంగర గోపి, ఎస్కే అష్టల్, లక్ష్మణ్, హెల్త్ క్యాంపు సిబ్బంది, లేబర్ కార్డు ఉన్న కార్మికులు పాల్గొన్నారు.

పెరిక కుల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం

సూర్యాపేట టౌన్ జూలై 23 మనం న్యూస్ : స్థానిక త్రీవేణి ఫంక్షన్‌హాలులో ఆదివారం పెరికకుల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ మాట్లాడుతూఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 200 గ్రామాలలో సూమారు 1,50,000 మంది జనాభా ఉన్నప్పటికి రాజకీయంగా ఎటువంటి ప్రాధాన్యతలేదన్నారు. రాజకీయంగా ఎదిగేందుకు రాబోయే ఎన్నికల్లో తప్పకుండా పెరికలంతా ఏకం కావాలని, ఐక్యమత్యంతో ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు ముత్తినేని వీరయ్య, రాంబాబు, లక్ష్మీనారాయణ, వేణుధర్, యుగేంధర్, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

సుద్దాల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

గుండాల, జూలై 23(మనం న్యూస్) : మండలంలోని సుద్దాల గ్రామంలోగల ఆంజనేయ స్వామి గుడి చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో ఆదివారం రోజున సిసి రోడ్డు పనులకు గ్రామస్తులు శ్రీకారం చుట్టారు గ్రామపంచాయతీ నిధుల నుండి గ్రామంలో పోచమ్మ గుడి నిర్మాణానికి ముగ్గు పోయడం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీద పండరి సర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్ కాసం నగేష్ మోగులాల్ గూడ మధు ఎగమాటి వేణుగోపాల్ రెడ్డి వెంకన్న లింగం రాజు శ్రీను నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన టేబుల్ టెన్నిస్ పోటీలు

కరీంనగర్, జులై 23 (మనం న్యూస్): స్థానిక గణేష్ నగర్ లోని జిఎస్ అకాడమీలో నిర్వహిస్తున్న టేబుల్ టెన్నిస్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజవీరు పోటీలను ప్రారంభించారు. ఆదివారం నుంచి నిర్వహించనున్న ఈ పోటీల్లో దాదాపు వివిధ జిల్లాల నుంచి 350 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా రాజవీరు మాట్లాడుతూ ఈ పోటీల వలన కొత్త క్రీడాకారులను వెలికితీయడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిఎస్ అకాడమీ ఆధ్వర్యంలో మరిన్ని పోటీలు నిర్వహించి క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాలని సూచించారు. ఇల్లంతకుంట ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి టోర్నీలు మరిన్ని నిర్వహించాలన్నారు. టోర్నీ స్పాన్సర్ రాఘవేంద్ర హాస్పిటల్స్ డాక్టర్ శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మరిన్ని జిల్లా రాష్ట్రస్థాయి పోటీలకు జి ఎస్ అకాడమీ తో కలిసి నిర్వహించనున్నట్లు తెలిపారు. టోర్నీకో-ఆర్డినేటర్ మద్దెల వికాస్ మాట్లాడుతూ జిఎస్ అకాడమీ ద్వారా ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పథకాలు తీసుకురావడం లక్ష్యమన్నారు. టోర్నీకి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నీ డైరెక్టర్ గౌతంరెడ్డి, టోర్నీ ఆర్గనైజర్ సురేందర్ సింగ్, టోర్నీ కమిటీ మెంబర్స్ కంకటి అనూప్,ఆర్ నరేన్, టోర్నీ టెక్నికల్ టీం సత్యనారాయణ, శ్రీధర్, భూపేందర్ కౌర్, ఎం. సంతోష్ జి. హర్ష, మనీ,రాకేష్, అభిషేక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి కమిటీ రద్దు

సూర్యాపేట టౌన్ జూలై 23 మనం న్యూస్ : జిల్లా కేంద్రంలోని శబరినగర్ నందు అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం సర్వసభ్య సమావేశం వివరాలను, 5గురు సభ్యుల కమిటీ వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 2017-18 లో రశీదు పుస్తకాలు, జమ ఖర్చులు లెక్కించడం జరిగిందని, ఈ లెక్కలలో రూ. 5లక్షలు తేడా ఉన్నట్లు గమనించామని, ఆర్థిక వ్యవహారాలు చూసే పయిడిమర్రి కేశవులు ఆ డబ్బును చెల్లించాలని తీర్మానాన్ని చేయడం జరిగిందని, అదేవిధంగా ప్రస్తుత కమిటీని రద్దు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు రాధాకృష్ణ తెలిపారు. అనంతరం ఆగస్టు 13న నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు.

వికలాంగులను మోసం చేస్తున్న ప్రభుత్వం

సూర్యాపేట టౌన్ జూలై 23 మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తుందని పిసిసి వికలాంగుల రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య విమర్శించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ వికలాంగుల పోరాట ఫలితమేనని, ఎన్నో పోరాటల నడుమ వికలాంగులకు నెలకు ఆర్థిక సహాయాన్ని ఇచ్చి ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడుఇస్తున్న రూ. 4116 పెన్షన్ చాల తక్కవని, 2016 వికలాంగుల పోరాట హక్కుల ప్రకారం 5 శాతం బడ్జెట్ కేటాయించాలి, కాని ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు కేటాయించడంలేదన్నారు. ఇది పూర్తిగా పార్లమెంట్ చట్టమని, దీనిని సిఎం కేసిఆర్ ఆమోదించారని, ఈ లెక్కల ప్రకారం రూ. 16వేలకు పైగానే అందించాలని, ఎందుకు ఇవ్వడంలేదన్నారు. ఇచ్చే పెన్షన్‌కూడా నెల చివరిలో వస్తున్నాయని, దీంతో వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిరుద్యోగ వికలాంగులకు ఉద్యోగాలు లేక కొందరు ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఉపాధిహమి పనులలో సైతం వారు చేసే ఏ పనినైన ఇవ్వాలని, సాధారణ వ్యక్తులకన్నా ఎక్కువ వేతనం, తక్కువ పని కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వం ఎందుకు ఆ పని చేయడంలేదన్నారు. ఇప్పటికైన వికలాంగులకు సమన్యాయం చేయాలని,ఆ పని చేసేది కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీనే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అంజద్, జానయ్య, రెబల్ శ్రీను, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు కేసీఆర్

అశ్వారావుపేట టౌన్, జూలై 23 (మనం న్యూస్) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్ను పెంచి రు.4016 అమలు పరుస్తూ జీవోను జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల సుపరిపాలన కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రాభివృద్ధి. సబ్బండవర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తూ దేశానికే తెలంగాణను రోల్మోడల్గా తీర్చిదిద్దిన కృషీవలుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వమూ ఇవ్వనంత దివ్యాంగుల పింఛన్ను 3016 రూపాయలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల్లో ఒకరైన దివ్యాంగులకు దేశంలోనే అత్యధిక పింఛన్ ఇస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

సమస్యలను వెలికితీసేందుకు సోషల్ మీడియాను వినియోగించుకోవాలి

- సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి

తిరుమలాయపాలెం, జూలై 23 (మనం న్యూస్): ప్రజా సమస్యలను వెలికి తీయడం కోసం సోషల్ మీడియాను ఉపయోగించుకొని ఉద్యమాలు నిర్వహించాలని సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి పిలుపునిచ్చారు. ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవన్ లో సోషల్ మీడియా మండల ముఖ్య కార్యకర్తల సమావేశం దిండు మంగపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారం కోసం సోషల్ మీడియాను ఉపయోగించుకొని ప్రజా ఉద్యమాలు నిర్వహించాలన్నారు. అందుకు కార్యకర్తలందరూ పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాలలో సమస్యలను సోషల్ మీడియా ముందుకు తేవాలని అందుకు గ్రామస్థాయిలో కార్యకర్తలు పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఖమ్మం జిల్లా కన్వీనర్ వై విక్రమ్ పాలేరు డివిజన్ కన్వీనర్ నవీన్ రెడ్డి, బోడపట్ల కార్తీక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బసీరుద్దీన్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, వ నెరుసుల వెంకటేష్, దాసరి మహేందర్, నగా టి సురేష్, పిట్టల పాపారావు, పప్పులు ఉపేందర్, సాయి కృష్ణ, గాదె వరుణ్, అల్లి శ్రీను, సనాతన చారి తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా పాపారావు

సోషల్ మీడియా మండల కమిటీని 23 మందితో ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా పిట్టల పాపారావు, కన్వీనర్లుగా దిండు మంగపతి, బోడపట్ల సతీష్, గాదే వరుణ్, రమావత్ సాయి కృష్ణ, పప్పుల ఉపేందర్ 23 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు.

ఇంటిపై దాడి పిరికిపంద చర్య

- కల్లు గీత కార్మిక సంఘం నాయకులు

తిరుమలాయపాలెం, జూలై 23 (మనం న్యూస్): ప్రశ్నించే గొంతులపై దాడి చేయడం ప్రజా వ్యతిరేక చర్య అని వెంటనే వారిని కఠినంగా శిక్షించాలని కల్లు గీత కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్ గౌడ్, గాలి ఆంజనేయులు గౌడ్ అన్నారు. మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో బోడపట్ల సతీష్ గౌడ్ ఇంటిపై గుర్తుతెలియని దుండగులు దాడి చేసి కారు అద్దాలతో పాటు ఇంట్లో ఉన్న సామాన్లను ధ్వంసం చేసి కంప్యూటర్ హార్డ్ డిస్క్ లను ఎత్తుకుపోయిన సంఘటన చోటు చేసుకోగా స్థానిక గౌడ సంఘం ద్వారా సమాచారం తెలుసుకున్న ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దమ్మాయిగూడెం గ్రామంలోని సతీష్ ఇంటి వద్ద దాడి పాల్పడిన ఘటనలను పరిశీలించారు. వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఎల్లప్పుడూ మీ కుటుంబానికి కల్లుగీత కార్మిక సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) అధ్యక్ష కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్ గౌడ్, గాలి అంజయ్య గౌడ్, తిరుమలాయపాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు చవగానే ఉపేందర్ గౌడ్, కొత్త వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి ఘటించిన శ్రీ చైతన్య విద్యాసంస్థల అధ్యాపకుల బృందం

మధిర, జూలై 23 (మనం న్యూస్): మధిర పట్టణం అమరవీరుల స్తూపం వద్ద శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.యస్.రావు కి శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ఘన నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధిర,ఖమ్మం జోనల్ అకడమిక్ కో ఆర్డినేటర్ కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల తో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తను ఒక డాక్టర్ కానీ,,తెలుగు గడ్డ పై సరికొత్త చరిత్ర సృష్టించి ఆంధ్రప్రదేశ్ విద్యా ముఖచిత్రాన్నే మార్చివేసిన గొప్ప విద్య తాత్వికుడు సరస్వతీ పుత్రుడు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.యస్.రావు అని అన్నారు. డాక్టర్ బి.ఎస్ రావు ఆశయ సాధన కట్టుబడి విశేష కృషి ఇస్తామని ప్రిన్సిపాల్ ఎ.భారతి, డీన్ శ్రీనరేష్, సి-ఇంఛార్జి కె.తిరుపతిరావు, మరియు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్. ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల మధిర. ఖమ్మం జోనల్ అకడమిక్ కో ఆర్డినేటర్ శ్రీ.కృష్ణారావు, కొత్తగూడెం జోనల్ అకడమిక్ కో ఆర్డినేటర్ వెంకట్, ప్రిన్సిపాల్ ఎ.భారతి, డీన్ శ్రీ.నరేష్, సి-ఇంఛార్జి కె.తిరుపతిరావు, మరియు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి తీవ్రగాయాలు

నడిగుడెం జూలై 23 మనం న్యూస్: మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కాసాని గురుమూర్తి ఆదివారం ప్రమాద వశాత్తు తాడిచెట్టు పైనుండి కిందకు పడటంతో తీవ్రగాయాలు అయ్యాయని స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపారు. తాడి చెట్టు పైకి ఎక్కి కల్లును గీస్తున్న సమయంలో ఒక్కసారిగా మోకు జారటంతో కిందపడిపోయాడని, దీనిని గమనించిన కొందరు 108కి సమాచారం ఇవ్వడంతో మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

పాఠశాల ఆవరణలో చేరిన వర్షపు నీరు

- స్పందించి చర్యలు చేపట్టిన సర్పంచ్ నక్కల విజయలక్ష్మి

కోటపల్లి జూలై 23 (మనం న్యూస్): గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలోకి వర్షపు నీరు వచ్చి చేరడంతో వెంటనే అప్రమత్తమైన పాఠశాల ప్రిన్సిపల్ పల్లవి ఉన్నతాధికారులకు సమస్యను వివరించారు, వెంటనే అప్రమత్తమైన స్థానిక సర్పంచ్ నక్కల విజయక్ష్మి పాఠశాల ఆవరణలో ఉన్న నీటిని బయటకు పంపించి ట్రాక్టర్ డోజర్ తో మైదానాన్ని లెవెల్ చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చేసే విధంగా ఉన్నతధికారులతో మాట్లాడి పరిష్కరిస్తనన్నారు.

అన్నదాతకు ఆపన్న హస్తం రైతు బీమా

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూలై 23 (మనం న్యూస్) : సిఎం కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బీమా పతకం అన్నదాతకు ఆపన్న హస్తంగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీనివాసపురానికి చెందిన రాములు అనారోగ్యంతో కొన్ని రోజుల కిందట మృతి చెందాడు. ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 5లక్షల రైతు బీమా చెక్కును మంత్రి రాములు ఇంటికి వెళ్లి అతని భార్య లక్ష్మికి ఆదివారం అందజేశారు. అలాగే చందాపురం గ్రామంలో టిఆర్ఎస్ కార్యకర్త చిన్న రాములు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మట్టిని నమ్ముకొని ప్రపంచానికి అన్నం పెడుతున్న రైతు కుటుంబానికి ఆపత్కాలంలో అండగా నిలవాలన్నదే సిఎం కేసిఆర్ ఆశయమని, ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా పథకం అమలు కావడం లేదన్నారు. ఇప్పటి వరకు 1లక్షా 5వేల మంది రైతు కుటుంబాలకు రూ. 5లక్షల చొప్పున పరిహారం అందిందని మంత్రి గుర్తు చేశారు. రైతు ఏ కారణం చేత మరణించినా పది రోజుల్లోపు పరిహారం ఆ కుటుంబానికి చేరుతుందన్నారు. ఇందులో ఎక్కడా దళారుల ప్రమేయం లేదని, కార్యాలయాల చుట్టూ తిరిగాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ వ్యవసాయ పథకాలు దేశాన్ని ఆకర్షిస్తున్నాయని, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలు చేయాలని అక్కడి రైతులు, రైతు సంఘాలు కోరుతున్నాయని తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరిన జమ్మిచెట్టు ఆటో యూనియన్ నాయకులు కొమ్ముశ్రీను ఆధ్వర్యంలో జమ్మిచెట్టు ఆటో యూనియన్ నాయకులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులకు కండువాలు కప్పి మంత్రి పార్టీకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నరసింహ పాల్గొన్నారు.

యువత చంద్రశేఖర్ ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

● ప్రజా వాగ్గేయ కారుడు రాజా రామ్ ప్రకాష్

వనపర్తి ప్రతినిధి, జూలై 23 (మనం న్యూస్) : నేటి యువత వీర పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని ప్రజా వాగ్గేయ కారుడు రాజా రామ్ ప్రకాష్ సూచించారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో చంద్రశేఖర్ ఆజాద్ 117వ. జయంతిని టిజెఎసి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చంద్రశేఖర్ ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయ కారుడు రాజా రామ్ ప్రకాష్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాలని, దేశం నుండి బ్రిటీష్ వాళ్లను తరిమివేయాలని కంకణం కట్టుకున్న వీర పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. భారత స్వాతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్ ఠాకూర్, రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా, అష్ఫాకుల్లా ఖన్నా సహచరుడిగా భయమెరుగని ఉద్యమకారల్లో ఒకడు చంద్రశేఖర్ ఆజాద్ అని కొనియాడారు. షహీద్ భగత్ సింగ్‌కు ముఖ్య అనుచరుడుగా హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నిర్మాతగా భరత మాత నుదుట సింధూరమై భారత చరిత్రకు ఎర్రసిరాగా మిగిలి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని గుర్తు చేశారు. శత్రువు చేత గాక తనను తాను ఆత్మ హత్య చేసుకున్న అమరవీరుడుగా భారత ప్రజల గుండెల్లో చంద్రశేఖర్ ఆజాద్ చిరస్మరణీయుడయ్యారని తెలిపారు. చంద్రశేఖర్ ఆజాద్ 1928 సెప్టెంబర్‌లో భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు తదితర వారితో కలిసి హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థను స్థాపించారని గుర్తు చేశారు. నా చావు నా చేతుల్లోనే ఉంది.. శత్రువు చేతిలో చావనంటూ శపథం చేసి పిస్తోలును తన కనతకు గురిపెట్టి పేల్చుకున్నారని అన్నారు. కార్యక్రమంలో కవి, పండితుడు బూరోజు గిరిజారా చారి, కవి శ్రేష్టుడు, వ్యాక్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, కవి, గాయకుడు విభూది ఈశ్వర్, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండల దేవనన నాయుడు, కొనింటి వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర నాయకులు బండలయ్య, గౌడ సంఘం జిల్లా నాయకులు సుదర్శన్ గౌడ్, యాదవ సంఘం జిల్లా నాయకులు మన్యం యాదవ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు టీకొట్టు బాలు, పిఆర్‌టియు జిల్లా నాయకులు రవీందర్ గౌడ్, పద్మశాలి సంఘం జిల్లా నాయకుడు సత్యనారాయణ, గిరిజన సంఘం నాయకులు నాగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించాలని మంత్రికి వినతి

వనపర్తి ప్రతినిధి, జూలై 23 (మనం న్యూస్) : పాత మున్సిపాల్టీలో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ప్రతిష్టించాలని కోరుతూ వాల్మీకి సంఘం నాయకులు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ.. గతంలో వాల్మీకి మహర్షి విగ్రహం కొన్ని కారణాల వల్ల పాత మున్సిపాల్టీలో ఉండిపోయిందని మంత్రి వివరించారు. జిల్లా కేంద్రంలోని రామాలయం గుడి, కేడిఆర్ ఏనుగుల బొంద పార్క్, పాలిటెక్నిక్ గేటు ముందు, వివేకానంద చౌరస్తాలో గాని వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట జరిపించాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. నాలుగైదు రోజుల్లో మాట్లాడి స్థలం ఎంపిక చేద్దామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. మంత్రికి వినతి పత్రం అందజేసిన వారిలో వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు డి నారాయణ, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, దేవర్ల నరసింహ, వెంకటేష్ నాయుడు, ఎద్దుల రవి నాయుడు, రాజు, విష్ణు నాయుడు, శివ నాయుడు, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూంలివ్వాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎ రాజవర్ధన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూలై 23 (మనం న్యూస్) : జిల్లాలో అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎ. రాజవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసిఆర్ సర్కార్ డబుల్ బెడ్ రూం ఇళ్ల వైఫల్యాలపై జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎ. రాజవర్ధన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014-18 ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించి అందిస్తామని హామీ ఇచ్చిన కేసిఆర్ 9ఏళ్లు అయినా రాష్ట్రంలో 20వేల ఇళ్లు మాత్రమే నిర్మించారని తెలిపారు. కేసిఆర్‌కు ఓటేస్తే డబుల్ బెడ్ రూం ఇల్లు వస్తాయని ఎదురు చేస్తున్న ప్రజల ఆశలను వమ్ము చేశాడని విమర్శించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నియమ నిబంధనలకు తిలోదకాలిస్తూ మంత్రి నిరంజన్ రెడ్డి రోడ్ల విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇల్లు కేటాయిస్తూ నిజమైన పేదల కడుపుకోతకు గురి చేస్తున్నారని విమర్శించారు. జనావాలసాలకు దూరంగా నివాసయోగ్యంగాన్ని ప్రదేశాల్లో ఇళ్ల నిర్మాణం చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని 29 రాష్ట్రాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి రెండు లక్షల ఇళ్లకు దాదాపు రూ. 15వేల కోట్ల నిధులు మంజూరు చేస్తే నిధులను పక్కదారి పట్టించి డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించకుండా పేద ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. వనపర్తి జిల్లాలో అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేడు జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, కృష్ణ, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, సుమిత్రమ్మ, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌ఛార్జ్ పెద్దిరాజు, జిల్లా అధికార ప్రతినిధి బచ్చు రాము, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, కో-కన్వీనర్ దాసరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

డీజీపీ అంజనీకుమార్ చేతుల మీదుగా..

జిల్లా క్లూస్ టీం ఎస్ఐ రవిసాగర్‌కు ప్రశంసా పత్రం

వనపర్తి ప్రతినిధి, జూలై 23 (మనం న్యూస్) : రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ చేతుల మీదుగా జిల్లా క్లూస్ టీం ఎస్.ఐ రవి సాగర్ ఆదివారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వనపర్తి జిల్లా పలు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన కేసులు ఛేదించడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన క్లూస్ టీం సబ్ ఇన్‌స్పెక్టర్ రవి సాగర్‌ను డిజిపి హైదరాబాద్‌లో ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న క్లూస్ టీం ఎస్.ఐ రవి సాగర్‌ను జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్, డిఎస్పీ ఆనంద్ రెడ్డిలు అభినందించారు.

నిధులు విడుదల పట్ల బీఆర్ఎస్ నాయకుల హర్షం

బోధన్, జూలై 23 (మనం న్యూస్): బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నిధుల విడుదల కొరకు కృషి చేసిన ఎమ్మెల్యే మొహమ్మద్ షకీల్ ఆమేర్, ఎమ్మెల్సీ కవితకు బోధన్ మండల బిఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎన్డిసీసీబి డైరెక్టర్ గిర్ధవర్ గంగారెడ్డి,ఏఎంసీ చైర్మన్ విఆర్ దేశాయి,మాజీ మండల్ కోఆర్డినేటర్ బుద్ధె రాజేశ్వర్ లు మాట్లాడుతు బోధన్ నియోజకవర్గలో కమ్యూనిటీ హాల్స్, మురికి కాల్వలు, సిసి రోడ్లకు, అర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి నిధులు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కేవలం ఏమ్మెల్యే షకీల్ అమెర్ తోనే సాధ్యం అయిందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి,వైస్ చైర్మన్ సాలూరా షకీల్, రైతు సమన్వయ సమితి మండల్ కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ బోధన్ మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్, ఎంపీటీసీ హన్మంతు,ఏఎంసీ డైరెక్టర్ వినోద్ నాయక్,బోధన్ మండల బిఆర్ఎస్ యువజన ఉపాధ్యక్షులు మేడి రవి,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కుర్మే రాజు తదితరులు పాల్గొన్నారు.

దాసరి హనుమంతు సంతాప సభ

ఆర్మూర్, జూలై 23 (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాకీ పితామహుడు దాసరి హన్మంతు సంతాప సభను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ హాకీ క్రీడను నిజామాబాద్ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాచుర్యంలోకి తెచ్చిన హన్మంతు సార్ మరణం తీరని లోటన్నారు. ఎంతో మంది క్రీడాకారులను తయారు చేయడమే కాకుండా వారు ఉన్నత ఉద్యోగాలు సాధించే విధంగా ప్రోత్సహించి క్రీడాకారుల జీవితాలలో వెలుగు నింపిన మంచి మనిషి లేకపోవడం భాదాకరమన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ విశాఖ గంగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విద్యాసాగర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సదమస్తు రమణ, వాలీబాల్ అసేసిమేషన్ సెక్రెటరీ మల్లేష్ గౌడ్, కౌన్సిలర్ గంగా మోహన్ చక్రు, సాయ గౌడ్ జిమ్నాస్టిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఉమామహేశ్వర్ రెడ్డి మాజీ వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రెటరీ శ్యామ్, డాక్టర్. స్వామి, సీనియర్ హాకీ ప్లేయర్ రవీందర్, హనుమాన్ యూత్ క్లబ్ సభ్యులు భాస్కర్, జిమ్మి రవి, విరోభ శేఖర్, వర్ష, ఠాకూర్, కల్పన, సురేందర్, చిన్నయ్య, అంజు సంతోష్, నగేష్, పరంజ్యోతి, కత్తి శ్రీనివాస్, నవనీత్, స్వామి, గంగాధర్, సీనియర్ హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో గ్రామపంచాయితీ కార్మికుల నిరసన

భీంగల్, జూలై 23 (మనం న్యూస్): సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ సిబ్బంది, కార్మికులు చేపట్టిన సమ్మె కార్యక్రమంలో భాగంగా ఆదివారం కళ్లకు నల్ల గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని గత 18 రోజులుగా గ్రామపంచాయితీ సిబ్బంది, కార్మికులు సమ్మె చేస్తోన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయితీ కార్మికుల సంఘం భీంగల్ మండల అధ్యక్షుడు పాదం బాలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా టిఆర్ఎస్‌కెవి అధ్యక్షుడు గుర్రపు రాజేశ్వర్, ఐఎఫ్టియు, జెఎసి రాష్ట్ర నాయకులు ఎండి ఖాజ మొయినుద్దిన్, ఐఎఫ్టియు నాయకులు రాజేశ్వర్, కారోబార్లు పసుల ముత్తన్న, ప్రశాంత్, నవీన్ లోలం శివ, వాటర్ మ్యాన్లు నవీన్, ఎల క్రిష్ణన్లు బాలగంగాదర్, ఎలగందుల నరసయ్య, డ్రైవర్లు దొమ్మరి గంగాధర్, రఘు, రాజన్న, సఫాయి సిబ్బంది గంగు ముత్తవ్వ, లక్ష్మి, బలంగు పుష్ప, బొర్రన్న, నారాయణ, అటెండర్ నరసయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

విరిగిపోయిన కరెంటు స్తంభం

● రెండు నెలలుగా పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు

బూర్గంపహాడ్, జూలై 23 (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల పంట పొలంలో త్రీఫేస్ కరెంటు స్తంభం విరిగిపోయి తీగలు కిందికి వేలాడు తున్నాయి. రైతు లందరూ కరెంట్ ఆఫీస్ కి వెళ్లి తమ పొలంలో కరెంటు స్తంభం విరిగిపడిపోయి తీగలు వేలాడుతున్నాయి అని ఫిర్యాదు చేసి రెండు నెలలైనా ఇంతవరకూ ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై రైతులు ఆగ్రహం వ్యక్తంచ ఏశారు. వెంటనే విరిగిన స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని వేసి వైర్లను సరి చేయాలని రైతులు మేకల మోహనరావు, ఎమ్ వెంకన్న, బజాన నాగేశ్వరరావు కె. వేంకటరావు ఎమ్ పవన్ కోరారు.

బోధన్ నియోజక వర్గ అభివృద్ధికి నిధులు మంజూరు

● ఎమ్మెల్యే షకీల్

బోధన్, జూలై 23, (మనం న్యూస్): బోధన్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే షకీల్ తెలిపారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును నూతన సచివాలయంలో కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనుల కొరకు పలు ప్రతిపాదనలు సమర్పించగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. బోధన్ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి రూ.50 కోట్లు, బోధన్ మున్సిపాలిటీలో పలు అభివృధి పనులకు రూ.25 కోట్లు, నియోజకవర్గం లోని తండా పంచాయతీలకు రోడ్లు, కమ్యూనిటీ భవనాలకు రూ.11 కోట్లు నియోజకవర్గంలో ఖబ్రస్థాన్, ఈద్గాలు, క్రిస్టియన్ గ్రేవ్‌యార్డ్స్, చర్చిల నిర్మాణా లకు రూ.10 కోట్లు, రెండు వరుసల ఆర్ అండ్ బి రోడ్లు సాటపూర్ నుండి కందకుర్తి మహారాష్ట్ర సరిహద్దు వరకు 7.1 కిలోమీటర్లకు గాను రూ.23 కోట్లు, యంచ నుండి నందిగామ వరకు 4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ 6.50 కోట్లు, బినోల నుండి నందిగామ వరకు 4.5 కిలోమీటర్ల రోడ్డుకు రూ.10 కోట్లు, గాంధీనగర్ నుంచి బినోల, బినోల నుండి పిడబ్ల్యూడబ్ల్యూ జెఎన్ఎన్ రోడ్డు వయా సిరన్ పల్లి, లింగాపూర్ 14.2 కిలోమీటర్ల రోడ్డుకు రూ.21.30 కోట్లు, మావంది ఖుర్ద్, పెంట కూర్ రోడ్డు 3.3 కిలోమీటర్లకు 5.5 కోట్లు మొత్తం 33.1 కిలోమీటర్ల రెండు వరుసల ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణానికి రూ.66.30 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే షకీల్ తెలిపారు. నిధులు మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కవితపై ఆరోపణలకు పాల్పడితే సహించేది లేదు

● మేయర్ నీతు కిరణ్

నిజామాబాద్, జూలై 23 (మనం న్యూస్): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై నిరాదర ఆరోపణలు చేస్తే సహించలేదని నగర మేయర్ దండు నీతు కిరణ్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ అభివృద్ధిపై దృష్టి సారించకుండా అనవసరంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై నోరు పారేసుకోవడం సరైంది కాదన్నారు. ధర్మపురి శ్రీనివాస్ పిసిసి అధ్యక్షులుగా ఉన్న హయాంలో టికెట్లు అమ్ముకుని సూట్ కేసులు మోసిన చరిత్ర అరవింద్‌దని ఆరోపించారు. కేంద్రంలోని అన్ని సంస్థలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు కొనియాడుతూ ఉత్తమ అవార్డులు అందజేస్తుంటే ఇక్కడ నాయకులు మాత్రం అవినీతి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి పనులకు కృషి చేసిందని ఆమె గుర్తు చేశారు. బిజెపి పాలిత రాష్ట్రంలో దళితులపై ఆదివాసులపై అకృత్యాలపై దేశము మొత్తం గమనిస్తున్నారని ఆమె సూచించారు. నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపి అరవింద్‌కు ప్రజలు సేవ చేసే భాగ్యంతో పాటు అధికారాన్ని కల్పిస్తే పూర్తిగా దుర్వోనియోగం చేశారని ఆయన ఆరోపించారు. ఇకనైనా చిల్లర రాజకీయాలు వేషాలు మానుకొని రాష్ట్రానికి రావలసిన హక్కులను రాబట్టుకునే విధంగా కృషి చేయాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు రామ్‌లక్ష్మి, కార్పొరేటర్లు పంచ రెడ్డి, మృదుల, ఉషారాణి, హేమలత, సవిత, సుధా, బట్టు, రాజేందర్, కో-ఆప్షన్ సభ్యులు చంద్రకళ, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు గంగామణి, ఎస్టి సెల్ అధ్యక్షులు చాంగు భాయ్, నూడా డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు దండు చంద్రశేఖర్, అరుణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

టీమిండియా జోరుకు అడ్డుపడిన వరుణుడు..

రెండో టెస్టు మూడో రోజు ఆటకు అంతరాయం కలిగించిన వరుణుడు ఈసారి భారత ఇన్నింగ్స్‌కు అడ్డుపడ్డాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ(57) ఔటైన కాసేపటికే వర్షం మొదలైంది. దాంతో, అంపైర్లు

రెండో ఇన్నింగ్స్‌లో స్కోర్ ఎంతంటే..?

ముందుగానే లంచ్ బ్రేక్ ప్రకటించారు. అప్పటికి టీమిండియా వికెట్ నష్టానికి 98 పరుగులు చేసింది. ఓపెన ర్ యశస్వీ జైస్వాల్(37 నాటౌట్), శుభ్మన్ గిల్ (0)తో ఉన్నారు. దాంతో, రెండో ఇన్నింగ్స్లో భారత జట్టు ఆధిక్యం ప్రస్తుతం 281 పరుగులకు చేరింది. కీలకమైన రెండో టెస్టులోనూ ఆతిథ్య వెస్టిండీస్ జట్టు ఆట మారలేదు. భారత బౌలర్ల ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో 255 పరుగులకే ఆలౌటయ్యింది. పోర్ట్ ఆఫ్ స్పెయిన్లో ఆట మొదలైన గంటలోపే చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. మహమ్మద్ సిరాజ్ 5 వికెట్లతో విండీస్‌ను దెబ్బ కొట్టాడు. ఆరంగేట్రం మ్యాచ్లోనే సత్తా చాటిన ముకేశ్, సిరాజ్కు సహకారం అందించాడు. షానన్ గాబ్రియెల్(0)ను సిరాజ్ ఎల్బీ గా ఔట్ చేయడంతో విండీస్ ఇన్నింగ్స్ ముగిసింది. దాంతో, తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టుకు 183 ఆధిక్యం లభించింది.

ఒక్క సీజన్ బాగా ఆడితే చాలదు..

రింకూ సింగ్‌కు గంభీర్ ఏం చెప్పాడంటే..?

వెస్టిండీస్ పర్యటనకు ఐపీఎల్ స్టార్ రింకూ సింగ్‌ను ఎంపిక చేయకపోవడంపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. మాజీ క్రికెటర్ల నుంచి అభిమానుల వరకు సెలెక్టర్లను తప్పుపట్టారు. తాజాగా కోల్కతా నైట్ రైడర్స్ మాజీ కెప్టెన్ గౌతం గంభీర్ ఈ విషయంపై స్పందించాడు. భారత జట్టులోకి రావాలంటే రింకూ సింగ్ ఒక్క సీజన్ బాగా ఆడితే సరిపోదని గంభీర్ అన్నాడు. 'రింకూ సింగ్ దేశవాళీలో ఆ తర్వాత ఐపీఎల్లో పరుగులు సాధించాలి. ఒకవేళ అతను నిలకడగా రాణిస్తేనే టీమిండియాకు ఎంపిక చేయాలి' అని గంభీర్ అన్నాడు.అంతేకాదు వచ్చే ఏడాది టీ20 వరల్ కప్‌పై రింకూ దృష్టి పెట్టాలని ఈ దిగ్గజ క్రికెటర్ సూచించాడు. అయితే.. విండీస్ టూర్కు రింకూను పక్కన పెట్టిన సెలెక్టర్లు తమ పొరపాటు గ్రహించారు. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని ఆసియా గేమ్స్ జట్టుకు అతడిని ఎంపిక చేశారు. కోల్కతాకు రెండు ఐపీఎల్ ట్రోఫీలు అందించిన గంభీర్ ప్రస్తుతం లక్నో సూపర్ జెయింట్స్ మెంటర్గా ఉన్నాడు.

ఆ ఇన్నింగ్స్‌తో..

ఐపీఎల్ పదహారో సీజన్‌లో రింకూ సింగ్ అకాశమే హద్దుగా చెలరేగాడు. సిక్సర్లతో విరుచుకుపడుతూ కోల్కతాకు ఒంటిచేత్తో విజయాలు అందించాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్ యశ్ దయాల్ ఓవర్లో ఐదు బంతుల్లో ఐదు సిక్సులు బాదాడు. దాంతో, ఓటమి అంచులో ఉన్న కోల్కతా అనూహ్యంగా విజయం సాధించింది.ఆ ఇన్నింగ్స్‌తో రింకూ ఒక్కసారిగా హీరో అయ్యాడు. అతను ఆ తర్వాతి మ్యాచుల్లోనూ అదే ఊపు కొనసాగించాడు. 14 మ్యాచుల్లో అతను 473 రన్స్ కొట్టాడు. అయినా కూడా నితీశ్ రానా సేన ప్లే ఆఫ్స్ చేరలేకపోయింది.

ఐదు వికెట్లతో హడలెత్తించిన సిరాజ్..

తొలి సెషన్‌లోనే కుప్పకూలిన విండీస్

రెండో టెస్టులోనూ ఆతిథ్య వెస్టిండీస్ జట్టు ఆట మారలేదు. భారత బౌలర్ల ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో 255 పరుగులకే ఆలౌటయ్యింది. పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో ఆట మొదలైన గంటలోపే చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. మహమ్మద్ సిరాజ్ 5 వికెట్లతో విండీస్‌ను దెబ్బ కొట్టాడు. ఆరంగేట్రం మ్యాచ్‌లోనే సత్తా చాటిన ముకేశ్, సిరాజ్‌కు సహకారం అందించాడు. షానన్ గాబ్రియెల్ను సిరాజ్ ఎల్బీగా ఔట్ చేయడంతో విండీస్ ఇన్నింగ్స్ ముగిసింది. దాంతో, తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టుకు 183 ఆధిక్యం లభించింది.

టైటిల్ పోరులో తడబడిన టీమిండియా..

వరుసగా రెండోసారి పాక్‌దే ట్రోఫీ

ఎమర్జింగ్ ఆసియా కప్ ఫైనల్లో భారత ఏ జట్టు చిత్తుగా ఓడిపోయింది. 128 పరుగుల తేడాతో దాయాది పాకిస్థాన్ ఏ జట్టు గెలుపొందింది. వరుసగా రెండోసారి చాంపియన్‌గా నిలిచింది. యువరాజ్‌సింగ్ దడియా(5)ను మహమ్మద్ వసీం జూనియర్ బౌల్ చేయడంతో పాక్ ఆటగాళ్లు సంబురాలు చేసుకున్నారు. 353 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో టీమిండియా కీలక ఆటగాళ్లు చేతులెత్తేశారు. ఓపెనర్ అభిషేక్ శర్మ(61) ఒక్కడే అర్ధ శతకంతో రాణించాడు. కెప్టెన్ యశ్ ధుల్(39), సాయి సుదర్శన్(29) విఫల మవ్వడంతో టీమిండియా ఓటమి మూట గట్టుకుంది. పాక్ బౌలర్ సూఫియన్ మకీం 3 కీలక వికెట్లు తీసి భారత్‌ను దెబ్బ కొట్టాడు. తొలుత బ్యాటర్లు దంచి కొట్టడంతో భారత ఏ జట్టు ముందు 353 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. పిచ్ బ్యాటింగ్‌కు అను కూలించడంతో పాక్ ఓపెనర్లు సయిం అయూబ్(59), షహబ్జద ఫర్హాన్(65) రెచ్చిపోయారు. వీళ్లు ఔటయ్యాక వచ్చిన తయ్యబ్ తహిర్(108 71 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్సు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. బౌండరీలు, సిక్సతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. భారత బౌలర్లలో హంగర్గేకర్, రియాన్ పరాగ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

మనం సినిమా
manamcinema

మళ్ళీ ఫామ్‌లోకి పూజా హెగ్డే..

సౌత్‌లో మూడు సినిమాలకు కమిట్‌మెంట్స్

నిన్న,మొన్నటి వరకు సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్ అంటే టక్కున గుర్తొచ్చే పేరు పూజా హెగ్డే. ఆమె సినిమా చేసిందంటే కోట్లు కొల్లగొట్టడం ఖాయం అనే మాట కూడా అప్పట్లో వినిపించింది. స్టార్ హీరోలు సైతం ఏరి కోరి పూజానే కావాలన్నారంటే ఆమె ఎంత లక్కీ చార్మో అర్థం చేసుకోవచ్చు. అయితే అదంతా రెండేళ్ల కిందటి ముచ్చట. గత రెండేళ్లుగా పూజా సినీ కెరీర్ చూసుకుంటే ఒక్క హిట్ కూడా లేదు. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్లర్' తర్వాత పూజా నటించిన 6 సినిమాలు పెవీలియన్ బాట పట్టాయి. సౌత్‌లో ఫ్లాపులు పలకరిస్తున్నాయని నార్తుకు వెళ్తే.. నార్త్లో కూడా ఇదే పరిస్థితి. గంపెడంతో ఆశలు పెట్టుకున్న 'సర్కస్' తొలిరోజే డిజాస్టర్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ ఘోరంగా ఫ్లాప్ అయింది.ఇక ఎంతో ఇష్టపడి కష్టపడి చేసిన 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' సైతం డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దానికి తోడుగా ముందుగా కమిట్ అయిన గుంటూరు కారం, ఉస్తాద్ నుంచి తప్పుకోవడంతో పూజాకు ఐరెన్ లెగ్ అంటూ ముద్ర వేశారు. ఇక పూజా పనైపోయింది అని అనుకుంటున్న టైమ్‌లో మళ్లీ బ్యాక్ టు బ్యాక్ కమిట్‌మెంట్స్ ఇస్తుందని తెలుస్తుంది. ఇప్పటికే నార్త్‌లో రెండు సినిమాలకు సైన్ చేసిన పూజా ఇప్పుడు సౌత్‌లోనూ మూడు సినిమాలు చేస్తుందని టాక్. మెగా మేనల్లుడు సాయిధరమ్‌కు జోడీగా సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పూజానే హీరోయిన్గా ఆల్మోస్ట్ ఫిక్సయిపోయిందట. రవితేజ, గోపిచంద్ మలినేని కాంబోలో తెరకెక్కుతున్న 4వ సినిమాలోనూ పూజనే హీరోయిన్‌గా అనుకుంటున్నారట. ఇక ఇప్పటికే కార్తి సరసన అవారా-2లో పూజాను ఫిక్స్ చేశారు. ఇలా ప్రస్తుతం సౌత్‌లోనే మూడు ప్రాజెక్టను పెట్టుకుంది. వాటిలో ఒక్కటి బ్లాక్ బస్టర్ హిట్టయిన పూజా మేనియా మరికొన్నేళ్లు సాగుతుంది.

స్పీడు మీదున్న విశ్వక్‌సేన్..

వీఎస్10 టైటిల్, గ్లింప్స్ లాంచ్ టైం ఫిక్స్



వీఎస్10 బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ . ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి విశ్వక్ సేన్ వీఎస్10 . మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన కొత్త న్యూస్ చెప్పారు మేకర్స్. బ్యూ డైరెక్టర్ రవితేజ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఇటీవలే మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకుంది. వీఎస్ 10 టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వీడియోను ఆగస్టు 6న ఉదయం 11:11 గంటలకు లాంఛ్ చేస్తున్నట్టు తెలియజేస్తూ.. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీని ఎస్ఆర్టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు. విశ్వక్‌సేన్ మరోవైపు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11 వ సినిమా కూడా చేస్తున్నాడు. 11 మూవీ ఇటీవలే రెండో షెడ్యూల్ పూర్తి చేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో కూడా నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. విశ్వక్ సేన్ దీంతోపాటు అడ్వెంచరస్ ఫాంటసీ ఫిల్మ్ గామి కూడా పూర్తి చేశాడు. ఈ మూవీలో అఘోరాగా కనిపించ బోతున్నాడు విశ్వక్ సేన్. విద్యాధర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో చాందినీ చౌదరి హీరోయిన్గా నటిస్తోంది. ఎంజీ అభినయ, మహ్మద్ సమద్, దయానంద్ రెడ్డి, హారికా ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీ సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ నిర్మిస్తున్న గామి విడుదల తేదీపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనుంది విశ్వక్ సేన్ టీం. విశ్వక్ సేన్ మరోవైపు ధమ్ కీ సిక్వెల్ కూడా ఉండ బోతున్నట్టు ప్రకటించాడని తెలిసిందే. వరుస సినిమాల అప్డేట్స్ ఇస్తూ మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తున్నాడు విశ్వక్ సేన్.

ధనుష్ ఫ్యాన్స్ గెట్ రెడీ..

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం కెప్టెన్ మిల్లర్ . అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఈ మూవీ అప్‌డేట్స్ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల్లో జోష్ నింపే వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న డి 40 ప్రాజెక్ట్ సిడిపి మోషన్ పోస్టర్‌ను జులై 27న లాంఛ్ చేయబోతున్నట్టు ఓ అప్డేట్ వీడియో ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది.

వారియర్.. కింగ్.. లీడర్..

ట్రెండింగ్‌లో సూర్య కంగువ ఫస్ట్ లుక్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న చిత్రం కంగువ. సూర్య 42 ప్రాజెక్ట్‌గా శివ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో వస్తోంది. ముందుగా ప్రకటిం చిన ప్రకారం సూర్యకు పుట్టినరోజు శుభా కాంక్షలు తెలియజేస్తూ.. కంగువ గ్లింప్స్ వీడియోను విడుదల చేయగా నెట్టింట హల్ చల్ చేస్తోంది. సూర్య ఇదివరకెన్నడూ కనిపిం చని సరికొత్త అవతారంలో కనిపిస్తున్న విజు వల్స్‌లో వారియర్‌గా గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాడు. ఆ తర్వాత విడుదల చేసిన కంగువ ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలు మరింత పెంచేస్తోంది. తాజా లుక్ వారియర్.. లీడర్.. కింగ్.. క్యాప్షన్తో నెట్టింట ట్రెండింగ్ అవు తోంది.సూర్య రాజసం ఉట్టిపడేలా గుర్రంపై వస్తున్న వారియర్ లుక్తో సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన కంగువ పోస్టర్లు సోషల్ మీడియాను వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని స్టూడి యో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. కంగువ థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా 10 భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. 3డీ ఫార్మాట్లో కూడా రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నాడు.అత్యంత భారీ బడ్జెట్తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. 2024 ఫస్ట్ హాఫ్లో ఈ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేం దుకు ప్లాన్ చేస్తున్నారు. గతానికి, ప్రస్తుత కాలానికి మధ్య ఉండే కనెక్షన్తో సాగే స్టోరీలైన్ ఆధారంగా కంగువ ఉండబోతుందని ఇన్సైడ్ టాక్. కంగువ సీక్వెల్కు కూడా ఛాన్స్ ఉందన్న వార్తలతో సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.